

'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 | సంచిక: 314

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

SUNDAY ఆదివారం 4-2-2024

మీ బిడ్డ జగన్ 57 నెలల్లో మీ అందరి మంచి కోసం 124 సార్లు బటన్ నొక్కాడు. ఈ మంచి ఇలాగే కొనసాగాలంటే.. మీరు 2 బటన్లు నొక్కండి. ఒకటి ఎమ్మెల్యే ఎన్నికల కోసం.. రెండోది పార్లమెంట్ ఎన్నికల కోసం. లేదంటే గత ఎన్నికల్లో మీ ఓటు ద్వారా పెట్టెలో బంధించిన చంద్రముఖి మళ్లీ నిద్ర లేస్తుంది. సైకిల్ ఎక్కి టీ గ్లాస్ పట్టుకుని పేదల రక్తం తాగేందుకు 'లక లక' అంటూ ప్రతి ఇంటికీ వస్తుంది. అబద్ధాలతో, మోసాలతో ఓ డ్రాక్యులా మాదిరి తలుపు తట్టి ప్రజల రక్తాన్ని పీల్చేస్తుంది. వచ్చే ఎన్నికల్లో మీరు జగనన్నకు ఓటేస్తే ఆ చంద్రముఖి బెడద మీకు శాశ్వతంగా తప్పుతుంది. 'చంద్ర' గ్రహణాలు కూడా ఉండవు. - సీఎం వైఎస్ జగన్



ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన సిద్ధం సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం



మీరే సారథులు

సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ మనందరి ప్రభుత్వమే రావాలి

మరో చారిత్రక విజయాన్ని అందుకునేందుకు సిద్ధం కావాలి

దెందులూరు ఎన్నికల శంఖారావ సభలో సీఎం వైఎస్ జగన్ పిలుపు

మీ జగన్ సైన్యం, బలం.. దేవుడు, ప్రజలే

- 57 నెలల్లో జరిగిన మంచిపై పెత్తందారులు దాడి చేస్తున్నారు
- సంక్షేమాభివృద్ధిపై దండయాత్ర చేస్తున్నారు
- 14 ఏళ్లలో చంద్రబాబు ఏం చేశాడని ప్రతి ఇంటికీ వెళ్లి అడగండి
- మన ప్రభుత్వ హయాంలోనే 2.13 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు
- కొత్తగా ఆస్పత్రులు, పోర్టులు, హార్బర్లు..
- ఎన్నికల మేనిఫెస్టోకు విశ్వసనీయత మన హయాంలోనే
- ప్రతిపక్షాలకు ఓటు వేస్తే మళ్లీ లంచాల వ్యవస్థ వస్తుంది
- పేదల సంక్షేమాన్ని నిర్ణయించే ఎన్నికలని అందరికీ చెప్పండి
- కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, ఆసరా, చేయూత కొనసాగాలంటే మళ్లీ మనం గెలవాలి
- పింఛన్ అందుకునే ప్రతి ఇంటి నుంచీ ఓ స్టార్ క్యాంపెయినర్ రావాలి

- వివరాలు 10లో

ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కండి

చంద్రముఖి బెడద, 'చంద్ర' గ్రహణాలకు శాశ్వతంగా చెక్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్

- లేదంటే చంద్రముఖి సైకిలెక్కుతుంది.. టీ గ్లాస్ పట్టుకుని తలుపు తడుతూ పేదల రక్తం తాగుతుంది
- 57 నెలల్లో 124 సార్లు ప్రజల కోసం బటన్ నొక్కాను
- రూ.2.55 లక్షల కోట్లు జనం ఖాతాల్లోకి వెళ్లాయి
- చంద్రబాబు రాజకీయమంతా పొత్తులు, నక్కజిత్తులే
- దిగజారుడు పార్టీలన్నీ జగన్ టార్గెట్‌గా పొత్తు
- లేదంటే చంద్రబాబుకు 175 సీట్లలో పోటీ చేసే అభ్యర్థులు లేరు

11లో

జగన్‌ను మళ్లీ సీఎం చేయడానికి మేమూ సిద్ధం

11లో

జగన్ ప్రభం'జనం'

12లో

ఫ్యాక్ట్‌చెక్

అయినవారికి కాదు రామోజీ

అర్హతలున్నవారికే టెండర్లు

- ఏకపక్షంగా కాదు.. అంతా పారదర్శకంగానే స్మార్ట్ మీటర్ల టెండర్ ప్రక్రియ
- కేంద్ర ప్రభుత్వ సూచనలకు అనుగుణంగానే మీటర్లు
- స్మార్ట్‌మీటర్లతో వినియోగదారులపై ఎలాంటి భారం పడదు
- పైగా నాణ్యమైన విద్యుత్ సరఫరాతో బిల్లు తగ్గే అవకాశం
- డిస్కంల సీఎండీలు ఐ.పృథ్వీతేజ్, కె.సంతోషరావు

2లో

టెలిమెడిసిన్‌లో

ఏపీ ఫస్ట్

- రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 4.92 కోట్ల మందికి సేవలు
- దేశంలో 20.41 కోట్ల మందికి..
- ఆంధ్రప్రదేశ్ తరువాత తమిళనాడు, పశ్చిమ బెంగాల్
- దేశం మొత్తం అందించిన సేవల్లో 24.4% రాష్ట్రంలోనే..
- గ్రామాలకూ చేరువవుతున్న పెద్ద డాక్టర్ల సలహాలు, సూచనలు
- లోక్‌సభలో వెల్లడించిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ

- వివరాలు 2లో

ఘనంగా శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు

తిరుమల ఆస్థాన మండపంలో శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు ఘనంగా ప్రారంభమైంది. తొలి రోజు సదస్సులో 25 మంది పీఠాధిపతులు, మఠాధిపతులు, స్వామీజీలు పాల్గొని అనుగ్రహ భాషణం చేశారు. సనాతన హిందూ ధర్మ ప్రచారాన్ని మరింత గొప్పగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు టీటీడీ చైర్మన్ భూమన చెప్పారు.

- వివరాలు 5లో

మహారాష్ట్రలో బీజేపీ ఎమ్మెల్యే బుల్లెట్ల వర్షం

మహారాష్ట్రలోని ఓ పోలీస్‌స్టేషన్‌లో శివసేన నేత మహేశ్ గైక్వాడ్‌పై బీజేపీ ఎమ్మెల్యే గణ్‌పత్ గైక్వాడ్ కాల్పులు జరిపాడు. పదేళ్ల క్రితం తాను కొనుగోలు చేసిన భూమిని కబ్జా చేయడమే కాకుండా తన కుమారుడిపై దాడి చేసినందునే కాల్పులు జరిపినట్లు ఎమ్మెల్యే గణ్‌పత్ అంగీకరించాడు. పోలీసులు ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకొని.. విచారణ జరుపుతున్నారు.

- వివరాలు 6లో

అడ్వాణీకి భారతరత్న

బీజేపీ కురువృద్ధునికి అత్యున్నత పౌర పురస్కారం

శిఖర సమానుడికి సముచిత గౌరవం: మోదీ

తనకివి అత్యంత భావోద్వేగ క్షణాలన్న ప్రధాని

కేంద్ర మంత్రులు, తదితరుల అభినందనలు

వినమ్రంగా స్వీకరిస్తున్నా.. నా ఆశయాలకు, సిద్ధాంతాలకు దక్కిన గౌరవం: అడ్వాణీ




గమ్యం చేరని రథ యాత్రికుడు - 6లో

న్యూఢిల్లీ: రాజకీయ కురు వృద్ధుడు, బీజేపీ అగ్ర నేత లాల్‌కృష్ణ అడ్వాణీ (96)కి కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఎక్స్‌లో ఈ మేరకు పోస్ట్ చేశారు. ఆ వెంటనే రాష్ట్రపతి భవన్ నుంచి ఈ మేరకు ప్రకటన వెలువడింది. అయోధ్యలో రామాలయం నిర్మాణం కోసం 1990లో దేశవ్యాప్త రథయాత్రతో బీజేపీకి ఊపు తెచ్చి అధికార సాధనకు బాటలు పరిచిన అడ్వాణీని, రామాలయ ప్రారంభోత్సవం జరిగిన కొద్ది రోజులకే భారతరత్న వరించడం విశేషం. అడ్వాణీకి ఈ సందర్భంగా మోదీ అభినందనలు

మిగతా 6వ పేజీలో ▶

ఇదంజుగాత్



కదలి వచ్చేది ప్రజలు కాదా్సర్! ఆటోడ్రైవర్లు!

అరవయ్యా.. ఇరవయ్యా!

జనసేన, టీడీపీ మధ్య తేలని సీట్ల పంచాయితీ

- అధినేత తీరుపై మండిపడుతున్న జనసేన నేతలు
- ఎన్నికల ముందు దయనీయ పరిస్థితి
- 4 నెలలుగా వారాహి యాత్రకు సైతం విరామం
- చివరిగా కాకినాడలో కార్యకర్తల మీటింగ్‌లు పెట్టి కూడా నెలరోజులపైనే..
- ఎన్ని సీట్లలో, ఏ సీట్లలో జనసేన పోటీచేస్తుందో తెలీక పార్టీలో నిస్తేజం
- పార్టీని పవన్ మోసం చేస్తున్నారని అభిమానుల ఆగ్రహం..
- చివరి నిమిషంలో అరకొర సీట్లు తీసుకునేందుకే కాలయాపన అంటూ మండిపాటు

2లో

ఫ్యాక్ట్‌చెక్

రాష్ట్ర ప్రగతికి రామోజీ పొగ

- ఐటీ సంస్థలు రాకుండా 'ఈనాడు' విష ప్రచారం
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రోత్సాహంతో రాష్ట్రానికి అనేక దిగ్గజ సంస్థలు
- నాలుగున్నరేళ్లలో కొత్తగా 65 ఐటీ కంపెనీలు.. 47,908 మందికి ఉద్యోగాలు
- బాబు హయాంలో ఐటీ ఉద్యోగుల సంఖ్య 27,643
- వైఎస్ జగన్ వచ్చాక ఉద్యోగుల సంఖ్య 75,551
- 2019లో 161 స్టార్టప్స్.. ఇప్పుడు 586
- హెచ్ఎస్‌బీసీ విశాఖనే కాదు.. దేశాన్నే వదిలి వెళ్లిపోయింది
- ఇండస్ట్రీ 4, ఐవోటీ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీలు విశాఖలో ఏర్పాటు కాలేదా?.. అదానీ డేటా సెంటర్, ఐటీ పార్క్, రహేజా ఐటీ పార్క్ చూడలేరా?

12లో

ఇవిగో నవరత్నాల వెలుగులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నిర్విఘ్నంగా అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నిండింది. ఈ పథకాల వల్లే తాము ఆనందంగా జీవిస్తున్నామని ఊరూరా ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. వారంతా ఏ విధంగా అభివృద్ధిపథం వైపు పయనిస్తున్నారో వారి మాటల్లోనే 'సాక్షి' మీ ముందుకు తెస్తోంది.

ఈ ప్రభుత్వం వల్లే బతికున్నా..



కర్నూలు ఇందిరా గాంధీ నగర్ కాలనీ మార్కెట్ యార్డుకు నా ఎద్దుల బండితో సరుకు రవాణా చేస్తుండేవాడిని. రోజుకు అన్ని ఖర్చులు పోను రూ.500 నుంచి రూ.700 వరకు మిగిలేది. సీజన్‌లో కాస్త ఎక్కువే మిగిలేది. దాంతోనే నా కుటుంబాన్ని పోషించుకుంటున్నా. ఇద్దరు పిల్లలను చదివించుకుంటున్నా. గత నవంబర్ 5వ తేదీ ఉదయం ఎద్దుల బండిపై వెళ్తుంటే ఒళ్లంతా చెమట్లు పట్టాయి. ఒక చేయిలో పటుత్వం తగ్గుతోంది. ఏమీ తోచలేదు. వెంటనే బండి ఓ పక్క ఆపేశా. నా పరిస్థితి చూసి అక్కడివాళ్లు దగ్గరలోని మెడికవర్ హాస్పిటల్‌లో చేర్పించారు. అక్కడి వైద్యులు పరీక్షలు చేశారు. రక్తనాళాల్లో సమస్య ఉన్నట్టు చెప్పారు. శస్త్ర చికిత్స చేయాలని చెప్పారు. అప్పుడే నా ఊపిరి ఆగినంత పనయింది. అంత డబ్బు ఎలా తేగలనని భయపడ్డా. కానీ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్రచికిత్స చేస్తామన్నారు. అదే నెల 18న గుండెకు శస్త్రచికిత్స చేశారు. కాస్త కోలుకోవడంతో పది రోజుల తర్వాత డిశ్చార్జ్ చేశారు. ఇందుకోసం రూ.1,18,881 ఖర్చయ్యిందట. అంతా ప్రభుత్వమే ఇచ్చింది. రెండు నెలల నుంచి నేను ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్నా. అయినా నా భుక్తికి లోటు లేకుండా ఆరోగ్య ఆసరా కింద రూ.9,500 నా బ్యాంకు ఖాతాలో పడింది. నా భార్య సుజాత పొదుపు సంఘంలో సభ్యురాలు. ఆమెకు ఇప్పటి వరకు వైఎస్సార్ ఆసరా పథకం కింద రూ.36 వేలు వచ్చింది. మా పాప చదువుకుంటున్నందున మూడేళ్లుగా అమ్మ ఒడి పథకం ద్వారా ఏటా రూ.15 వేలు వస్తోంది. నాకే కాకుండా నా కుటుంబానికి కూడా ప్రభుత్వం దన్ను ఉండడంతో ధైర్యంగా ఉన్నా. ఈ ప్రభుత్వం ఆరోగ్యశ్రీని చక్కగా అమలు చేయడం వల్లే నేను ప్రాణాలతో ఉన్నాను.

– ధనిగల శ్రీనివాసులు, కర్నూలు
(జి.కుమార్, విలేకరి, కర్నూలు హాస్పిటల్)

పేదరికాన్ని జయించాం



రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబం మాది. టీడీపీ ప్రభుత్వ హయాంలో మా లాంటి పేదలకు ఎలాంటి సాయం, పథకాలు అందక బతకడం కష్టంగా ఉండేది. ఈ ప్రభుత్వం వచ్చాక మా జీవితాలే మారిపోయాయి. పేదరికాన్ని జయించి మధ్య తరగతి కుటుంబంగా ఎదిగాం. అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం గాదిరాయి గ్రామానికి చెందిన నాకు వైఎస్సార్ చేయూత ద్వారా రూ 18,750 చొప్పున మూడు దఫాలుగా రూ.56,250 వచ్చింది. ఈ సొమ్ముతో రెండు పాడి గేదెలు కొనుగోలు చేశాం. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కాగానే నా భర్తకు వృద్ధాప్య పింఛను మంజూరైంది. జనవరి నుంచి అది రూ.3 వేలకు పెరిగింది. మాకు 20 సెంట్ల భూమి ఉన్నప్పటికీ ఏటా రైతు భరోసా కింద రూ.13,500 వంతున వస్తోంది. డ్వాక్రా రుణమాఫీగా వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా రూ.8 వేలు వచ్చింది. గతంలో అప్పులు ఉండేవి. ఈ ప్రభుత్వంలో వైఎస్సార్ చేయూత, రైతు భరోసా, పింఛను కానుక, ఆసరా వల్ల ఆర్థికంగా నిలదొక్కుకున్నాం. అప్పులు లేకుండా జీవిస్తున్నాం. గేదెలు చూడి దశలో ఉన్నాయి. చాలా ఆనందంగా ఉంది. ఈ ప్రభుత్వానికి మా కుటుంబం రుణపడి ఉంటుంది.

– పర్రే నాగమణి, గాదిరాయి
(కరణం నారాయణరావు, విలేకరి, మాడుగుల)

చీకూచింతా లేకుండా బతుకుతున్నాం



మేము గుంటూరు జిల్లా తెనాలి గంగానమ్మపేటలో ఉంటూ పుస్తకాల బైండింగ్ పనులు చేస్తుంటాం. మా ఆయన వెంకటేశ్వరరావు, నేనూ ఇద్దరం కష్టపడితేనే రోజు గడిచేది. బైండింగ్ పని ఆదాయం ఇంటి ఖర్చులకు మాత్రమే సరిపోయేది. పిల్లల చదువులకు బయట అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సి వచ్చేది. దానికీ ఏదో ఒక వస్తువు తాకట్టు పెట్టాల్సి వచ్చేది. ఏళ్లు గడుస్తున్నా జీవితం ఎదుగూ బొదుగూ లేకుండా పోయిందనే నిస్పృహలో ఉండేవాళ్లం. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా ఏటా రూ.15 వేల చొప్పున వచ్చింది. నిధులతో బైండింగ్ వ్యాపారాన్ని విస్తరించాం. రోజూ వచ్చే ఆదాయం కూడా పెరిగింది. డ్వాక్రా సభ్యురాలిగా రూ.2 లక్షల రుణం వచ్చింది. ఆ మొత్తంతో వ్యాపారం మరింత అభివృద్ధి చేశాం. ఇంజినీరింగ్ చదువుతున్న మా కుమార్తెకు విద్యాదీవెన, వసతి దీవెన పథకం కింద నిధులు వచ్చాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మా కుటుంబానికి అండగా నిలిచాయి. ఇప్పుడు చీకూచింతా లేకుండా జీవించగలుగుతున్నాం. జగనన్న మేలు ఎన్నటికీ మరువలేం.

– అవనిగడ్డ నాగమణి, తెనాలి
(ఆలపాటి సుధీర్ కుమార్, విలేకరి, తెనాలి అర్బన్)

టెలిమెడిసిన్‌లో ఏపీ ఫస్ట్

దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌కు అగ్రస్థానం

లోక్‌సభలో వెల్లడించిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ



30-01-2024 వరకు దేశంలో వివిధ రాష్ట్రాల్లో టెలిమెడిసిన్ సేవలు

ఆంధ్రప్రదేశ్	4,92,29,878
తమిళనాడు	3,02,89,210
పశ్చిమ బెంగాల్	2,94,18,222
ఉత్తరప్రదేశ్	1,80,03,078
కర్ణాటక	1,70,21,979
తెలంగాణ	1,32,04,447
బిహార్	1,17,48,733



సాక్షి, అమరావతి : రోగులకు టెలిమెడిసిన్ సేవలందించడంలో ఆంధ్రప్రదేశ్ రికార్డు సృష్టించింది. దేశంలోనే మన రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ ఏడాది జనవరి నెలాఖరు నాటికి దేశవ్యాప్తంగా 20.41 కోట్ల టెలిమెడిసిన్ సేవలందిస్తే అందులో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 4.92 కోట్ల సేవలందించినట్లు ఆ శాఖ శుక్రవారం పార్లమెంట్ సమావేశాల్లో తెలిపింది. అంటే.. దేశం మొత్తం అందించిన టెలిమెడిసిన్ సేవల్లో ఒక్క ఏపీలోనే 24.4 శాతం అందించారు. అలాగే, మరేఇతర రాష్ట్రం కూడా నాలుగు కోట్లకు పైబడి ఈ సేవలందించలేదు. ఆంధ్రప్రదేశ్ తరువాత తమిళనాడు 3.02 కోట్లు.. ఆ తరువాత పశ్చిమ బెంగాల్ 2.94 కోట్ల సేవలందించినట్లు కేంద్రం పేర్కొంది. ఇప్పటికే రాష్ట్రంలో అందిస్తున్న ఈ సేవలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది.

గ్రామీణ రోగులకు సులభంగా స్పెషలిస్టుల సేవలు

ఈ-సంజీవని టెలిమెడిసిన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల రోగులకు పెద్దపెద్ద డాక్టర్ల సలహాలు, సూచనలు సులభంగా అందుతున్నాయి. అలాగే, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల సహకారంతో మారుమూల ప్రాంతాల ప్రజలకు ఈ సేవలందించడంతో పాటు ఆయా ప్రాంతాల్లోని ప్రజల్లో టెలిమెడిసిన్ సేవల వినియోగంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ-సంజీవని టెలిమెడిసిన్ కార్యకలాపాలపై చిన్న వీడియోలు, బ్రోచర్లు, కరపత్రాలతో పాటు సోషల్ మీడియా ద్వారా సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నట్లు కేంద్ర మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇక ఈ ఈ-సంజీవని టెలిమెడిసిన్ సేవలు ప్రస్తుతం 13 భాషల్లో అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. హిందీ, కన్నడ, తమిళం, మళయాళం, తెలుగు, మరాఠీ, గుజరాతీ, అస్సామీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, ఉర్దూ, ఇంగ్లిష్ భాషల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపింది.

స్మార్ట్‌ఫోన్ ద్వారా కూడా సేవలు..

ఇక స్మార్ట్‌ఫోన్ ఉన్నవారు ఈ-సంజీవని (ఓపీడీ) యాప్ ద్వారా ఇంటి నుంచే వైద్యసేవలను పొందుతున్నారు. స్మార్ట్‌ఫోన్ లేనివారికి, ఆ ఫోన్లు వినియోగం తెలియని వారికి ఇళ్ల వద్దే ఈ-సంజీవని ఔట్ పేషెంట్ డిపార్ట్‌మెంట్ సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 42 వేల మంది ఆశా వర్కర్లకు స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేసింది. వీటిని హబ్‌లకు అనుసంధానించారు. ఈ ఆశా వర్కర్లు రోగులకు టెలిమెడిసిన్ సేవలందించడంతో పాటు ప్రజలకు వీటిపై అవగాహన కల్పిస్తారు. దీంతో రాష్ట్రంలో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని రోగులు కూడా టెలిమెడిసిన్ ద్వారా స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య సలహాలు, సూచనలను పొందుతున్నారు. ఈ సేవలందించడంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నందువల్లే రాష్ట్రంలో అత్యధికంగా టెలిమెడిసిన్ సేవలందించడం సాధ్యమైందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ వెల్లడించింది.


రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

హబ్, స్పోక్ మోడల్ ద్వారా నిపుణులతో సహా వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లకు టెలిమెడిసిన్ సేవలను అందిస్తున్నారు. ప్రజారోగ్యం పట్ల సీఎం వైఎస్ జగన్ సర్కారు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా ఆచరణలో అమలుచేసి చూపిస్తోంది. ఫలితంగా రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది. మరోవైపు.. ఈ టెలిమెడిసిన్ సేవలందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైద్య కళాశాలలు, జిల్లా ఆస్పత్రుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక హబ్‌లను ఏర్పాటుచేసింది. వీటికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు వైఎస్సార్ పట్టణ ఆరోగ్య హెల్త్ క్లినిక్స్, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లను అనుసంధానం చేశారు. ఒక్కో హబ్‌లో ఇద్దరు జనరల్ మెడిసిన్, గైనకాలజీ, పీడియాట్రిక్స్, కార్డియాలజీ స్పెషలిస్టులు ఉన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, విలేజ్ క్లినిక్స్‌కు వచ్చిన రోగులకు స్పెషాలిటీ వైద్యుల సేవలు అవసరమైతే వెంటనే వైద్య సిబ్బంది టెలిమెడిసిన్ ద్వారా హబ్‌లోని వైద్యులను సంప్రదిస్తారు. హబ్‌లోని వైద్యులు ఆడియో, వీడియో కాల్ రూపంలో రోగులతో మాట్లాడి వారికి సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు ఏ మందులు వాడాలో తెలియజేస్తున్నారు. వారు సూచించిన మందులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, విలేజ్ క్లినిక్స్‌లోని వైద్య సిబ్బంది రోగులకు అందజేస్తున్నారు.

అయినవారికి కాదు రామోజీ.. అర్హతలున్నవారికే టెండర్లు

- ఏకపక్షంగా కాదు.. అంతా పారదర్శకంగానే స్మార్ట్ మీటర్ల టెండర్ ప్రక్రియ
- డిస్కంల సీఎండీలు ఐ.పృథ్వీతేజ్, కె.సంతోషరావు




అయినవారి కోసం..
అన్న స్మార్ట్ టెండర్!

సాక్షి, అమరావతి: పాడిందే పాడరా పాచిపళ్ల దాసుడా అన్నట్టు పదే పదే ఒక అబద్ధాన్ని తన విషపుత్రిక ఈనాడులో అచ్చేయడం, ప్రభుత్వంపై యథారీతిన దుష్ప్రచారం చేయడం లక్ష్యంగా మరోసారి రామోజీరావు చెలరేగిపోయారు. ఇందులో భాగంగానే శనివారం ఈనాడులో 'అయినవారి కోసం.. 'అన్న' స్మార్ట్ టెండర్' అంటూ ఒక విష కథనాన్ని అచ్చేశారు. ఇందులో ఒక్క అక్షరమైనా నిజం లేకుండా.. ప్రభుత్వంపైన ఇష్టారీతిన బురదజిమ్మారు. అన్ని అర్హతలున్నవారికే పారదర్శకంగా టెండర్లు అప్పగిస్తున్నా.. టెండరుదారులు ఎక్కువ మొత్తం కోట్ చేస్తే మళ్లీ రివర్స్ టెండరింగ్‌కు వెళ్లినా రామోజీకి మాత్రం ఇదంతా బూటకంలా కనిపిస్తోంది. అందుకే తనకు కావాల్సినవారికే ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల టెండర్లను కట్టబెట్టిందంటూ పచ్చి అబద్ధాలను వల్లె వేశారు. ఈ నేపథ్యంలో ఈనాడు విషకథనంపై ఆంధ్రప్రదేశ్ తూర్పు, మధ్య, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీలు పృథ్వీతేజ్, సంతోషరావు వివరణ ఇచ్చారు. ఈనాడు కథనంలో అణువంతైనా నిజం లేదని.. ఏకపక్షంగా టెండర్లు కట్టబెట్టడం లేదని అర్హతలు ఉన్నవారికే పారదర్శకంగా టెండర్లు దక్కుతున్నాయని తేల్చిచెప్పారు. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) మార్గదర్శకాలకు అనుగుణంగానే స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్లతో విద్యుత్ వినియోగదారులపై ఎలాంటి భారం పడదని కుండబద్దలు కొట్టారు. పైగా నాణ్యమైన విద్యుత్‌ను అందించడం వల్ల విద్యుత్ బిల్లు తగ్గే అవకాశం ఉందన్నారు. పృథ్వీతేజ్, సంతోషరావు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి..

ఈ-పోర్టల్ ద్వారా అత్యంత పారదర్శకంగా టెండర్లు

విద్యుత్ పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్డీఎస్ఎస్)లో భాగంగా స్మార్ట్ మీటర్లను 2025 మార్చిలోపు ఏర్పాటు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ సూచనలకు అనుగుణంగానే డిస్కంలు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) పరిధిలో 12.08 లక్షల ప్రీ-పెయిడ్ మీటర్లను అమరుస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ మధ్యప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీసీపీడీసీఎల్) పరిధిలో 15.78 లక్షల ప్రీపెయిడ్ మీటర్లు పెడుతున్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) పరిధిలో 9.97 లక్షల ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం డిస్కంలు టెండర్లను ఆహ్వానిస్తూ తెలుగు, ఇంగ్లిష్ దినపత్రికల్లో ప్రకటన జారీ చేశాయి. టెండరు ప్రక్రియను ఏపీ-ఈ ప్రొక్యూర్మెంట్, జెమ్ పోర్టల్ ద్వారా చేపట్టారు. ఈ ప్రక్రియలో దేశవ్యాప్తంగా గుత్తేదారులు ఎవరైనా ఐచ్ఛికంగా పాల్గొనవచ్చు. టెండర్ల ఎంపిక అత్యంత పారదర్శకంగా ఉంటుంది. ఈ టెండర్ల ఎంపిక ప్రక్రియలో గుత్తేదారులను తొలగించడానికి విద్యుత్ సంస్థలకు ఎటువంటి అధికారాలు కూడా ఉండవు.

మొదటి దశలో ఇలా

దక్షిణ ప్రాంతం డిస్కం పరిధిలో మొదటి విడతలో 8.75 లక్షల సింగిల్ ఫేజ్ మీటర్లు, త్రీ-ఫేజ్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నారు. మధ్య ప్రాంత డిస్కం పరిధిలో 8.32 లక్షల మీటర్లను, తూర్పు ప్రాంత డిస్కంలో 7.24 లక్షల మీటర్లను అమర్చుతున్నారు. అయితే ఒక్కో స్మార్ట్ మీటర్‌కు రూ.17.41 అధికంగా మొత్తం కలిపి రూ.95.99 అదాని సంస్థకు చెల్లిస్తున్నట్లు ఈనాడు తన కథనంలో అబద్ధాలను అచ్చేసింది. నిజానికి.. ఒక్కో సింగిల్ ఫేజ్ మీటర్‌కు నెలకు రూ.86.32 చొప్పున, త్రీ-ఫేజ్ మీటర్‌కు రూ.176.02 చెల్లించాల్సి ఉంటుంది. ఆ మేరకు దక్షిణ ప్రాంత డిస్కంలో సింగిల్ ఫేజ్ మీటర్లకు రూ.496.91 కోట్లు, త్రీ-ఫేజ్ మీటర్లకు రూ.419.50 కోట్లను చెల్లించాలి. ఇందులో రూ.118.12 కోట్లను కేంద్ర ప్రభుత్వం గ్రాంటు రూపంలో సంస్థకు అందిస్తుంది. అలాగే మధ్య ప్రాంత డిస్కంలో సింగిల్ ఫేజ్ మీటర్లకు రూ.496.91 కోట్లు, త్రీ-ఫేజ్ మీటర్లకు రూ.178.96 కోట్లను చెల్లించాలి. ఇందులో రూ.74.91 కోట్లను కేంద్రం ఇస్తుంది. ఇక తూర్పు ప్రాంత డిస్కంలో సింగిల్ ఫేజ్ మీటర్లకు రూ.543.85 కోట్లు, త్రీ-ఫేజ్ మీటర్లకు రూ.250.27 కోట్లను చెల్లించాలి. ఇందులో కేంద్రం గ్రాంటుగా రూ.82 కోట్లు వస్తుంది. ఈ చెల్లింపులన్నింటికీ 93 నెలల కాల వ్యవధి ఉంటుంది. ఇలాగే రెండో దశలోనూ ఆయా డిస్కంల పరిధిలో మీటర్లను అమరుస్తారు. వీటికి సైతం కేంద్రం గ్రాంటును అందిస్తుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలకు అనుగుణంగా టెండర్ల ప్రక్రియలో అర్హత సాధించిన సంస్థలకు పనులను అప్పగించామని సీఎండీలు స్పష్టం చేశారు.

నారాయణ ఎన్నికల కు'తంత్రం'

- విద్యార్థుల తల్లిదండ్రులకు కాలేజీ నుంచి ఫోన్ కాల్స్
- కుటుంబ సమాచారంతోపాటు ఓటర్ ఐడీకార్డు నంబర్ల సేకరణ
- నారాయణ విద్యాసంస్థలను ఎన్నికల కేంద్రాలుగా మార్చేసుకున్న వైనం
- ఉద్యోగుల ద్వారానే ఎన్నికల సమాచారం సేకరణ


Good evening
Mother Name :
Father Name :
Ward No:
Booth number :
Division :
Voter ID :

Kindly send the above information

Pls send details of this Excel sheet

నారాయణ ఉద్యోగులు సేకరిస్తున్న విద్యార్థుల కుటుంబ సమాచార పత్రం

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: 'హలో గుడ్ ఈవినింగ్. నేను నారాయణ విద్యాసంస్థల నుంచి ఫోన్ చేస్తున్నాను. మీ అబ్బాయి మా స్కూల్‌లో చదువుతున్నాడు కదా. మీ కుటుంబం గురించి కొన్ని వివరాలు కావాలి. మీరు నివాసం ఉంటున్నది ఎక్కడ. ఏ డివిజన్‌లో మీ ఇల్లు ఉంది. మీ ఇంట్లో ఓటర్లు ఎంత మంది? పోలింగ్ బూత్, ఓటరు ఐడీ నంబర్లు చెప్పండి. చివరగా మీ బ్యాంకు అకౌంట్ నంబరు చెప్పండి' ఇవీ నెల్లూరు నారాయణ విద్యాసంస్థల నుంచి వచ్చే ఫోన్ కాల్‌లో అడుగుతున్న వివరాలు. ఆ విద్యాసంస్థల్లోని ఉద్యోగులు కొన్ని రోజులుగా ప్రజల వ్యక్తిగత సమాచారం సేకరిస్తుండడం చర్చనీయాంశంగా మారింది.

రాజకీయ కేంద్రాలుగా విద్యాసంస్థలు



2019 ఎన్నికల్లో నెల్లూరు నగరం నుంచి పోటీచేసి ఓటమి చెందిన పొంగూరు నారాయణ ఈ దఫా కూడా పోటీకి సిద్ధమయ్యారు. స్థానికంగా విద్యాసంస్థల్నే తన రాజకీయ కార్యకలాపాలకు కేంద్రాలుగా మార్చేసుకున్నారు. అక్కడ పనిచేస్తున్న వందలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఎన్నికల టీంగా ఏర్పాటు చేసుకుని రాజకీయ వ్యవహారాలు నడిపిస్తున్నారు. గతంలో ఆ ఉద్యోగులు ఓటర్ల వ్యక్తిగత డేటా సేకరణ చేస్తూ పట్టుబడి స్థానికుల చేత తన్నులు తిని పోలీస్‌స్టేషన్‌లో పంచాయితీ వరకు వెళ్లాల్సి వచ్చింది. నెల జీతం కోసం పనిచేసే ఉద్యోగులను స్థానికుల చేతిలో చావుదెబ్బలు తినాల్సిన పరిస్థితికి నారాయణ తీసుకువచ్చారు. దీనిపై గతంలో పెద్ద దుమారమే రేగింది. మరోసారి విద్యార్థుల కుటుంబాల సమాచారం సేకరించే ప్రయత్నం చేస్తున్నారు. నెల్లూరు నగరంలో దాదాపు 12 వేల మంది విద్యార్థులు నారాయణ విద్యాసంస్థల్లో చదువుకుంటున్నారు. ఆయా విద్యార్థుల కుటుంబ సభ్యుల ఓట్ల కోసం గాలం వేసేందుకు సమాచారం సేకరించే పనిలో ఉద్యోగులు ప్రస్తుతం బిజీగా ఉన్నారు. 2019 ఎన్నికల్లో తాను నమ్మిన వాళ్లే ఓటుకు నోటు సక్రమంగా చేర్చలేదన్న అభిప్రాయంతో ఉన్న నారాయణ ఈ దఫా వారిని నమ్మకుండా ఓటర్ల బ్యాంకు ఖాతాను సేకరించి వారి ఖాతాలోకే నోటు చేర్చేలా పథకం రచించారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.

ఐదేళ్లగా ముఖం చాటేసి..

నెల్లూరు నగర నియోజకవర్గంలో టీడీపీ జెండా మోసి పార్టీ కష్టకాలంలో అండగా ఉన్న నేతలను కాదని గత ఎన్నికల్లో నారాయణ టికెట్ ఎగరేసుకుపోవడాన్ని ఆ పార్టీ క్యాడర్ జీర్ణించుకోలేకపోయింది. దీంతో అందరూ నారాయణకు వెన్నుపోటు పొడవడంతో ఓటమి చెందారు. ఆ తరువాత నాలుగున్నర ఏళ్ల కాలంగా నియోజకవర్గానికి ముఖం చాటేసిన నారాయణ ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు అడగడంపై పార్టీ క్యాడర్ గుర్రుగా ఉంది.

అరవయ్యా.. ఇరవయ్యా..!

- జనసేన-టీడీపీ మధ్య తేలని సీట్ల పంచాయతీ
- అధినేత తీరుపై మండిపడుతున్న జనసేన నేతలు
- ఎన్ని సీట్లలో, ఏ సీట్లలో జనసేన పోటీచేస్తుందో తెలీక పార్టీలో నిస్తేజం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు రోజురోజుకీ సమీపిస్తున్నా టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సీట్ల పంపకాలను నానుస్తుండడంపై జనశ్రేణులు కత్తులు నూరుతున్నారు. ఈ రెండు పార్టీల మధ్య పొత్తు ఎప్పుడో ఖరారైనప్పటికీ ఇప్పటివరకు సీట్ల సంఖ్య తేల్చకపోవడంతో ఇదంతా అధినేతలిద్దరూ కలిసి ఆడుతున్న డ్రామాగానే వారు బలంగా విశ్వసిస్తున్నారు. నిజానికి.. క్షేత్రస్థాయిలో జనసేన-టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఒక్కటిగా కలిసి పనిచేసే పరిస్థితి లేకున్నా ఉద్దేశపూర్వకంగానే వారిద్దరూ నెలల తరబడి సీట్ల విషయంలో సాగదీత వైఖరి అవలంబిస్తున్నారని వారంటున్నారు. అలాగే, పొత్తులో భాగంగా జనసేన 60కి పైగా సీట్లను కోరుకుంటుండగా టీడీపీ అతితక్కువగా అంటే 20కి అటూఇటుగా సరిపుచ్చాలనే ధోరణితో ఉంది. ఈ విషయం పవన్‌కు స్పష్టంగా తెలుసునని.. అయినా ఆయన నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం చూస్తుంటే పవన్ చంద్రబాబుకు పూర్తిగా లొంగిపోయారన్నది స్పష్టంగా అర్థమవుతోందని జనసేన నేతలు చెబుతున్నారు. అసలు జనసేనకు కేటాయించే సీట్లు అరవయ్యా.. ఇరవయ్యా అని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు.. చంద్రబాబుకు పోటీగా పవన్ రాజోలు, రాజానగరం స్థానాల్లో జనసేన పోటీచేస్తుందని ప్రకటించడం కూడా పెద్ద నాటకమేనని.. అదేదో చంద్రబాబుకు కౌంటర్‌గా తాను ఆ ప్రకటన చేసినట్లుగా పవన్ బిల్డప్ ఇచ్చుకున్నారని.. ఇది పార్టీలో పెద్ద నవ్వులాటగా మారిందని వారు వ్యాఖ్యానిస్తున్నారు.

పవన్ తీరుతో నిస్తేజంలో నేతలు

అలాగే, పొత్తుల డ్రామాలో తాము పూర్తిగా టీడీపీ ట్రాప్‌లో పడిపోయామని జనసేన శ్రేణులు అంటున్నారు. కీలక ఎన్నికల సమయంలో పార్టీలో ఎలాంటి హడావుడి లేకపోవడం ప్రజలకు ఎలాంటి సంకేతం వెళ్తోందో అందరికీ తెలిసిందేనని.. పవన్ తీరుతో రాష్ట్రవ్యాప్తంగా జనసేన నాయకులందరూ పూర్తి నిస్తేజంగా ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్న చర్చ ఆ పార్టీలో జోరుగా సాగుతోంది. దీంతో ఈ ఎన్నికల్లో ఏ నియోజకవర్గంలో తమ పార్టీ పోటీ చేయడానికి అవకాశం వస్తుందో తెలీక నియోజకవర్గాల్లో క్రియాశీలకంగా ఉండే కొద్దిమంది అభిమానులు పూర్తి గందరగోళ పరిస్థితిలో ఉన్నారు. పవన్ ఉద్దేశపూర్వకంగానే సీట్ల కేటాయింపును తేల్చకుండా పార్టీలో నిస్తేజపూరిత వాతావరణం సృష్టిస్తున్నారని.. తద్వారా రాష్ట్రంలో జనసేన ప్రభావం పెద్దగా లేదని సాకులు చెప్పి కేవలం అరకొర సీట్లను తీసుకోవాలన్నది పవన్ ఎత్తుగడ కావొచ్చని జనసేన నేతలు అనుమానిస్తున్నారు. నిజానికి.. ప్రస్తుత పరిస్థితుల కంటే 2019 అసెంబ్లీ ఎన్నికలకు ఆరేడు నెలల ముందు జనసేన చాలా క్రియాశీలకంగా పనిచేసిందని, ఇప్పటికంటే అప్పుడే పవన్ ఎక్కువగా ప్రజల్లో ఉన్నారని ఆ పార్టీ నేతలు గుర్తుచేస్తున్నారు.

జనసేన నేతల మండిపాటు

ఇదే సమయంలో.. తెలుగుదేశం పార్టీ పవన్‌ను తమ ఎన్నికల కార్యక్రమాలకు పూర్తిగా ఉపయోగించుకుంటోందని.. ఇందుకు తమ అధినేత కూడా ఎలాంటి అభ్యంతరం పెట్టకుండా చంద్రబాబు చెప్పింది చేస్తున్నారని వారు చెబుతున్నారు. ఇందుకు వారు పలు సంఘటనలను సైతం ఉదహరిస్తున్నారు. మొన్న డిసెంబరులో లోకేశ్ యువగళం పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో పవన్ స్వయంగా పాల్గొన్నారని.. అలాగే, చంద్రబాబుతో కలిసి రాజధాని గ్రామం మందడంలో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారని.. అంతేకాక, జనవరి 9న ఇద్దరూ విజయవాడలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి భేటీ అయ్యారని వారు గుర్తుచేస్తున్నారు. ఇంకోవైపు.. టీడీపీ నిర్వహిస్తున్న 'రా.. కదిలిరా' సభల్లో పవన్ ఫొటోలను ఇష్టారాజ్యంగా వాడుకుంటూ ప్రచారం చేసుకుంటున్నా పవన్ ఎలాంటి అభ్యంతరం పెట్టకపోవడంపై జనసేన నేతలు మండిపడుతున్నారు.

పవన్ ప్రజల్లోకి వచ్చి 4 నెలలు

ఇక జనసేన పోటీచేసే సీట్లు ఇప్పటికీ తేలకపోవడంతో నియోజకవర్గాల్లో పార్టీ నేతలు సైతం సహకరించే పరిస్థితి కనిపించడంలేదు. దీంతో పవన్‌కళ్యాణ్ జిల్లా పర్యటనలు పూర్తిగా పక్కన పెట్టేశారు. ఆయన పూర్తిస్థాయిలో ప్రజల్లోకి వచ్చి దాదాపు నాలుగు నెలలు అవుతోంది. గత ఏడాది అక్టోబరు రెండో వారంలో ఆఖరిసారిగా ఆయన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వారాహి యాత్రలో పాల్గొన్నారు. అలాగే, డిసెంబరు చివర్లో పవన్ కాకినాడ ప్రాంతంలో పర్యటించినా, ఆ పర్యటన కేవలం పార్టీ నేతల సమావేశాలకే పరిమితమయ్యారు. మరోవైపు.. జనవరి నెలాఖరు నుంచి పవన్ ఎన్నికల ప్రచార సభలు ఉంటాయని కూడా ఆ పార్టీ 20 రోజుల క్రితం ప్రకటించింది. అయితే, ఫిబ్రవరి మొదటివారం ముగుస్తున్నా పవన్ పర్యటనలపై పార్టీలోనే స్పష్టతలేదు. ఇదంతా దేనికి సంకేతమని పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు.

జగనే మళ్లీ సీఎం

బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ నరహరిశెట్టి జ్యోతి



సాక్షి, అమరావతి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, ఆయనను సీఎం చేయడానికి న్యాయవాదులుగా తామంతా సిద్ధంగా ఉన్నామని బెజవాడ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ మెంబర్ నరహరిశెట్టి జ్యోతి స్పష్టం చేశారు. శనివారం ఆమె 'సాక్షి'తో మాట్లాడారు. చంద్రబాబు హయాంలో ఆటో డ్రైవర్లకు రూ.4,500 పైన జరిమానా వేసేవారని, ఫైన్‌లు కట్టి పస్తులు ఉండేవారని, కానీ జగనన్న ప్రభుత్వంలో ఆర్థిక చేయూతనిచ్చి ఆదుకుంటున్నారని, జీవితాంతం జగన్ సీఎంగా ఉండాలని కోరుకుంటున్నామని ఆటోవాళ్లు చెబుతున్నారన్నారు. ప్రతి ఇంట్లో మహిళలు ఆర్థిక చేయూతతో చిరు వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబానికి ఆసరా అవుతున్నారని తెలిపారు. జగనన్న ప్రభుత్వం వచ్చాక ఉపాధి దొరికిందని నిరుద్యోగులు అంటున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పోషక ఆహారం పెడుతున్నారని మౌలానా ఆజాద్ స్కూల్లో పిల్లలు తనతో చెప్పారన్నారు. పిల్లలు లేని తాము జగన్ ఇచ్చిన పెన్షన్‌తోనే బతుకుతున్నామని భార్యాభర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో మందులు కొనే అవసరం లేకుండా చేశారని వృద్ధులు ధీమాగా బతుకుతున్నారని చెప్పారు. సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ మంచి చేస్తున్న జగన్‌ను మరలా సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత, అవసరం ప్రజలందరిపైనా ఉందని జ్యోతి స్పష్టం చేశారు.

జానకిరామ్‌కు లీడర్‌షిప్ ఎక్స్‌లెన్స్ అవార్డు

భారతీయ ఉద్యాన సమ్మేళనంలో ప్రదానం


అవార్డు అందుకుంటున్న జానకిరామ్

సాక్షి, అమరావతి/తాడేపల్లిగూడెం: డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ వీసీ డాక్టర్ తోలేటి జానకిరామ్‌కు లీడర్‌షిప్ ఎక్స్‌లెన్స్ అవార్డు వరించింది. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్), నేషనల్ హార్టికల్చరల్ బోర్డ్ (ఎన్‌హెచ్‌బీ), సొసైటీ ఫర్ హార్టికల్చరల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (హెచ్‌ఆర్‌డీ) నాబార్డు, డీఆర్‌డీవో సంయుక్త నిర్వహణలో రాజస్థాన్‌లోని జోబినార్‌లో శ్రీకరణ్ నరేంద్ర (కేఎన్) వ్యవసాయ వర్సిటీలో మూడవ భారతీయ ఉద్యాన సమ్మేళనం -2024 పేరిట 3 రోజుల పాటు అంతర్జాతీయ సదస్సు జరిగింది. దీని ముగింపు సందర్భంగా శనివారం ఐసీఏఆర్ ఏడీజీ డాక్టర్ సుధాకర్ పాండే, ఐఎఆర్‌ఐ డీజీ జ్ఞాన్ ప్రకాష్ మిశ్రా, హెచ్‌ఆర్‌డీ అధ్యక్షుడు డాక్టర్ బలరాజ్ సింగ్ చేతుల మీదుగా జానకిరామ్ ఈ అవార్డు అందుకున్నారు. 31 ఏళ్లుగా జాతీయస్థాయిలో ఉద్యాన శాస్త్ర పరిశోధన, సంబంధిత విద్యా వ్యవహారాలకు నాయకత్వం వహిస్తూ జానకిరామ్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా కేఎన్ వ్యవసాయ వర్సిటీతో ఏపీ ఉద్యాన వర్సిటీ ఎంవోయూ కుదుర్చుకుంది. దీంతో వినూత్న ఉద్యాన సాగు విధానాలు, నిల్వ పద్ధతులను స్వయంగా చూసి తెలుసుకోవడానికి, పరస్పర విజ్ఞాన బదలాయింపు కింద ఇరు వర్సిటీల విద్యార్థులు పరిశోధనల్లో పరస్పరం సహకరించుకునేందుకు మార్గం సుగమమవుతుంది.

జేఈఈ మెయిన్‌కు రికార్డు స్థాయిలో హాజరు

- పేపర్–1లో 95.80 శాతం, పేపర్–2లో 75 శాతం
- మెయిన్ నిర్వహణలో ఇదే అత్యధికం
- ఈ ఏడాది తొలి సెషన్‌కు 12.31 లక్షల దరఖాస్తులు
- గత రెండేళ్లతో పోలిస్తే 27 శాతం అధికంగా రిజిస్ట్రేషన్లు
- ఏప్రిల్ 4 నుంచి 15 మధ్య సెషన్–2 పరీక్షలు

గత మూడేళ్లలో జేఈఈ పరీక్ష హాజరు శాతం ఇలా..

ఏడాది	పేపర్	దరఖాస్తు	హాజరు	శాతం
2022	బీఈ/బీటెక్	8,72,432	7,69,589	88.20
	బీఆర్క్/బీప్లానింగ్	94,258	54,463	57.80
2023	బీఈ/బీటెక్	8,60,064	8,23,967	95.80
	బీఆర్క్/బీప్లానింగ్	96,279	67,250	69.80
2024	బీఈ/బీటెక్	12,21,615	11,70,036	95.80
	బీఆర్క్/బీప్లానింగ్	74,002	55,493	75.00

సాక్షి, అమరావతి: జాతీయ సాంకేతిక విద్యా సంస్థల్లో ప్రవేశానికి నిర్వహించే జేఈఈ మెయిన్ పరీక్షకు రికార్డు స్థాయిలో అభ్యర్థులు హాజరయ్యారు. జనవరి 24 నుంచి ఈ నెల 1 వరకు జరిగిన జేఈఈ తొలి సెషన్ పేపర్–1 (బీఈ/బీటెక్) పరీక్ష 95.80 శాతం, పేపర్–2 (బీఆర్క్/బీప్లానింగ్) పరీక్ష 75 శాతం మంది రాయడం విశేషం. చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఈసారి జేఈఈ మెయిన్‌కు 12,31,874 మంది దరఖాస్తు చేశారు. ఇందులో 8,24,945 మంది పురుషులు, 4,06,920 మంది మహిళలు, 9 మంది థర్డ్ జెండర్ ఉన్నారు. గత రెండేళ్లతో పోలిస్తే ఈ సంఖ్య 27 శాతం ఎక్కువ. తాజాగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో అత్యధికంగా 12,25,529 మంది పరీక్షకు హాజరయ్యారు.

291 ప్రాంతాల్లో 544 పరీక్ష కేంద్రాలు..

ఈ ఏడాది జేఈఈ మెయిన్‌కు అత్యధికంగా దరఖాస్తులు రావడంతో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పరీక్ష కేంద్రాలు పెంచింది. సెషన్–1 కోసం 291 ప్రాంతాల్లో 544 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో 21 పరీక్ష కేంద్రాలు విదేశాల్లో ఉండటం విశేషం. దోహా, దుబాయ్, ఖాట్మండు, మస్కట్, రియాద్, షార్జా, సింగపూర్, కువైట్ సిటీ, కౌలాలంపూర్, లాగోస్/అబుజా, కొలంబో, జకార్తా, మాస్కో, ఒట్టావా, పోర్ట్‌లూయిస్, బ్యాంకాక్, వాషింగ్టన్ డీసీతో పాటు ఈ ఏడాది తొలిసారిగా అబుదాబి, హాంకాంగ్, ఓస్లో నగరాల్లో జేఈఈ మెయిన్ పరీక్షను నిర్వహించారు.



రెండో సెషన్ తేదీల్లో మార్పు..

జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షల షెడ్యూల్‌ను ఎన్‌టీఏ మార్పు చేసింది. తొలుత ఏప్రిల్ 1 నుంచి 15 మధ్యలో పరీక్షలు నిర్వహించాలని భావించినప్పటికీ వాటిని ఏప్రిల్ 4 నుంచి 15 మధ్యలోకి మార్చింది. మార్చి 2 అర్ధరాత్రి 11.50 గంటల వరకు సెషన్–2 కోసం దరఖాస్తులు స్వీకరించనుంది. గతంలోనే రెండు సెషన్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇప్పుడు రెండో సెషన్‌కు కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. అభ్యర్థి సెషన్‌లో ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎన్‌టీఏ హెచ్చరించింది. రెండు సెషన్లలో రాస్తే.. ఎందులో అత్యధిక స్కోర్ వస్తుందో దాన్ని పరిగణనలోకి తీసుకుంటుంది. జేఈఈ మెయిన్‌లో ప్రతిభ, రిజర్వేషన్లు ఆధారంగా టాప్ 2.50 లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు ఎంపిక చేస్తారు. వీరు పోగా మిగిలిన విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించి ఎన్ఐటీ, ట్రిపుల్‌ఐటీ, జీఎఫ్ఐటీ (ప్రభుత్వ నిధులతో పనిచేసే సాంకేతిక విద్యా సంస్థలు)ల్లో సీట్లను భర్తీ చేస్తారు.

తామ్ర శాసనాలు తెలుగులోకి అనువాదం

శ్రీశైలం టెంపుల్: శ్రీశైల దేవస్థానం పరిధిలోని ఘంటా మఠం పునరుద్ధరణ పనుల్లో భాగంగా సుమారు 52 తామ్ర శాసనాలు(రాగి పలకలు) లభ్యమయ్యాయి. ఆయా శాసనాలను సంస్కృతం, కన్నడ భాషల్లో, అలాగే నాగరి అక్షరాల్లో సమాచారం నిక్షిప్తమై ఉంది. వాటిని పరిశీలించిన దేవస్థానం అధికారులు ఆయా శాసనాలపై ఉన్న విషయాలను తెలుసుకునేందుకు ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాతో పరిశోధన చేయిస్తున్నారు. ఈ శాసనాలపై రెడ్డిరాజులు, విజయనగరం రాజులు, వెలమరాజులు తదితరుల కాలంలో లిఖించినట్లు చరిత్రకారులు గుర్తించారు. తామ్ర శాసనాల్లో లభించిన వాటిలో ఒక శాసనం విజయనగర రాజుల్లో మూడో రాజైన విరూపాక్ష పాలనకు చెందినదిగా గుర్తించారు. ఈ శాసనం క్రీస్తుశకం 1473కు చెందినదిగా చెబుతున్నారు. దీన్లో శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్లకు నిర్వహించే రథోత్సవం కోసం పలు గ్రామాలను విరాళంగా ఇచ్చినట్లు తెలుస్తోంది. డైరెక్టర్(ఎపీగ్రఫీ) ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా త్వరలో అన్ని శాసనాల సమాచారాన్ని పూర్తిస్థాయి అధ్యయనం చేసి దేవస్థానానికి నివేదిక రూపంలో అందజేస్తారు. తదుపరి భక్తులకు ఆయా శాసనాల విషయాలను గ్రంథ రూపంలో సామాన్య భక్తులకు అందుబాటులో ఉంచుతామని దేవస్థాన అధికారులు తెలిపారు.


శ్రీశైలంలో లభించిన తామ్రశాసనం

అద్వాణీకి గవర్నర్ అబ్దుల్ నజీర్ శుభాకాంక్షలు

సాక్షి, అమరావతి: భారత రత్నకు ఎంపికైన మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వాణీకి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో శనివారం గవర్నర్ ట్వీట్ చేశారు. ప్రతిష్టాత్మకమైన 'భారతరత్న' ప్రదానం కోసం ఎంపికైన భారత మాజీ ఉప ప్రధాన మంత్రి ఎల్‌కే అద్వాణీకి హృదయపూర్వక శుభాకాంక్షలు' అంటూ ఎక్స్‌లో పేర్కొన్నారు.

ఎస్‌సీఈఆర్టీలో 'ఐబీ' విభాగం ఏర్పాటు


ఐబీ విభాగాన్ని ప్రారంభిస్తున్న ప్రవీణ్ ప్రకాశ్

సాక్షి, అమరావతి: ప్రభుత్వం పాఠశాలల్లో అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడంలో భాగంగా పాఠశాల విద్యాశాఖ ఇంటర్నేషనల్ బకలారియట్ (ఐబీ)విభాగాన్ని ప్రారంభించింది. విజయవాడలోని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్టీ) కార్యాలయంలోని ఐబీ విభాగంలో 3 రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహించారు. ఐబీ కరిక్యులమ్, అసెస్‌మెంట్, ప్లానింగ్, ట్రైనింగ్ తదితర కార్యక్రమాలపై చర్చించారు. ఎస్‌సీఈఆర్టీ ఆధ్వర్యంలో అమలవుతోన్న విద్యా కార్యక్రమాలను, సమగ్ర శిక్ష సీమ్యాట్, ఇంగ్లిష్, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక, ఓపెన్ స్కూలింగ్, స్కూల్ కాంప్లెక్ విధానాన్ని ఐబీ బృంద ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, కమిషనర్ సురేష్‌కుమార్, ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ డాక్టర్ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలు పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులతో ఐబీ బృంద సభ్యులు ప్రస్తుత విద్యా బోధన తీరును అడిగి తెలుసుకున్నారు.

13,875 గ్రామాల్లో 'వికసిత భారత్' పూర్తి

సాక్షి, అమరావతి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల దేశ వ్యాప్త ప్రచారంలో భాగంగా మొదటి విడత నిర్వహించిన వికసిత భారత్ సంకల్పయాత్ర రాష్ట్రంలోని 13,875 గ్రామాల్లో జనవరి 31 నాటికి పూర్తయ్యిందని ఆ కార్యక్రమ ఇన్‌చార్జి, గ్రామ,వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో శనివారం నాటికి 124 మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి 55 లక్షల మంది ప్రజలు భాగస్వాములయ్యారని తెలిపారు.

కొత్త సినిమాల టైటిల్స్‌కు మా–ఏపీలో రిజిస్ట్రేషన్


మాట్లాడుతున్న దిలీప్‌రాజా

తెనాలి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్త సినిమాల టైటిల్స్‌కు ఇక నుంచి తెనాలిలోని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ (మా–ఏపీ)లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సంస్థ వ్యవస్థాపకుడు, సినీదర్శకుడు దిలీప్‌రాజా చెప్పారు. దీనికి సంబంధించి సెన్సార్ కార్యాలయం తమకు అనుమతిపత్రం ఇచ్చినట్టు తెలిపారు. స్థానిక సుల్తానాబాద్‌లోని మా–ఏపీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెన్సార్ ఆమోదం ఉన్న ఏ ఫిలిమ్ ఛాంబర్‌లో అయినా ఒకసారి సినిమా టైటిల్ రిజిస్టరైతే, అదే టైటిల్‌ను వేరొక నిర్మాణసంస్థకు ఇచ్చేందుకు ఎంత మాత్రం వీలుపడదని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చలనచిత్ర అభివృద్ధి సంస్థ ద్వారా ఆయా నిర్మాణ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా లొకేషన్లు ఇస్తోందని గుర్తుచేశారు. దీనిపై రెండేళ్ల కిత్రమే జీవో జారీచేసిందన్నారు. తమ వద్ద పోస్ట్ ప్రొడక్షన్ చేసుకున్న సినిమాలకు పబ్లిసిటీ, డ్యూరేషన్ సర్టిఫికెట్, లాబ్ లెటర్ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఆంధ్రాలో సినిమాల చిత్రీకరణకు మా–ఏపీ కృషి చేస్తోందని చెబుతూ, ప్రభుత్వం తమ విన్నపాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఏపీలో ఉంటున్న సినిమా కుటుంబ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నటి టీనాచౌదరి, మహేశ్వరి, నటులు మిలటరీ ప్రసాద్, అమీర్ చౌదరి, మన్నే సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నిమ్మల పాదయాత్రలో అపశ్రుతి

తారాజువ్వ పడి మూడంతస్తుల కొబ్బరి కురిడీ కొట్టు దగ్ధం


యలమంచిలి మండలం ఆర్యపేటలో తారాజువ్వ పడటంతో దగ్ధమవుతున్న కొబ్బరి గోడౌన్

యలమంచిలి: టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం ఆర్యపేటలో శనివారం నిర్వహించిన పాదయాత్రలో అపశృతి చోటు చేసుకుంది. కొబ్బరి కాయల్ని నిల్వ ఉంచే కురిడీ కొట్ల సమీపంలో పాదయాత్ర సాగుతుండగా.. టీడీపీ కార్యకర్తలు అత్యుత్సాహంతో బాణసంచా కాల్చారు. కొబ్బరి కొట్ల నిర్వాహకులు తారాజువ్వలు వేయొద్దని వేడుకుంటున్నా టీడీపీ కార్యకర్తలు వినిపించుకోలేదు. గాలిలోకి వదిలిన తారాజువ్వల వల్ల ఆర్యపేటలోని కొడవటి వెంకటేశ్వరరావు (కొండయ్య) అనే వ్యాపారికి చెందిన మూడంతస్తుల కొబ్బరి గోడౌన్‌లో మంటలు చెలరేగాయి. ఆ మంటలు క్షణాల్లో ఉద్ధృతమై గోడౌన్‌లో ఉన్న 10 లక్షల కురిడీ కొబ్బరి కాయలు పూర్తిగా దగ్ధమయ్యాయి. వాటితో పాటు గోడౌన్ కూడా దగ్ధమైంది. దగ్ధమైన కొబ్బరి కాయల విలువ సుమారు రూ.కోటి ఉంటుందని, దగ్ధమైన గోడౌన్ విలువ మరో రూ.కోటి ఉంటుందని రెవెన్యూ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ ఘటనతో వ్యాపారి కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.



ఈ (మామూలు) నీళ్లు త్రాగు ప్రతివాడునూ మరల దప్పిగొనును ;
నేనిచ్చు నీళ్లు త్రాగు వాడెప్పుడునూ దప్పిగొనడు ; నేను వానికిచ్చు నీళ్లు
నిత్యజీవమునకై వానిలో ఊరెడి నీటి బుగ్గగా ఉండునని (యేసు) చెప్పెను.

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు పుష్య మాసం, **తిథి:** బ.నవమి ప.12.50 వరకు, తదుపరి దశమి, **నక్షత్రం:** అనూరాధ రా.3.40 వరకు, తదుపరి జ్యేష్ఠ, **వర్జ్యం:** ఉ.7.04 నుండి 8.43 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.21 నుండి 5.06 వరకు, **అమృతఘడియలు:** సా.4.56 నుండి 6.36 వరకు.

సూర్యోదయం : 6.36
సూర్యాస్తమయం : 5.53
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

రాహుల్ గాంధీ (కాంగ్రెస్)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

భారత్ జోడో న్యాయ్ యాత్ర రఘునాథ్ గంజ్‌లో ఆగి ఉన్నప్పుడు మొహమ్మద్ సలీం, సుజన్ చక్రవర్తి, ఇంకా మరికొందరు కమ్యూనిస్టులు వచ్చి నన్ను కలిశారు. సలీమ్ సీపీఐ(ఎం) బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి. సుజన్ ఆ పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు.

"రాహుల్‌జీ! బీజేపీకి, ఆరెస్సెస్‌కి వ్యతిరేకంగా పోరాడేందుకు మనతో ఎవరైతే చేయి కలిపారో వారిలో ఒకరు ఇప్పుడు తమ సొంతంగా బీజేపీకి, ఆరెస్సెస్‌కి వ్యతిరేకంగా పోరాడటం కోసం మన చేయి వదిలించుకో బోతున్నారు. మన చేయి వదిలించుకోబోతు న్నారంటే వారి పోరాటం మన మీద కూడా..." అని అన్నారు కామ్రేడ్ సలీమ్!

సలీమ్ చెబుతున్నది మమతాజీ గురించే నని నేను అర్థం చేసుకోగలిగాను.

కమ్యూనిస్టులను అర్థం చేసుకోగలిగితే కనుక వారేం చెబుతున్నదీ మనకు చక్కగా అర్థమవుతుంది. మొదటే అత్యాశతో వారేం చెబుతున్నదీ అర్థం చేసుకోవాలని ప్రయత్నిస్తే మాత్రం మనం ఎప్పటికీ కమ్యూనిస్టులను అర్థం చేసుకోలేం. ఈ సుళువును నేను నానమ్మ



మాటల నుంచి గ్రహించాను.

"నీకేదైనా సలహా అవసరమైతే ఒక కమ్యూనిస్టును అడుగు. అలాగే నీకెవరైనా ఒక కమ్యూనిస్టు సలహా ఇవ్వాలని వస్తే వారే నీ నిజమైన సలహాదారు అని నమ్ము..." అని నానమ్మ అంటుండేవారు.

నా పన్నెండేళ్ల వయసులో ఒకరోజు – "నానమ్మా! కమ్యూనిస్టులంటే ఎవరు? ఎప్పుడూ వాళ్లు మనకు సలహాలు ఇవ్వడమేనా, మనం వాళ్లకు సలహాలు ఇవ్వకూడదా?" అని అడిగాను.

నానమ్మ మురిపెంగా నవ్వారు.

"దేశాన్ని పరిపాలించే వారికే సలహాలు అవసరం అవుతాయి నాన్నా..." అన్నారు

"ఒకవేళ కమ్యూనిస్టులు దేశాన్ని పరిపాలిస్తుంటే వారికీ సలహాలు అవసరం అవుతాయా నానమ్మా?" అని అడిగాను.

"సలహాలు ఇచ్చేవాళ్లకు సలహాలు తీసుకునే అవసరం, అవకాశం ఎప్పటికీ రావు నాన్నా..." అన్నారు నానమ్మ.

"అయితే నానమ్మా! మీ డాడీ కూడా కమ్యూనిస్టులను సలహాలు అడిగేవారా? ఆయన కూడా ప్రధానిగా ఉన్నారు కదా..." అని అడిగాను.

"అవును అడిగేవారు. నేనూ అడుగుతుంటాను. నా తర్వాత మీ డాడీ. మీ డాడీ తర్వాత నువ్వు... ఎవరు ప్రధాని అయినా మనం తీసుకోవలసింది కమ్యూనిస్టుల సలహాసే..." అన్నారు నానమ్మ.

నానమ్మ అన్నది నిజమే. పీవీజీ, మన్మోహన్ జీ కూడా అప్పుడప్పుడూ కమ్యూనిస్టుల సలహాలు తీసుకునేవారని విన్నాను.

"ఏమిటి ఆలోచిస్తున్నారు రాహుల్‌జీ?" అన్నారు కామ్రేడ్ సలీమ్.

"మమతాజీ గురించే ఆలోచిస్తున్నాను సలీమ్‌జీ. ఆమె వెళ్లిపోతానంటే వెళ్లిపోనివ్వండి. నితీశ్‌జీ వెళ్లిపోతే కూటమి ఏమైనా కుప్పకూలిపోయిందా?" అన్నాను.

"మీ నానమ్మ అయితే ఇలా ఆలోచిం చరు..." అన్నారు హఠాత్తుగా కామ్రేడ్ సలీమ్ పక్కనే ఉన్న కామ్రేడ్ సుజన్!

నానమ్మ ఎంత గ్రేట్! నేటి కామ్రేడ్‌లను కూడా ఆవిడ ఆత్మ ప్రభావితం చేస్తోంది!

"మరి ఎలా ఆలోచిస్తారు నానమ్మ?" అని కామ్రేడ్ సుజన్‌ను అడిగాను.

"వెళ్లేవాళ్లను వెళ్లనివ్వరు. వెళ్లిపోతాం అనే వాళ్లనూ వెళ్లనివ్వరు" అన్నారాయన!

"మరి?!" అన్నాను.

"వాళ్లు వెళ్లేలోపు నానమ్మే వాళ్లను పంపించేస్తారు" అన్నారు!!

"ఈ మాట కూడా మీరు వినాలి రాహుల్‌జీ! పొత్తు వద్దనుకుని ఈరోజు వెళ్లిపోయిన వారే, రేపు మనకు నాలుగు సీట్లు ఎక్కువ రాగానే పొత్తు కోసం మళ్లీ మన దగ్గరికే వస్తారు..." అన్నారు కామ్రేడ్ సలీమ్!

నానమ్మ చెప్పింది రైటే. కమ్యూనిస్టులు అత్యుత్తమ సలహాదారులు.

అక్షౌహిణులు సిద్ధం!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



ఇసుకేస్తే రాలనట్టుగా, నేల ఈనినట్టుగా, ఆకాశానికి చిల్లులు పడి కుండపోతలు కురిసినట్టుగా జనం కనిపిస్తే... వారి సంఖ్యను లక్షల్లో చెబుతారు. అదే స్థాయిలో ఒక సైన్యం కని పిస్తే... పూర్వకాలంలోనైతే అక్షౌహిణుల్లో కొలిచేవారు. ఇదిగో ఇప్పుడు దెందులూరు వైసీపీ సభలో కనుచూపు మేర చీమల దండులా కనిపిస్తున్న వారంతా సైన్యమే! కార్యకర్తల సైన్యం! ఎంతమంది ఉంటారు? రెండు అక్షౌహిణులు? అంతకంటే ఎక్కువ? రథ గజ తురగ పదాతి విభాగాలు కలిసిన ఒక అక్షౌ హిణిలో సుమారు 2 లక్షల 20 వేలమంది ఉంటారు. ఇది మహా భారతం లెక్క. పోయిన వారం భీమిలిలో, ఇవ్వాళ దెందు లూరులో కార్యకర్తలు ఎందుకిలా పోటెత్తారు? ప్రతి పల్లె నుంచి పదుల సంఖ్యలో ఎందుకు కదిలారు? ప్రభంజనంలా ఎందు కిలా సాగుతున్నారు? వారికేం లాభం? ఏం ఒరిగింది వారికి?... ఎందుకంటే సమాజానికి ఏదో లాభం జరుగుతున్నది. ప్రతి కుటుంబానికీ సంక్షేమం అందుతున్నది. తాము అభిమానిస్తున్న నాయకుని సారథ్యంలోని ప్రభుత్వ పనితీరును వారు గమనిం చారు. ఈ స్వల్పకాలంలోనే రాష్ట్రంలో మానవాభివృద్ధి సూచి కలు చిగురించడం, మొగ్గ తొడగడం వారి అనుభవంలోకి వచ్చింది.

చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఆయన పార్టీ కార్యకర్తలు 'జన్మభూమి కమిటీ' పేరుతో జనాన్ని చెండుకు తిన్నారు. ప్రతి పనికీ రేటు కట్టి పిండుకున్నారు. ఇప్పుడా అవకాశం వైసీపీ కార్యకర్తలకు ఎంతమాత్రం లేదు. ప్రజాహిత కార్యక్రమాల్లో పార్టీ చొరబాట్లు లేవు. అర్హతే ప్రాతిపదికగా పారదర్శక పాలన ప్రతి గ్రామంలోనూ అందుబాటులోకి వచ్చింది. వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అభ్యుదయ మార్పులే అధికార పార్టీ కార్యకర్తలను ఉత్తేజితం చేస్తున్నాయి. అందు వల్లనే లక్షలాది మంది కార్యకర్తలు సొంత లాభం కోసం పాకులాడకుండా పార్టీ గెలుపు కోసం కెరటాలు కెరటాలుగా తరలివస్తున్నారు. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి 'సిద్ధం' సభల్లో కార్యకర్తలనుద్దేశించి ఒక మాట తప్పనిసరిగా చెబుతున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలందరి సమష్టి పార్టీ అని ఆయన చెబుతున్నారు. తనతో పాటు పార్టీ వారంతా ఇందులో భాగస్వాములేనని ప్రకటిం చారు. తొలి నుంచీ పరిశీలిస్తే ఆయన పార్టీని నడుపుతున్న తీరు కూడా ఇందుకు అనుగుణంగానే కనిపిస్తుంది. పార్టీని తన సొంత సంస్థగా, ప్రైవేట్ ఎంటర్‌ప్రైజ్‌గా భావించి ఉంటే తన కుటుంబసభ్యులకే అధికారిక పదవుల్లో కీలక బాధ్యతలు అప్పగించి ఉండేవారేమో! ఆయన ఆ పని చేయలేదు. విస్తృత ప్రజా పునాదితోనే జగన్ పార్టీని నిర్మిస్తున్నారు. అందువల్లనే బహుళ ప్రజానీకపు ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించే విధంగా పార్టీ ఆశయాలను, కర్తవ్యాలను రూపొందించు కున్నారు. ఇవాళ ప్రభుత్వ పాలనలోనూ ఆ ఆశయాలే మార్గదర్శ కాలుగా మారాయి.

కుటుంబానికి పెద్దపీట వేయకపోవడం వల్ల కొందరు నొచ్చుకొని ఉండవచ్చు. కొందరికి నచ్చకపోవచ్చు. ఆ పరి ణామం ఆయనకు కొంత అసౌకర్యాన్ని కలిగించవచ్చు. అయినా సరే తన ఆశయపథం నుంచి పక్కకు జరగలేదు. అదేవిధంగా తన పార్టీ కార్యకర్తల అక్రమార్జనకు అవకాశం కల్పించే అడ్డ దారులూ తొక్కలేదు. అధికారంలోకి వచ్చిన తర్వాత తాను ఆకాంక్షించిన లక్ష్యాల పట్ల జగన్‌మోహన్‌రెడ్డి ఎంత నిబద్ధతతో ఉంటారో రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అవగతమైంది. 'మీ ఇంట్లో మేలు జరిగితేనే నాకు ఓటు వేయండ'ని గతంలో ఏ నాయ కుడైనా అనగలిగాడా? అలా అనడానికి ఎంత నైతిక బలం ఉండాలి! లక్ష్యాల పట్ల తనకున్న నిబద్ధత వల్లనే ఆ నైతిక బలం ఆయనకు సమకూరింది.

వెనుకబాటుతనం కారణంగా సమాజంలోని దగాపడిన తమ్ముళ్లూ, చెల్లెమ్మలూ రాజ్యాంగబద్ధమైన అవకాశాలను అంది పుచ్చుకోలేకపోతున్నారనేది అందరికీ తెలిసిన విషయమే. ఎస్సీ, ఎస్టీలకు రాజకీయ రిజర్వేషన్లు ఉన్నందువల్ల ఎంతో కొంత ప్రాతినిధ్యం చట్టసభల్లో లభిస్తున్నది. సగం జనాభా ఉన్న బీసీలు మాత్రం ధనస్వామ్యంగా మారిన ఎన్నికల పోరాటంలో నెగ్గుకురాలేకపోతున్నారు. కంటితుడుపుగా ఒకటీ అరా సీట్ల

వెనుకబాటుతనం కారణంగా సమాజంలోని దగా పడిన తమ్ముళ్లూ, చెల్లెమ్మలూ రాజ్యాంగబద్ధమైన అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నారనేది అంద రికీ తెలిసిన విషయమే. ఎస్సీ, ఎస్టీలకు రాజకీయ రిజర్వేషన్లు ఉన్నందువల్ల ఎంతోకొంత ప్రాతినిధ్యం చట్టసభల్లో లభిస్తున్నది. సగం జనాభా ఉన్న బీసీలు మాత్రం ధనస్వామ్యంగా మారిన ఎన్నికల పోరాటంలో నెగ్గుకురాలేకపోతున్నారు. కంటితుడుపుగా ఒకటీ అరా సీట్ల కేటాయింపులకే గతంలో పార్టీలన్నీ పరిమిత మయ్యేవి. కార్మిక – కర్షక పార్టీలుగా తమను తాము చెప్పుకునే కమ్యూనిస్టుల కంటే, బీసీల నాయకత్వంలో ఉన్న ప్రాంతీయ పార్టీల కంటే మిన్నగా జగన్‌మోహన్‌రెడ్డి ఈ వర్గాలకు రాజకీయ అవకాశాలను కల్పిస్తున్నారు. లోక్‌సభ స్థానాలకు పార్టీ ప్రకటించిన 16 సీట్లలో తొమ్మిదింటిని బీసీలకు కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు స్థానాలు పోను మిగిలిన వాటిలో నికరంగా బీసీలకు సగం సీట్లు దక్కనున్నాయి. ఇలా జరుగుతుం దని ఎవరైనా ఊహించారా? ఛాన్సే లేదు! కానీ అది జగన్‌మోహన్‌రెడ్డి నిబద్ధత. ఊకదంపుడు ఉపన్యా సాల్లో కాకుండా అభ్యుదయాన్ని ఆచరణలో చూపించిన తొలి రాజకీయవేత్త జగన్‌మోహన్‌రెడ్డి.

'ఎమ్మెల్యే టిక్కెట్టిస్తాం... ఎన్ని కోట్లు ఖర్చు పెడతావ్, పార్టీకెంత చందా ఇస్తావ'ని ఒక పక్క తెలుగుదేశం నాయకులు అడుగుతున్న రోజులివి. ఉపాధి హామీ కూలీగా పనిచేసే ఒక సాధారణ వ్యక్తిని మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేయగల సాహసం ఒక్క జగన్‌కు తప్ప ఇంకెవరికి ఉంటుంది? పార్టీ కార్యకర్త కావడం, పార్టీ పట్ల విధేయత అతని అర్హతలు.

కేటాయింపులకే గతంలో పార్టీలన్నీ పరిమిత మయ్యేవి. కార్మిక – కర్షక పార్టీలుగా తమను తాము చెప్పుకునే కమ్యూనిస్టుల కంటే, బీసీల నాయకత్వంలో ఉన్న ప్రాంతీయ పార్టీల కంటే మిన్నగా జగన్‌మోహన్‌రెడ్డి ఈ వర్గాలకు రాజకీయ అవకాశాలను కల్పిస్తున్నారు. లోక్‌సభ స్థానాలకు పార్టీ ప్రకటిం చిన 16 సీట్లలో తొమ్మిదింటిని బీసీలకు కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు స్థానాలు పోను మిగిలిన వాటిలో నికరంగా బీసీలకు సగం సీట్లు దక్కనున్నాయి. ఇలా జరుగుతుందని ఎవరైనా ఊహించారా? ఛాన్సే లేదు! కానీ అది జగన్ మోహన్ రెడ్డి నిబద్ధత. ఊకదంపుడు ఉపన్యాసాల్లో కాకుండా అభ్యు దయాన్ని ఆచరణలో చూపించిన తొలి రాజకీయవేత్త జగన్ మోహన్‌రెడ్డి.

'ఎమ్మెల్యే టిక్కెట్టిస్తాం... ఎన్ని కోట్లు ఖర్చు పెడతావ్, పార్టీకెంత చందా ఇస్తావ'ని ఒక పక్క తెలుగుదేశం నాయకులు అడుగుతున్న రోజులివి. ఉపాధి హామీ కూలీగా పనిచేసే ఒక సాధారణ వ్యక్తిని మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేయగల సాహసం ఒక్క జగన్‌కు తప్ప ఇంకెవరికి ఉంటుంది? పార్టీ కార్యకర్త కావడం, పార్టీ పట్ల విధేయత అతని అర్హతలు. సూపర్ రిచ్ సామాజిక వర్గాలు పెద్ద సంఖ్యలో ఉండే ప్రాంతాలైన రాజమండ్రి, నర్సాపురం లోక్‌సభ స్థానాలను బీసీ సామాజిక వర్గమైన శెట్టి బలిజలకు కేటాయించవచ్చని ఎవరి ఊహకైనా ఎప్పుడైనా తట్టి వుంటుందా? ఏలూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి, నరసరావుపేట లోక్‌సభా స్థానం నుంచి యాదవ కులానికి చెందిన బీసీ అభ్యర్థులను నిలబెట్టే ఔదార్యం ఎవరైనా కనబరిచారా? విజయవాడ నగర శివార్లలో కమ్మ సామాజిక వర్గం బలంగా ఉండే పెనమలూరులో గౌడ అభ్యర్థిని, మైలవ రంలో యాదవ అభ్యర్థిని నిలబెట్టగలగడం ఒక్క జగన్‌కు మాత్రమే సాధ్యమైన విషయం.

రాజకీయ రంగంపై పెత్తందారీ వర్గ ఆధిపత్యాన్ని సవాల్ చేసే విధంగా పేద వర్గాలను సాయుధం చేస్తున్న జగన్‌మోహన్ రెడ్డి విధానాలు ఆ వర్గాలను ఉత్తేజితం చేస్తున్నాయి. కనుకనే ప్రతిఫలాపేక్ష లేకుండా పార్టీ గెలుపు కోసం పనిచేయడానికి వారు ముందుకొస్తున్నారు. శ్రీమంతుల పిల్లలతో సమానంగా నాణ్యమైన విద్యను, నాణ్యమైన వైద్యాన్ని పేదవర్గాలకు అందు బాటులోకి తేవడం రాష్ట్ర ప్రజలను అమితంగా ప్రభావితం చేసింది. వ్యవసాయం దండగనే నాయకుడికి చెంపపెట్టు మాదిరిగా ప్రస్తుత ప్రభుత్వ విధానాలున్నాయి. చిన్న, సన్నకారు రైతులను చేయిపట్టుకొని ముందుకు నడిపించే బాధ్యతను ఆర్బీకే సెంటర్లు చేపట్టాయి. ప్రభుత్వ చేయూత నందుకొని ఈ స్వల్పకాలంలోనే సుమారు రెండు లక్షల సూక్ష్మ పరిశ్రమలు ఏర్పడి 16 లక్షల మందికి ఉపాధినందించాయి.

ఏ ప్రమాణాల ప్రకారం చూసినా... పారిశ్రామిక వృద్ధిలో గానీ, మౌలికరంగ అభివృద్ధిలోగాని, మానవాభివృద్ధిలో గానీ, ప్రజల ఆస్తుల కల్పనలోగానీ, సంక్షేమ రంగంలో గానీ ఈ ఐదేళ్ల కాలంతో పోల్చదగిన మరో పదవీ కాలం ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాదు, దేశంలోనే లేదు. ఇది వాస్తవ పరిస్థితి. కానీ చంద్రబాబు – రామోజీ ముఠా ఈ వాస్తవాన్ని వక్రీకరించడానికీ, తలకిందులుగా చూపడా నికి విశ్వప్రయత్నాలు చేస్తున్నది. చేతిలో ఉన్న యెల్లో మీడియా సాయంతో ఉన్నది లేనట్టుగా, లేనిది ఉన్నట్టుగా చూపెట్టే పాతకాలపు కనికట్టు విద్యల్ని ప్రదర్శిస్తున్నది. యెల్లో మీడియా రాతలు, మాటలు ఉన్మాద స్థాయికి చేరుకున్నాయి. ఏరకంగానైనా జగన్ ప్రభుత్వాన్ని ఓడించడానికి పెత్తందారీ శక్తులు పడరాని పాట్లు పడుతున్నాయి. మరోపక్కన అవకాశవాద పొత్తుతో కుట్రలు పన్నుతున్నాయి. పవన్ కల్యాణ్ పార్టీ అనే తమ బినామీ పార్టీని ఇప్పటికే ముడివేసుకున్నారు. ఇద్దరూ కలిసి బీజేపీ కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్‌తో పరోక్ష పొత్తు కుదిరింది. వైసీపీ ఓట్లను ఎంతో కొంత చీల్చాలన్న ఏకైక టార్గెట్‌ను రాష్ట్ర కాంగ్రెస్‌కు చంద్రబాబు అప్పగించారు. బాబు టార్గెట్‌ను శిరసా వహిస్తూ పీసీసీ అధ్యక్ష బాధ్యతలను స్వీకరించిన షర్మిల తన క్యాంపెయిన్‌ను కూడా ప్రారంభించారు. జగన్ వ్యతిరేక ప్రచారాన్ని మరింత రక్తి కట్టించడం కోసం ఆమె తన కజిన్ సోదరి సునీత సహాయాన్ని కూడా తీసుకుంటున్నారు. చంద్రబాబు సహాయ సహకారాలు సరేసరి! రాష్ట్రంలో పెత్తందారీ శక్తుల ప్రతినిధులు జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి సన్నాహాలు పూర్తి చేస్తున్నారు.

ఏ ప్రమాణాల ప్రకారం చూసినా... పారిశ్రామిక వృద్ధిలో గానీ, మౌలికరంగ అభివృద్ధిలోగాని, మానవాభివృద్ధిలోగానీ, ప్రజల ఆస్తుల కల్పనలోగానీ, సంక్షేమ రంగంలోగానీ ఈ ఐదేళ్ల కాలంతో పోల్చదగిన మరో పదవీకాలం ఈ రాష్ట్రంలో కాదు, దేశంలోనే లేదు. ఇది వాస్తవ పరిస్థితి. కానీ చంద్రబాబు – రామోజీ ముఠా ఈ వాస్తవాన్ని వక్రీకరించడానికీ, తలకిందు లుగా చూపడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నది. చేతిలో ఉన్న యెల్లో మీడియా సాయంతో ఉన్నది లేనట్టుగా, లేనిది ఉన్న ట్టుగా చూపెట్టే పాతకాలపు కనికట్టు విద్యల్ని ప్రదర్శిస్తున్నది.

యెల్లో మీడియా రాతలు, మాటలు ఉన్మాద స్థాయికి చేరుకున్నాయి. ఏరకంగానైనా జగన్ ప్రభుత్వాన్ని ఓడించడానికి పెత్తందారీ శక్తులు పడరాని పాట్లు పడు తున్నాయి. మరోపక్కన అవకాశవాద పొత్తుతో కుట్రలు పన్ను తున్నాయి. పవన్ కల్యాణ్ పార్టీ అనే తమ బినామీ పార్టీని ఇప్పటికే ముడివేసుకున్నారు. ఇద్దరూ కలిసి బీజేపీ కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్‌తో పరోక్ష పొత్తు కుదిరింది. వైసీపీ ఓట్లను ఎంతోకొంత చీల్చాలన్న ఏకైక టార్గెట్‌ను రాష్ట్ర కాంగ్రె స్‌కు చంద్రబాబు అప్పగించారు. బాబు టార్గెట్‌ను శిరసా వహిస్తూ పీసీసీ అధ్యక్ష బాధ్యతలను స్వీకరించిన షర్మిల తన క్యాంపెయిన్‌ను కూడా ప్రారంభించారు. జగన్ వ్యతిరేక ప్రచారాన్ని మరింత రక్తి కట్టించడం కోసం ఆమె తన కజిన్ సోదరి సునీత సహాయాన్ని కూడా తీసుకుంటున్నారు. చంద్ర బాబు సహాయ సహకారాలు సరేసరి! రాష్ట్రంలో పెత్తందారీ శక్తుల ప్రతినిధులు జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి సన్నాహాలు పూర్తి చేస్తున్నారు.

పేదల ప్రభుత్వం తరఫున వైసీపీ కార్యకర్తలు ఉరిమే ఉత్సాహంతో ముందుకు కదులుతున్నారు. భీమిలిలో, దెందు లూరులో జరిగినవి కార్యకర్తల సభలు మాత్రమే. జనసభలు కావు. కార్యకర్తలే లక్షల సంఖ్యలో పాల్గొనడం చిన్న విషయం కాదు. 'జన్మభూమి కమిటీ'ల పేరుతో చంద్రబాబు మాదిరిగా జగన్ దోచిపెట్టలేదు కనుక ఈ ఎన్నికల్లో వైసీపీ కార్యకర్తలు పెద్దగా కష్టపడకపోవచ్చని కలలు కన్నవారి కడుపు మండేలా ఈ సభలు జరిగాయి. సభల్లో పాల్గొనడమే కాదు, యుద్ధానికి తాము సిద్ధమేనంటూ సమరనాదాలు కూడా కార్యకర్తలు చేశారు. 'ఈ పార్టీ నాదీ, నా కుటుంబానిదీ కాదు... ఇది మీది, కార్యకర్తలందరిదీ' అన్న జగన్ మాటను మంత్రంగా స్వీకరిం చారు.

'ఈ యుద్ధంలో అర్జునుడి పాత్ర నాది. సారథ్యం వహించే కృష్ణపరమాత్మలు మీరే'నని కార్యకర్తలను ఆయన ఉత్సాహ పరిచారు. 'పార్టీ మీదే, పదవులూ మీవే... ముందు ముందు మరిన్ని పదవులు పార్టీకి విశ్వాసపాత్రులైన కార్యకర్తలకే లభిస్తాయ'ని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ జన్మ భూమి కమిటీల మాదిరిగా ఆదాయం కోసం పనిచేసే కార్య కర్తలం కాదనీ, ఆశయం కోసం పనిచేసేవారమని ఇప్పటికే రుజువు చేసుకున్న వైసీపీ కేడర్ నాయకుని భరోసాతో మరింత స్ఫూర్తిని పొందింది. ప్రాంతాల వారీగా పెత్తందార్లపై ఎన్నికల యుద్ధానికి వైసీపీ అక్షౌహిణులు సిద్ధమవుతున్నాయి. ఈ కార్య కర్తల సమరశీలత లోపించడం ప్రతిపక్ష శిబిరానికి అతిపెద్ద మైనస్ పాయింట్. మీడియా మాయాజాలంతో, కుట్రలతో ఈ మైనస్‌ను ప్లస్‌గా మార్చుకోవడం సాధ్యమయ్యే పని కాదు.

vardhelli1959@gmail.com

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ-మెయిల్: editpage@sakshi.com

పీడితుల కోసమే జీవితం అంకితం

సందర్భం



ఎం.డి. మునీర్

తెలుగు నేలపై జన్మించి ప్రజలకొరకు జీవితాన్ని అర్పించిన అరుదైన కమ్యూ నిస్ట్ నేత కామ్రేడ్ మఖ్దూమ్. సింగ రేణిలో ఆయన చాలా కాలం ఏఐటీ యూసీ బాధ్యుడు. అయన కుమా రుడు కూడా ఉద్యోగం చేసేవాడు. సింగరేణితో అయన అనుబంధం విడ దీయరానిది. బొగ్గు బావుల్లో దిగి కార్మి కుల సమస్యలను అయన తెలుసుకునే వారు. ఆయన కవితలు ఇక్కడ ఇప్పటికీ పలు కార్యక్రమాల్లో వినిపిస్తుంటాయి. ప్రముఖ కార్మిక నాయకుడు, ఉర్దూ కవి, హైదరాబాదు సంస్థానంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకడైన ఆయన మెదక్ జిల్లా ఆందోల్‌లో 1908, ఫిబ్రవరి 4 న జన్మించాడు. మఖ్దూమ్ పూర్తిపేరు అబూ సయీద్ మహ్మద్ మఖ్దూమ్ మొహియుద్దీన్ ఖాద్రి. వీరి పూర్వీకులు ఉత్తర ప్రదేశ్ నుండి తెలంగాణకు వచ్చి స్థిరపడ్డారు.

తండ్రి గౌస్ మొహియుద్దీన్ నిజాం ప్రభుత్వంలో సూపరింటెండెంటుగా పనిచేసేవాడు. మఖ్దూమ్ చిన్నతనం లోనే (నాలుగేళ్ళయినా రాకముందే) తండ్రి చనిపోయాడు. తల్లి మరో పెళ్ళి చేసుకోవడంతో ఆయన తన బాబాయి బషీరుద్దీన్ వద్ద పెరిగాడు. 1929లో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో చేరాడు. బతకడానికి పెయింటింగ్స్, సినిమా తారల ఫొటోలు అమ్మాడు. ట్యూషన్లు చెప్పాడు, పత్రికల్లో పనిచేశాడు. ఆయన రాసిన 'గోథే ప్రేమ లేఖల'ను 'మక్తబా' అనే స్థానిక ఉర్దూ పత్రిక అచ్చేసింది.

మఖ్దూమ్ కవిగా, నాటక రచయితగా, నటుడిగా ప్రసిద్ధుడయ్యాడు. 1934లో బెర్నార్డ్ షా నాటకానికి 'హోష్ కె నా ఖూన్' అనే ఉర్దూ అనుసరణ రాసి హైద్రాబాద్‌లో రవీం ద్రనాథ్ ఠాగూర్ సమక్షంలో ప్రదర్శించాడు. గురుదేవులు ఆ నాటకం చూసి ఆనందం పట్టలేక, నాటక ప్రదర్శన అయి పోగానే స్టేజిపైకి వెళ్ళి మఖ్దూమ్‌ని అభినందించి, తన శాంతినికేతన్‌కు వచ్చి చదువుకోవాల్సిందిగా ఆహ్వానించాడు. హైకోర్టు పక్కన గల సిటీ కాలేజీలో అధ్యాపకుడిగా ఉద్యోగం దొరికింది. కమ్యూనిస్టు రహస్య పత్రిక 'నేషనల్ ఫ్రంట్' సంపాదించి చదివేవాడు.

నాగపూర్ కామ్రేడ్ల సహాయంతో 1930–40లలో హైదరాబాదులో 'స్టూడెంట్స్ యూనియన్' ప్రారంభించాడు. 1940లో తన సహచరులతో కలిసి కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. చంద్ర రాజేశ్వరరావు, గులామ్ హైదర్, రాజ బహ దూర్ గౌర్, హమీదలీ ఖాద్రీ లాంటి నాయకులతో కలిసి



మఖ్దూమ్ మొహియుద్దీన్

పనిచేస్తుండేవాడు. 'రైతుకు రొట్టె నివ్వని పొలమెందుకు, కాల్చేయండి ప్రతి గోధుమ కంకిని!' అనే ఇక్బాల్ కవితను నినదించేవాడు. అక్తర్ హుస్సేన్ రాయ్‌పురి, సిబ్తె హసన్‌లతో కలిసి హైద్రాబాదులో 'అభ్యుదయ రచయితల సంఘం' స్థాపించాడు.

చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ, బట్టల గిర్నీ, ఆల్విన్, షాబాద్ సిమెంట్ వంటి అనేక కంపెనీల్లోని కార్మిక సంఘాలకు మఖ్దూమ్ అధ్యక్షుడయ్యాడు. అహోరాత్రులూ వారి సంక్షేమం కోసం కృషి చేశాడు. స్టేట్ అసెంబ్లీలో మాట్లాడినా, బయట కార్మిక సంఘాలలో మాట్లాడినా ఆయన వాగ్ధాటికి ఎదురుం డేది కాదు. నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957లో మెదక్ నుండి పార్లమెం ట్‌కు పోటీ చేసి ఓడిపోయాడు. శాసనమండలికి ఎన్నికై 1969లో కన్నుమూసే దాకా కమ్యూనిస్టు నేతగా ఆ పదవిలో కొనసాగాడు.

మఖ్దూమ్ బాల్యమంతా మతవిశ్వాసాలకు అనుగుణం గానూ, కష్టాల కడలిగానూ సాగింది. మజీద్‌ను శుభ్రం చేయడం, నీళ్ళు పట్టడం, క్రమం తప్పకుండా ఐదుసార్లు నమాజు చేయడం ఆయన దినచర్యల్లో భాగాలయ్యాయి. మఖ్దూమ్ ప్రతీ ఉదయం ఒక్క పైసాతో తందూరీ రొట్టె తిని సాయంత్రం వరకు గడిపేవాడు. అయన మతాన్నీ, మత విశ్వాసాలనూ గౌరవించాడు. మత దురహంకారాన్ని నిరసిం చాడు. తన చిన్ననాటి కష్టాలను గుర్తుంచుకొని ఆ బాధలు మరెవరికీ రాకూడదనీ, శ్రమజీవుల రాజ్యంతోనే అది సఫలమౌతుందనీ భావించాడు. అందరూ కలిసి భోజనం చేసే 'దస్తర్‌ఖాన్'ల గురించి కల గన్నాడు. హైదరాబాదు రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ శాఖకు తొలి కార్యదర్శి ఆయన. నిజామ్ పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రపంచ ప్రసిద్ధ తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య పాత్రధారి. సాయుధ పోరా టానికి ముందు కారాగార శిక్షలు, పోరాటం తర్వాత అజ్ఞాత వాసం అనుభవించాడు.

1969 ఆగస్టు 25వ తేదీన గుండెపోటుతో ఢిల్లీలో తుది శ్వాస విడిచాడు. హైదరాబాదు లోని సి.పి.ఐ. తెలంగాణ రాష్ట్ర కార్యాలయానికి 'మఖ్దూమ్ భవన్' అంటూ ఆయన పేరే పెట్టారు. సింగరేణిలో ఏఐటీయూసీ అనుబంధంగా యూని యన్ నిర్మించడంలో మఖ్దూమ్ కీలకంగా వ్యవహరించాడు. మరో యోధుడు దేవూరి శేషగిరి, రాజ్ బహద్దూర్ గౌర్ తదితరులతో కలిసి 'ఎర్రజెండా యూనియన్' నిర్మించాడు. మఖ్దూమ్ సేవలు చిరస్మరణీయం.

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్ | 99518 65223

(నేడు మఖ్దూమ్ జయంతి)

అసలైన ఆస్తిపాస్తులు

జ్యోతిర్మయం

ఆస్తిపాస్తులు అనగానే మనకు మామూలుగా ధన కనక వస్తు వాహ నాలూ, ఇళ్ళూ వాకిళ్లూ, పొలాలూ పుట్రలూ స్ఫురిస్తాయి. కానీ ఆస్తులన్నీ రూపాయలలో విలువకట్టడానికి వీలైన స్థిర చరాస్తుల రూపంలోనే ఉండవు. ఉదాహరణకు, తల్లితండ్రుల పట్ల ప్రేమాదరాలూ, కృతజ్ఞతా చూపిస్తూ, తల్లితండ్రుల సేవ ఒక ముఖ్య కర్తవ్యంగా భావించే సత్సం తానం ఎంత గొప్ప ఆస్తి! అలాంటి సంతానం ఉన్న భాగ్యశాలురకు ఇతర ఆస్తులు వేటితోనూ పని ఉండదు. అలాగే, ఏ ప్రతిఫలమూ ఆశించ కుండా, బిడ్డ కోసం తమ సర్వస్వమూ అర్పించేందుకు సర్వదా సిద్ధంగా ఉండే మమతామూర్తులైన తల్లితం డ్రులు, బిడ్డలకు దొడ్డ ఆస్తి. అనుకూలంగా ఉండే భర్త (భార్య) నిస్సారమైన జీవితంలో సారం నింపి, జీవి తాన్ని జీవించదగ్గ అనుభవంగా మలచిపెట్టే అమూల్య మైన ఆస్తి.

ఆరోగ్యం మహాభాగ్యం. ఆరోగ్యమనే ఆస్తి లేకపోతే, ఇతర ఆస్తులు అన్నీ కలిసి కూడా సంతోషాన్ని సమకూర్చలేవు. అలాగే, విద్య 'నిగూఢ గుప్తమగు విత్తము' అన్నారు. అది కూడా ఉపయోగకరమైన ఆస్తే కదా? ఆ మాట కొస్తే జన్మ సిద్ధమైన మేధాశక్తి ఆస్తి. సౌందర్యం ఆస్తి. ధైర్యం, దయ, దాతృత్వం, శరీర దారుఢ్యం, ప్రతిభా విశేషాలూ, నైపుణ్యాలూ ఇవన్నీ మనిషికి ఆస్తులే అవుతాయి. సహనమూ, శాంతమూ, ప్రియ భాషిత్వమూ, సౌమ్యతా, నిరాడంబరతా లాంటి సద్గుణ సంపత్తి ఎంత విలువైన ఆస్తులో లెక్క గట్టాలంటే... ఇవి లేని వాళ్ళు ఎన్ని ఇతర ఆస్తు లున్నా, జీవితంలో తరచుగా అనుభవించే ఘర్షణలూ, యాతనలూ, కడుపు మంటలూ గమనించాలి. కేవలం స్థిర చరాస్తుల మీదే కాదు, సద్గుణ సంపద అనే ఆస్తి మీద కూడా దృష్టి పెట్టి, ఆ సంపద కూడా పెంపు చేసుకొమ్మని పెద్దలు పదే పదే చెప్పేది ఇందుకే!

పైన ప్రస్తావించిన అన్ని రకాల ఆస్తులూ ఎవరికీ ఉండవు. అలాగే, ఏవో కొన్ని ఆస్తులన్నా లేనివాళ్లు కూడా ఎవరూ ఉండరు. ఇదొక సృష్టి వైచిత్రి. లేని ఆస్తుల గురించి ఎప్పుడూ బెంగపడే బదులు, అప్పు డప్పుడూ ఉన్న ఆస్తులను గుర్తించుకొని, కృతజ్ఞత ప్రకటించుకోగలిగితే మనసు చల్లగా ఉంటుంది. ఆ ప్రయత్నం చేయకపోతే, ఆస్తి ఎలా ఉన్నా, ఆనందం మాత్రం 'నాస్తి' అయ్యే ప్రమాదం ఉంది.

– ఎం. మారుతిశాస్త్రి

క్లుప్తంగా...

సినిమా చూపిస్తూ శస్త్రచికిత్స

- గుంటూరు జీజీహెచ్‌లో అరుదైన ఆపరేషన్
- రోగి మెలకువగా ఉండగానే విజయవంతంగా పూర్తి చేసిన వైద్యులు



గుంటూరు (మెడికల్): గుంటూరు ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి (జీజీహెచ్) న్యూరో సర్జరీ వైద్యులు అత్యంత అరుదైన శస్త్రచికిత్స చేసి రికార్డు సృష్టించారు. బ్రెయిన్ సంబంధిత సమస్యతో బాధపడుతున్న వ్యక్తికి మహేష్‌బాబు నటించిన 'పోకిరి' సినిమా చూపిస్తూ.. రోగి మెలకువగా ఉండగానే బ్రెయిన్ సర్జరీని విజయవంతంగా పూర్తి చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ ఏకుల కిరణ్‌కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం.. పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం ఇలపర్రు గ్రామానికి చెందిన 48 ఏళ్ల కోటి పండు అనే వ్యక్తి జనవరి 2న అపస్మారక స్థితిలో గుంటూరు జీజీహెచ్‌లో చేరారు. కుడికాలు, కుడిచెయ్యి బలహీనపడటంతో న్యూరో విభాగం వైద్యులు పరీక్షలు చేసి మెదడులో ఎడమవైపు కుడి కాలు, కుడి చెయ్యి పనిచేసే నోటారకార్టెక్స్ భాగంలో కణితి ఉన్నట్టు గుర్తించారు. ఆపరేషన్ చేసి ట్యూమర్ తొలగించే ప్రక్రియలో కుడికాలు, కుడిచెయ్యి చచ్చుపడిపోయే అవకాశం ఉందని భావించి రోగి మెలకువగా ఉండగానే ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. ఆపరేషన్‌కు రోగి సహకరించడంతో అతడి అభిమాన హీరో మహేష్‌బాబు నటించిన పోకిరి సినిమాను ల్యాప్‌టాప్‌లో చూపిస్తూ జనవరి 25న అవేక్ బ్రెయిన్ సర్జరీ చేసి కణితి తొలగించినట్టు వివరించారు. ఆపరేషన్ చేసిన తరువాత రోగికి ఎలాంటి ఇబ్బంది లేకపోవడంతో శనివారం డిశ్చార్జి చేశామన్నారు.

'బీఎన్‌ఆర్' షోరూమ్‌లో వార్షికోత్సవ ఆఫర్లు

లబ్బీపేట (విజయవాడతూర్పు): విజయవాడ గాంధీరోడ్డులోని బీఎన్‌ఆర్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పలు ఆఫర్లు ఇస్తున్నట్లు షోరూమ్ మేనేజింగ్ డైరెక్టర్ బి.రోహిత్‌రెడ్డి, చైర్మన్ బి.నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1న ప్రారంభమైన ఆఫర్లు 18వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. బంగారు ఆభరణాలపై తరుగు, వీఎ స్టోన్ ఛార్జెస్‌పై 50 శాతం రాయితీ, డైమండ్ ఆభరణాల మేకింగ్ చార్జీలపై 50 శాతం తగ్గింపు ఉన్నట్లు వారు తెలిపారు.

చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మరు

- మాజీ ఎంపీ ఉండవల్లి



సాక్షి, రాజమహేంద్రవరం: తాము అధికారంలోకి వస్తే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కంటే ఎక్కువ డబ్బులు ఇస్తానంటున్న టీడీపీ అధినేత చంద్రబాబు హామీలను రాష్ట్ర ప్రజలు నమ్మడం లేదని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణకుమార్ అన్నారు. ఉచితాలతో రాష్ట్రం దివాలా తీస్తోందని ప్రకటించిన చంద్రబాబే అంతకంటే ఎక్కువ డబ్బులు పంచుతానని చెప్పడం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని విమర్శించారు. రాజమహేంద్రవరంలోని ధర్మంచర బుక్ హౌస్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణ ప్రాంతంలో చదువుకున్న వాళ్లు సీఎం జగన్‌కు కొంత వ్యతిరేకంగా ఉన్న మాట వాస్తవమేనని, అయితే వైఎస్సార్ సీపీ లెక్కలు మాత్రం వేరుగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర జనాభాలో 40 శాతానికి పైగా ప్రజలు సంక్షేమ పథకాలతో లబ్ధి పొందారని, వాళ్లందరూ ఈసారి ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకే పట్టం కడతారన్న నమ్మకం ఆ పార్టీకి ఉందన్నారు. సంక్షేమ పథకాలకు ఇంత పెద్దమొత్తంలో నగదు బదిలీ చేసిన చరిత్ర ఇప్పటి వరకూ ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. జగన్ కాకుండా చంద్రబాబు అధికారంలోకి వస్తే ఈ పథకాలన్నీ రద్దవుతాయని, తాము నష్టపోతామనే అవగాహన ప్రజలకు ఉందని అన్నారు. అందుకే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎవరిని గెలిపించుకోవాలో ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారని చెప్పారు. 175 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నది వైఎస్సార్ సీపీ అభ్యర్థులు కారని, జగనే స్వయంగా చేస్తున్నట్లు భావించి ఓట్లు అభ్యర్థిస్తున్నారని చెప్పారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో జగన్‌కు ఉన్న ధైర్యం ఏమిటో తనకు అర్థం కావడం లేదని చెప్పారు. అబద్ధాలను నిజాలుగా ప్రచారం చేయడంలో బీజేపీ ప్రభుత్వం మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

ఎయిర్ క్రాఫ్ట్‌లో మంటలంటుకొని ఆఫీసర్ మృతి

అల్వాల్(హైదరాబాద్): హకీంపేట ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో ఎయిర్‌క్రాఫ్ట్‌కు రిపేర్ చేస్తుండగా మంటలు అంటుకొని ఆఫీసర్ మృతిచెందిన ఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌కు చెందిన ఆఫీసర్ హర్‌వీర్ చౌదరి(సీపీఎల్ ర్యాంక్) స్టేషన్‌లో మధ్యాహ్నం యూ–736 కిరణ్ ఎయిర్‌క్రాఫ్ట్‌కు రిపేర్ చేస్తుండగా ఒక్కసారిగా దానికి మంటలు అంటుకున్నాయి. ప్రమాదంలో హర్‌వీర్ చౌదరి తలకు తీవ్రగాయాలై మృతి చెందాడు. ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు ప్రారంభం

తొలి రోజు 25 మంది స్వామీజీల అనుగ్రహ భాషణం

తిరుమల: తిరుమల ఆస్థాన మండపంలో శనివారం శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఫిబ్రవరి 5 వరకు ఈ సదస్సు జరుగనుంది. తొలి రోజు సదస్సులో 25 మంది పీఠాధిపతులు, మఠాధిపతులు, స్వామీజీలు పాల్గొన్నారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రారంభోపన్యాసం చేయగా..ఈవో ఏవీ ధర్మారెడ్డి కార్యక్రమ సందర్భ పరిచయం చేశారు. టీటీడీ ధార్మిక కార్యక్రమాలపై ఎస్వీబీసీ రూపొందించిన 40 నిమిషాల ఆడియో విజువల్‌ను ప్రదర్శించారు. తిరుమల పెద్దజీయర్ స్వామి, తిరుమల చిన్నజీయర్ స్వామి, విద్యాశ్రీషతీర్థ (బెంగళూరు), సిద్ధేశ్వరానంద భారతి (కుర్తాళం), మాతృశ్రీ రమ్యానంద (తిరుపతి), సంపత్ కుమార రామానుజ జీయర్ స్వామి (విజయవాడ), రామచంద్ర రామానుజ జీయర్ స్వామి (భీమవరం), స్వస్వరూపానందగిరి స్వామి (శ్రీనివాస మంగాపురం), పరిపూర్ణానందగిరి స్వామి(ఏర్పేడు), విద్యాప్రసన్న తీర్థ (కర్ణాటక), విరజానంద స్వామి (కడప), విశ్వయోగి విశ్వంజి (గుంటూరు), సచ్చిదానంద సరస్వతి (తుని), హరితీర్థ స్వామీజీ (నెల్లూరు), ప్రకాశానంద సరస్వతి (విజయవాడ), మాతా శివానంద సరస్వతి, మాతా సుశ్రుశానంద (తేనెపల్లి), శివ దర్శనం మాతాజీ (ప్రొద్దుటూరు), స్థిత ప్రజ్ఞానంద సరస్వతి స్వామి (ఉత్తరకాశీ), సత్యానంద భారతి (విజయవాడ), శ్రీ శివ స్వామి (గుంటూరు), దేవనాథ రామానుజ జీయర్ స్వామి (హైదరాబాద్), విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి అనుగ్రహణ భాషణం చేశారు.



ప్రసంగిస్తున్న టీటీడీ చైర్మన్ కరుణాకరరెడ్డి



తిరుమల ఆస్థాన మండపంలో ధార్మిక సదస్సుకు హాజరైన మఠాధిపతులు, పీఠాధిపతులు

మరింత గొప్పగా ధర్మ ప్రచారం: భూమన

మఠాధిపతులు, పీఠాధిపతుల సలహాలు, సూచనలతో సనాతన హిందూ ధర్మప్రచారాన్ని మరింత గొప్పగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ధార్మిక సదస్సు నిర్వహిస్తున్నట్లు భూమన తెలిపారు. హిందూ ధర్మాన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేయడంలో భాగంగా పీఠాధిపతులు, స్వామీజీలు, భావసారూప్యం గల ఇతర హిందూ మత సంస్థల నిర్వాహకుల నుంచి సూచనలు, సలహాలను స్వీకరిస్తామన్నారు. స్వామీజీల సూచనలతోనే ఎస్వీబీసీ ఛానల్ ఏర్పాటు చేసి ధర్మ ప్రచారానికి కొత్త అధ్యాయం ప్రారంభించామని చెప్పారు. సనాతన హిందూ ధర్మ ప్రచారాన్ని చిత్త శుద్ధితో ప్రజలకు చేరువ చేస్తోన్న టీటీడీపై అవాస్తవ విమర్శల దాడి జరుగుతోందన్నారు. తమ వైపు నుంచి ఏవైనా పొరబాట్లు జరిగి ఉంటే సూచనలు, సలహాలు ఇస్తే వాటిని సవరించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

వలంటీర్ మానవత్వం..

- నిండు గర్భిణి అయినా 204 కి.మీ. ప్రయాణించి మానసిక వికలాంగుడికి పింఛన్ అందజేత
- ఆ మర్నాడే ప్రసవం



భర్తతో కలిసి మానసిక వికలాంగుడు ప్రసన్నకు పింఛన్ అందజేస్తున్న వలంటీరు జయంతి

రొంపిచర్ల: ప్రతి లబ్ధిదారుని ఇంటికి సంక్షేమ పథకాలు అందాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాన్ని నిండు గర్భిణితో ఉన్న మహిళా వలంటీరు నెరవేర్చింది. నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల క్లస్టర్‌లో మేకతోటి జయంతి వలంటీర్‌గా పనిచేస్తుంది. రెండేళ్ల కిందట మగ బిడ్డకు జన్మనిచ్చిన జయంతి.. మరోసారి గర్భం దాల్చి నవమాసాలతో మరో బిడ్డకు జన్మనిచ్చేందుకు నేడో రేపో అనే దశలో ఉంది. తన పరిధిలో నివాసం ఉండే మానసిక వికలాంగుడు సోర ప్రసన్న గత రెండు నెలలుగా తెనాలి సమీపంలోని ఎరుకలపూడిలోని ఆయుర్వేద వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. గత నెలలో అతను ఫింఛన్ తీసుకోలేదు. ఈ నెల కూడా తీసుకోకుంటే, తనకు సీజేరియన్ ద్వారా ప్రసవం జరిగితే వచ్చే నెల కూడా అతనికి అందజేయగలనో లేదోనసే సంచయం ఆమెను వెంటాడింది. వరుసగా మూడు నెలలపాటు పింఛన్ తీసుకోకుంటే లబ్ధిదారునికి పింఛన్ ఫ్రీజ్ అయ్యే అవకాశం ఉంది. తొమ్మిదో నెల గర్భిణి అయిన జయంతి.. ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయలేదు. ఒకటో తేదీనే వెంటనే తన కుటుంబ సభ్యులను ఒప్పించి భర్త సాగర్ సాయంతో బైక్‌పై రొంపిచర్ల నుంచి ఎరుకలపాలెం వెళ్లింది. అక్కడ జయంతిని చూడగానే.. అక్కా.. అక్కా అంటూ ప్రసన్న వడివడిగా పైకి లేచాడు. వేలిముద్ర వేసి రూ.3,000 తీసుకుని ఆనందంతో మా వలంటీర్ అక్క చాలా మంచిది.. అంటూ లోపలికి వెళ్లాడు. అప్పటి వరకు 102 కిలోమీటర్ల దూరం బైక్‌పై వస్తుంటే.. పొత్తి కడుపులో అప్పుడప్పుడూ పుట్టిన నొప్పి సోరన్న చిరునవ్వును చూడగానే మాయమైంది. అదే వాహనంపై తిరిగి 102 కిలోమీటర్ల ప్రయాణించి వచ్చింది. మరుసటి రోజు(ఫిబ్రవరి 2న) గుంటూరులోని ప్రైవేటు ఆస్పత్రిలో చేరి సీజేరియన్ ఆపరేషన్ ద్వారా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది.



పింఛన్ పంపిణీ చేసిన మరుసటి రోజే ప్రసవం కోసం ఆస్పత్రిలో చేరిన వలంటీర్ జయంతి

బాబు చేతిలో కీలుబొమ్మ షర్మిల

1,224వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు



తాడికొండ: బాబు చేతిలో కీలుబొమ్మలా మారిన ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలతో సహా కాంగ్రెస్‌పార్టీ నేతలంతా మూడు రాజధానులకు వ్యతిరేకంగా మాట్లాడడమే పనిగా పెట్టుకున్నారని బహుజన పరిరక్షణ సమితి నాయకులు ధ్వజమెత్తారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారం నాటికి 1,224వ రోజుకు చేరాయి. ఢిల్లీనుంచి గల్లీ దాక షర్మిల పదేపదే బహుజనుల హక్కులకు భంగం కలిగించేలా చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. అమరావతి పేరుతో 29 గ్రామాల్లో జరిగిన అవినీతిపై కాంగ్రెస్‌తో సహా బాబుకు వత్తాసు పలుకుతున్న పార్టీలు చర్చించేందుకు సిద్ధమా అని సవాల్ విసిరారు. రాజకీయాల్లో పవన్‌కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, ఇతర ప్యాకేజీ పార్టీలన్నీ బాబు ఇచ్చే తాయిలాల కోసం పరుగులు పెడుతుండడం సిగ్గుచేటన్నారు. మరిది విజయం కోసం జెండా అజెండా లేకుండా వత్తాసు పలుకుతున్న ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరికి ఏపీలో ఓట్లు అడిగే హక్కు లేదని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే ఏపీలో మూడు రాజధానుల ద్వారా అన్ని ప్రాంతాల సమానాభివృద్ధి, కులమతాలకతీతంగా అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. కులోన్మాదులకు వత్తాసు పలుకుతూ లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లు ప్రచారం చేస్తున్న ఎల్లో మీడియా, ఇతర పార్టీలను బంగాళాఖాతంలో కలపడం ఖాయమన్నారు. నాయకులు మాదిగాని గురునాథం, పులిదాసు, ఈపూరి ఆదాం, నూతక్కి జోషి పాల్గొన్నారు.

పచ్చ మీడియా 'పిచ్చి' కూతలు

మానసిక వ్యాధితో బాధపడుతున్న కానిస్టేబుల్ మాటలు వైరల్ చేస్తూ దుష్ప్రచారం

ఇప్పటికే ఆ కానిస్టేబుల్‌పై రెండు కేసులు, మూడు సస్పెన్షన్‌లు

తన కుమారుడి మానసిక స్థితి సరిగాలేదంటూ తండ్రి వివరణ

సాక్షి, నంద్యాల: మానసిక స్థితి సరిగా లేని వారి మాటలను పచ్చ మీడియా వక్రీకరిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విషం చిమ్ముతోంది. నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా ఉన్న మోహన్ కుమార్ గత ఎనిమిదేళ్లుగా మానసిక వైకల్యంతో బాధపడుతున్నాడు. 2011 బ్యాచ్‌కి చెందిన మోహన్ 2015లో మొదటిసారి సస్పెండయ్యారు. కర్నూలులో బందోబస్తు విధుల్లో ఉన్న సమయంలో గన్ మిస్‌ఫైర్ చేయడంతో అతన్ని సస్పెండ్ చేశారు. అప్పటి నుంచి మానసిక స్థితి సరిగా లేకపోవడంతో మోహన్ తండ్రి రాజశేఖర్ ఫిర్యాదు మేరకు 2020లో మెంటల్ హెల్త్ యాక్ట్ మేరకు కేసు నమోదు చేసి వైజాగ్ మానసిక వైద్యశాలలో చికిత్స కోసం పంపించారు. తర్వాత 2021లోనూ అదే యాక్ట్ మీద ఫిర్యాదు నమోదు చేసి మళ్లీ కొద్దీ రోజులు చికిత్సకు తరలించారు. ఆ తరువాత పై అధికారులకు సమాచారం ఇవ్వకుండా సెలవుపై వెళ్లడంతో సస్పెండ్ చేశారు. ప్రస్తుతం అతను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ విధులకు హాజరవుతున్నాడు. వారం రోజులుగా మందులు వాడకపోవడంతో పిచ్చిగా మాట్లాడుతున్నాడని, తనలో తాను మాట్లాడుకుంటున్నట్లు తెలుస్తోంది. అలాంటి వ్యక్తి మాట్లాడిన మాటలను పచ్చ మీడియా ప్రచారం కోసం వాడుకోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మానసిక స్థితి సరిగా లేదని మోహన్ తండ్రి రాజశేఖర్ మీడియాతో చెప్పినప్పటికీ అతని మాటలకు వక్ర భాష్యం జోడించి ముఖ్యమంత్రిపై వ్యతిరేక వ్యాఖ్యలంటూ ప్రచారం చేస్తున్నారు.

చికిత్స కోసం పంపించాం

మోహన్ రావు వీడియోపై జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ.. కానిస్టేబుల్ మానసిక స్థితి సరిగ్గా లేదని చెప్పారు. గత వారం రోజులుగా అతను వింతగా ప్రవర్తిస్తున్నాడన్నారు. ప్రస్తుతానికి మోహన్‌కు చికిత్స చేయించాలని అతని తండ్రి రాజశేఖర్‌కు సూచించామన్నారు. ఆ తరువాత మోహన్ వాఖ్యలపై విచారణ చేస్తామన్నారు.

చలిగాలుల జాడలేదు

- ఈ సీజన్‌లో కానరాని అతి శీతల గాలులు
- ఉత్తర, వాయవ్య గాలులకు తూర్పు, ఈశాన్య గాలుల బ్రేక్
- అందుకే చలి తీవ్రత లేదంటున్న నిపుణులు
- ఏటా విశాఖ ఏజెన్సీలో సున్నా డిగ్రీలకు పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- ఈ ఏడాది అక్కడ 6 డిగ్రీలకే పరిమితం
- త్వరలో నిష్క్రమించనున్న చలి

సాక్షి, విశాఖపట్నం: డిసెంబర్, జనవరి నెలల్లో ఎముకలు కొరికేస్తున్నట్టుగా చలి తీవ్రత ఉంటుంది. కానీ.. ఈ ఏడాది అలాంటి పరిస్థితి కనిపించలేదు. ఈ శీతాకాలం సాదాసీదాగానే ప్రభావం చూపించిది తప్ప జనాన్ని గజగజలాడించ లేదు. వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలతో తీవ్ర వడగాడ్పులు (సివియర్ హీట్ వేవ్స్) వీస్తుంటాయి. అదే శీతాకాలంలో కొన్ని రోజులు అతి శీతల గాలులు (సివియర్ కోల్డ్ వేవ్స్) వీచి గడ్డ కట్టించే చలికి కారణమవుతాయి. అలాంటి రోజుల్లో కనిష్ఠ (రాత్రి) ఉష్ణోగ్రతలు పది డిగ్రీలకంటే తక్కువగా నమోదవుతాయి. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఏజెన్సీ ప్రాంతాల్లో ఎక్కువ కనిపిస్తుంది. విశాఖ ఏజెన్సీ (అల్లూరి సీతారామరాజు జిల్లా)లోని లంబసింగి, చింతపల్లి, అరకు, పాడేరు వంటిచోట్ల రాత్రి ఉష్ణోగ్రతలు మరింతగా క్షీణిస్తాయి. అక్కడ కనిష్ఠ ఉష్ణోగ్రతలు 5–6 డిగ్రీలకు దిగజారిపోతాయి. లంబసింగిలో అయితే ఏటా జనవరిలో ఏకంగా ఉష్ణోగ్రత జీరో డిగ్రీలకు పడిపోతుంది. కానీ.. ఈ శీతాకాలం సీజన్ అందుకు భిన్నంగా సాగింది. ఈ సీజన్‌లో ఏజెన్సీ ప్రాంతాల్లో ఎక్కువ రోజులు 8–15 డిగ్రీల మధ్యే కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6 డిగ్రీలకంటే (చింతపల్లి, లంబసింగిల్లో) తక్కువగా రాష్ట్రంలో ఎక్కడా నమోదు కాలేదు. మన్యం సహా రాష్ట్రంలో ఒక్క రోజూ అతి శీతల గాలులు (కోల్డ్ వేవ్స్) వీయలేదు. శీతల తీవ్రత అధికంగా ఉండే జనవరిలోనూ చలి ప్రభావం అంతంతమాత్రంగానే ఉంది. ఫలితంగా చలి మంటలు వేసుకుని ఉపశమనం పొందే అవసరం ఏర్పడ లేదు. గడచిన కొన్నేళ్లలో ఇలాంటి పరిస్థితి లేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

తూర్పు, ఈశాన్య గాలులే ఇందుకు కారణం

సాధారణంగా శీతాకాలంలో దక్షిణాదికంటే ఉత్తర, వాయవ్య భారతదేశంలో శీతల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అటునుంచి మన రాష్ట్రం వైపు ఉత్తర, వాయవ్య గాలులు బలంగా వీస్తుంటాయి. దీంతో చలి తీవ్రత ఆంధ్రప్రదేశ్‌పై కూడా కనిపిస్తుంది. అయితే.. ఈ ఏడాది రాష్ట్రంపైకి తూర్పు, ఈశాన్య గాలులు బలంగా వీస్తున్నాయి. ఫలితంగా ఈ గాలులు ఉత్తర, వాయవ్య గాలులకు ఒకింత అడ్డుకట్ట వేశాయి. ఈ ఏడాది చలి తీవ్రత అంతగా లేకపోవడానికి, అతిశీతల గాలులు వీయకపోవడానికి తూర్పు, ఈశాన్య గాలుల ప్రభావం అధికంగా ఉండటమే కారణమని భారత వాతావరణ శాఖ రిటైర్డ్ అధికారి ఆర్.మురళీకృష్ణ 'సాక్షి'కి చెప్పారు.



పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

కొన్ని రోజుల నుంచి రాష్ట్రంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఉష్ణోగ్రతలు 17–23 డిగ్రీల మధ్య రికార్డవుతున్నాయి. దీంతో చలి ప్రభావం ఏమంత ఉండటం లేదు. గతంలో ఫిబ్రవరి ఆరంభంలో ఇలాంటి పరిస్థితి లేదని నిపుణులు గుర్తు చేస్తున్నారు. మరోవైపు పగటి (గరిష్ఠ) ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతున్నాయి. రాష్ట్రంలో పలుచోట్ల ఇవి 30–35 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. మరో 10 రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా స్వల్పంగా పెరుగుతాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఆపై చలి నిష్క్రమిస్తుందని పేర్కొంటున్నారు.

తహసీల్దార్ రమణయ్య దారుణహత్య

విశాఖ కొమ్మాదిలో తాను నివసిస్తున్న అపార్ట్‌మెంట్‌లోనే ఘటన

- రెండు రోజుల క్రితమే విశాఖ రూరల్ నుంచి బొండపల్లికి బదిలీ అయిన తహసీల్దార్
- భూ వ్యవహారంలోనే తహసీల్దార్‌ను హత్య చేసినట్లు పోలీసుల అంచనా
- హంతకుడు ఓ రియల్టర్‌గా గుర్తింపు!
- నిందితుడు విశాఖ నుంచి విమానంలో వెళ్లిపోయినట్లు నిర్ధారణ
- 10 ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నాం: సీపీ

విశాఖ సిటీ/బొండపల్లి/నందిగాం: విశాఖపట్నంలోని కొమ్మాదిలో శుక్రవారం రాత్రి ఓ తహసీల్దార్‌ను ఆయన నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్ సెల్లార్‌లోనే దుండగుడు దారుణంగా హత్య చేశాడు. భూ వ్యవహారంలోనే ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీకాకుళం జిల్లా నందిగామ మండలం దిమిలాడ గ్రామానికి చెందిన సనపల రమణయ్య(42) విశాఖ రూరల్ తహసీల్దార్‌గా పనిచేస్తూ రెండు రోజుల కిందట విజయనగరం జిల్లా బొండపల్లికి బదిలీ అయ్యారు. ఆయన భార్య అనూష, కుమారుడు కృష్ణరంగ, కుమార్తె సహస్రతో కలిసి కొమ్మాదిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. రమణయ్య శుక్రవారం ఉదయం బొండపల్లి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం కొమ్మాదిలోని తన నివాసానికి వచ్చారు. రమణయ్యకు రాత్రి 10గంటల సమయంలో ఫోన్ రాగా, అపార్ట్‌మెంట్ సెల్లార్‌లోకి వచ్చి ఇద్దరు వ్యక్తులతో మాట్లాడారు. ఆ సమయంలో అపార్ట్‌మెంట్ గోడ వెనుక ఒక వ్యక్తి వేచి ఉన్నాడు. ఆ ఇద్దరు వెళ్లిన వెంటనే గోడ వెనుక ఉన్న వ్యక్తి మాస్క్ ధరించి తహసీల్దార్ వద్దకు వచ్చాడు. అతడిని చూసిన తహసీల్దార్ ఐదు నిమిషాలు సీరియస్‌గా సంభాషించాడు. ఇలా మాట్లాడుకుంటుండగానే సదరు వ్యక్తి తన వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్డుతో తహసీల్దార్ రమణయ్య తలపై దాడి చేశాడు. కుప్పకూలిపోయిన తహసీల్దార్ తలపై 12సార్లు కొట్టాడు. ఆయనలో కదలిక లేకపోవడంతో దుండగుడు వెళ్లిపోయాడు. కొద్దిసేపటి తర్వాత అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ రక్తపుమడుగులో పడి ఉన్న తహసీల్దార్‌ను చూసి ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు అపోలో ఆస్పత్రికి తరలించారు. తలకు బలమైన గాయాలవడం, తీవ్ర రక్తస్రావం కావడంతో రమణయ్య మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు.



తహసీల్దార్ రమణయ్య(ఫైల్)

వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు..

ఈ ఘటన గురించి తహసీల్దార్ కుటుంబ సభ్యులు పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇచ్చారు. పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్, జాయింట్ కమిషనర్ ఫకీరప్ప, డీసీపీ–1 మణికంఠ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీమ్‌లను రంగంలోకి దింపారు. అపార్ట్‌మెంట్‌లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. సీసీ పుటేజ్ ఆధారంగా దాడికి పాల్పడిన వ్యక్తిని గుర్తించేందుకు 12 బృందాలను నియమించారు. దిశ ఏసీపీ వివేకానందరెడ్డి ఇటీవల వరకు రమణయ్య పనిచేసిన విశాఖ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో సీసీ కెమెరాలను పరిశీలించారు. ఇందులో కూడా దాడికి పాల్పడిన వ్యక్తి చాలాసార్లు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి వెళ్లినట్లు గుర్తించారు. దీంతో సిబ్బందిని విచారించగా, అతను నిత్యం కార్యాలయానికి వచ్చి తహసీల్దార్‌ను కలిసేవాడని వివరించారు.

భూ వ్యవహారం కారణంగానే హత్య: సీపీ

భూ వ్యవహారం కారణంగానే తహసీల్దార్ రమణయ్యను ఒక రియల్టర్ హత్య చేసినట్లు ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తోందని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ తెలిపారు. సీపీ చాంబర్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తహసీల్దార్‌ను హత్య చేసిన వ్యక్తి ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి అని గుర్తించామని వెల్లడించారు. పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నామని, త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

హంతకుడు విమానంలో ఎస్కేప్!

తహసీల్దార్ రమణయ్యను హత్య చేసినది మధురవాడ ప్రాంతానికి చెందిన రియల్టర్ ప్రసాద్ అని తెలుస్తోంది. అతను వ్యాపారంలో రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల మేర నష్టపోయినట్లు సమాచారం. అతను ఇంటిపై తీసుకున్న రుణాన్ని చెల్లించకపోవడంతో బ్యాంకువారు దాన్ని వేలం ద్వారా విక్రయించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రసాద్ మధురవాడలోని ఒక స్థలం విషయంలో తరచూ తహసీల్దార్‌ను కలిసేవాడని తెలుస్తోంది. తహసీల్దార్ రమణయ్య అతను కోరిన పని చేయకపోవడంతోనే హత్య చేసినట్లు సమాచారం. తహసీల్దార్‌ను హత్య చేసి వెంటనే అతను విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి విమానంలో వెళ్లిపోయినట్లు సీసీ ఫుటేజీ, ఇతర సాంకేతిక ఆధారాల ఆధారంగా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు అతను వెళ్లిన విమానాశ్రయ అధికారులతోపాటు అక్కడి పోలీసులకు కూడా సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.

స్వగ్రామంలో అంత్యక్రియలు

రమణయ్య మృతదేహానికి శనివారం ఉదయం విశాఖ కేజీహెచ్‌లో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. వారు రమణయ్య భౌతికకాయన్ని తమ స్వగ్రామమైన దిమిలాడకు తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. రమణయ్య భౌతికకాయం వద్ద వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి తదితరులు నివాళి అర్పించారు. రమణయ్య కుటుంబ సభ్యులను వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పరామర్శించారు.

శ్రీవారి ప్రత్యేక దర్శనం పేరిట ఘరానా మోసం

బొమ్మనహళ్లి: శ్రీవారి ఆలయంలో ప్రత్యేక దర్శనం చేయిస్తానని ప్రముఖ క్రికెటర్ ఎంఎస్ ధోనీ మేనేజర్‌ను ఓ వ్యక్తి మోసగించాడు. బెంగళూరులోని హెచ్‌ఎస్ఆర్ లేఔట్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు..గతేడాది అక్టోబర్‌లో స్వామినాథన్ శంకర్‌కు ఓ వ్యక్తి ఫోన్ చేసి తన పేరు నకుల్ అని, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పీఏనని చెప్పాడు. శ్రీవారి ఆలయంలో ఎప్పుడు కావాలంటే అప్పుడు ప్రత్యేక దర్శనం చేయిస్తానని నమ్మించాడు. అక్టోబర్ 29న సందీప్, సల్మాన్ అనే ఇద్దరు ఓ హోటల్లో శంకర్‌ను కలిసి పలు విషయాలను చర్చించారు. నవంబర్ 30న ఫోన్ చేసి 12 మందికి ప్రత్యేక దర్శనం కోసం ఇద్దరూ మాట్లాడుకున్నారు. దర్శనం, రూం ఖర్చులకు రూ.3 లక్షలను నకుల్ చెప్పిన వ్యక్తికి గూగుల్ పే ద్వారా చెల్లించారు. ఇలా మొత్తం రూ.6.33 లక్షలను ఆన్‌లైన్ ద్వారా వారికి బదిలీ చేశారు. కానీ తిరుమలలో దర్శనం జరగలేదని, డబ్బులూ వెనక్కి ఇవ్వలేదని శంకర్ ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేపట్టారు.

యూరప్‌లోనూ రోడ్డెక్కిన రైతు

పలు దేశాల్లో ఆందోళనలు | నానా సమస్యలతో సతమతం | పరిష్కారం కోసం పోరాటపథం

సాగు గిట్టుబాటు కావడం లేదంటూ రైతులు పెద్ద ఎత్తున ఆందోళన బాట పట్టారు. భారత్‌లో కాదు, యూరప్‌లో! అవును. రైతుల నిరసనలు, ఆందోళనలతో కొద్ది వారాలుగా యూరప్ దేశాలన్నీ ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. రెండేళ్లుగా సాగుతున్న ఉక్రెయిన్ యుద్ధంతో యూరప్ దేశాల్లో అసలే జీవన వ్యయం ఊహించనంతగా పెరిగిపోయింది. దీనికి తోడు గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంతో కొద్ది నెలలుగా పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఇవి చాలవన్నట్టు సాగు వ్యయం విపరీతంగా పెరిగిపోయింది. పన్నుల భారం మోయలేనంతగా మారింది. ఇలాంటి అనేకానేక సమస్యలు యూరప్ వ్యాప్తంగా రైతులను కుంగదీస్తున్నాయి. ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలే సమస్యకు ప్రధాన కారణమంటూ వారు గగ్గోలు పెడుతున్నారు. ఉక్రెయిన్‌ను కాపాడే ప్రయత్నంలో తమ ఉసురు తీస్తున్నారంటూ మండి పడుతున్నారు. పరిష్కారం కోసం ప్రాధేయపడ్డా ఫలితం లేకపోవడంతో పలు దేశాల్లో రైతులు వేలాదిగా ఆందోళన బాట పట్టారు. ఏకంగా వేల కొద్దీ ట్రక్కులు, ట్రాక్టర్లతో రోడ్డెక్కుతున్నారు. పట్టణాలు, రాజధానులను దిగ్బంధిస్తున్నారు. నడిరోడ్లపై టైర్లను, గడ్డి మోపులను కాలబెడుతున్నారు. ప్రభుత్వాల తీరు తమ పొట్ట కొడుతోందంటూ నిరసనలు, నినాదాలతో హోరెత్తిస్తున్నారు. కొద్ది వారాలుగా పారిస్, బెర్లిన్ మొదలుకుని ఏ నగరంలో చూసినా, ఏ ఐరోపా దేశంలో చూసినా ఇవే దృశ్యాలు!! ఫిబ్రవరి 1న రైతులు ఏకంగా యూరోపియన్ పార్లమెంటు భవనంపైకి గుడ్లు విసరడం, రాళ్లు రువ్వారు! పలు దేశాల్లో పరిస్థితులు రైతుల అరెస్టుల దాకా వెళ్తున్నాయి...

– సాక్షి, నేషనల్ డెస్క్

రైతుల సమస్యలు ఇవీ...

- యూరప్ దేశాలన్నింట్లోనూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధానమైనది గిట్టుబాటు ధర లేమి.
- దీనికి తోడు ఏడాదిగా వారిపై పన్నుల భారం బాగా పెరిగిపోయింది. ఆకాశాన్నంటుతున్న పంట బీమా ప్రీమియాలు దీనికి తోడయ్యాయి.
- విదేశాల నుంచి, ముఖ్యంగా ఉక్రెయిన్ నుంచి చౌకగా దిగుమతవుతున్న ఆహారోత్పత్తులతో వారి ఉత్పత్తులకు గిరాకీ పడిపోతోంది.
- దక్షిణ అమెరికా దేశాల నుంచి చక్కెర, ఆహార ధాన్యాలతో పాటు మాంసం తదితరాల దిగుమతిని మరింతగా పెంచుకునేందుకు ఈయూ తాజాగా ఒప్పందం కుదుర్చుకుంది.
- అధికారుల అవినీతి, సకాలంలో సాయం చేయడంలో అలసత్వం మరింత సమస్యగా మారుతోంది.
- ఈయూ విధిస్తున్న పర్యావరణ నిబంధనలు మరీ శ్రుతి మించుతున్నాయన్న భావన అన్ని దేశాల రైతుల్లోనూ నెలకొంది.
- పర్యావరణ పరిరక్షణకు ప్రతి రైతూ 4 శాతం సాగు భూమిని నిర్ణీత కాలం ఖాళీగా వదిలేయాలన్న నిబంధనను యూరప్ దేశాలన్నీ అమలు చేస్తున్నాయి.
- పైగా పలు దేశాలు ఏటా పంట మార్పిడినీ తప్పనిసరి చేశాయి. రసాయన ఎరువుల వాడకాన్ని 20 శాతం తగ్గించాలంటూ రైతులపై ఒత్తిడి తీవ్రతరమవుతోంది.
- సాగు అవసరాలకు వినియోగిస్తున్న పెట్రోల్, డీజిల్‌పై సబ్సిడీ ఎత్తేయాలన్న నిర్ణయం. దీంతో సాగు వ్యయం విపరీతంగా పెరుగుతోందంటూ చాలా యూరప్ దేశాల్లో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ముఖ్యంగా యూరప్‌లో అతి పెద్ద వ్యవసాయ ఉత్పత్తిదారులైన జర్మనీ, ఫ్రాన్స్ రైతులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.
- పోర్చుగల్ నుంచి చౌకగా వచ్చి పడుతున్న వ్యవసాయోత్పత్తులు తమ పుట్టి ముంచుతున్నాయంటూ స్పెయిన్ రైతులు వాపోతున్నారు.
- నిధుల లేమి కారణంగా ఈయూ సబ్సిడీలు సకాలంలో అందకపోవడం రైతులకు మరింత సమస్యగా మారింది.



జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో శనివారం ట్రాక్టర్లతో రైతుల ర్యాలీ

ఇవీ డిమాండ్లు...

- ఆహారోత్పత్తుల దిగుమతులకు ఈయూ అడ్డుకట్ట వేయాలి.
- ఉక్రెయిన్ ఆహారోత్పత్తులను ప్రధానంగా ఆసియా దేశాలకు మళ్లించేలా చూడాలి.
- ముఖ్యంగా ఉక్రెయిన్ నుంచి పౌల్ట్రీ, గుడ్లు, చక్కెర దిగుమతులను నిలిపేయాలి.
- సాగుపై ప్రభుత్వపరంగా పన్నుల భారాన్ని తగ్గించాలి.
- 4% భూమిని ఖాళీగా వదలాలన్న నిబంధనను ఎత్తేయాలి.
- పలు పర్యావరణ నిబంధనలను వీలైనంతగా సడలించాలి.
- పెట్రోల్, డీజిల్‌పై సాగు సబ్సిడీలను కొనసాగించాలి.

ఆందోళనలు ఏయే దేశాల్లో...

జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, బెల్జియం, పోలండ్, స్పెయిన్, రొమేనియా, గ్రీస్, పోర్చుగల్, హంగరీ, స్లొవేకియా, లిథువేనియా, బల్గేరియా

జార్ఖండ్ ప్రభుత్వంపై... బీజేపీ కుట్ర: రాహుల్

డియోఘర్(జార్ఖండ్): జార్ఖండ్‌లో ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు బీజేపీ కుట్ర పన్నిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా శనివారం జార్ఖండ్‌లోని గొడ్డాలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. అనంతరం దేవగఢ్‌లో ప్రఖ్యాత బైద్యనాథ్ ఆలయంలో రుద్రాభిషేకం చేశారు. స్థానిక ర్యాలీలో మాట్లాడారు. ''యువత ఉద్యోగాలు కోరుతుంటే ప్రధాని మోదీ మాత్రం దేశంలో నిరుద్యోగమనే వ్యాధిని వ్యాప్తి చేస్తున్నారు. ఈ వ్యాధి సోకిన యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటోంది'' అని రాహుల్ అన్నారు. దేశంలో గిరిజన, దళిత, వెనుకబడిన వర్గాల ప్రజల సంఖ్యను కచ్చితంగా తేల్చేందుకు కులగణన అవసరం ఎంతో ఉందని ఆయన చెప్పారు. దేశంలో అన్యాయాలకు గురవుతున్న వారిలో ఈ వర్గాల ప్రజల సంఖ్య పెరుగుతూ పోతోందని తెలిపారు.

దేశాల సమన్వయంతోనే న్యాయ వితరణ

కామన్వెల్త్ దేశాల అటార్నీలు, సొలిసిటర్ జనరళ్ల సదస్సులో మోదీ

న్యూఢిల్లీ: నేరగాళ్లు ఖండాంతరాల్లో నేరసామ్రాజ్యాన్ని విస్తరించేందుకు సాంకేతికతను దుర్వినియోగం చేస్తున్న వేళ దేశాలు సత్వర న్యాయ వితరణ కోసం మరింతగా సహకరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. శనివారం ఢిల్లీలో కామన్వెల్త్ లీగల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 'కామన్వెల్త్ దేశాల అటార్నీలు, సొలిసిటర్ జనరళ్ల సమావేశం'లో ఆయన ప్రసంగించారు. ''ఒక దేశ న్యాయస్థానాన్ని మరో దేశం గౌరవించిన నాడే ఈ సహకారం సాధ్యం. అప్పుడే సత్వర న్యాయం జరుగుతుంది. క్రిప్టోకరెన్సీ, సైబర్ దాడుల విజృంభిస్తున్న ఈ తరుణంలో ఒక దేశ న్యాయస్థానం ఇచ్చే తీర్పులు, ఉత్తర్వులు మరో దేశంలోనూ అమలుకు సాధ్యమయ్యేలా సంస్కరణలు తేవాలి. అప్పుడే బాధితులకు తక్షణ న్యాయం అందుతుంది. ఇప్పటికే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, నౌకాయానంలో ఇది సాధ్యమైంది. ఇకపై ఈ ఉమ్మడి విధానాన్ని కేసుల దర్యాప్తు, న్యాయవ్యవస్థలకూ విస్తరింపజేయాలి'' అని అభిలషించారు. ఒక దేశంలో జరిగిన ఆర్థిక నేరాలు ఇంకొక దేశంలో అలాంటి కార్యకలాపాలకు నిధులు సమకూరుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. లా స్కూళ్లలో మహిళల అడ్మిషన్లు పెరగాలని, అప్పుడే న్యాయవ్యవస్థలో మహిళా ప్రాతినిధ్యం ఎక్కువ అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.



కార్యక్రమంలో జస్టిస్ డీవై చంద్రచూడ్, ప్రధాని మోదీ

న్యాయవ్యవస్థకు టెక్నాలజీ బలం: సీజేఐ

న్యాయ వితరణలో న్యాయస్థానాలకు సాంకేతికత అనేది శక్తివంతమైన పరికరంగా ఎదిగిందని సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. అటార్నీల సదస్సులో సీజేఐ పాల్గొని ప్రసంగించారు. ''సత్వర న్యాయం అందించేందుకు న్యాయవ్యవస్థ సాంకేతికతను శక్తివంతమైన ఉపకరణంగా వాడుతూ సద్వినియోగం చేస్తోంది. సాంకేతికతలను ఎల్లప్పుడూ సమానత్వం, సమ్మిళితత్వాన్ని దృష్టిలో ఉంచుకునే అభివృద్ధిచేయాలి. న్యాయం అందించేందుకు కామన్వెల్త్ దేశాలు ఉమ్మడిగా కట్టుబడి ఉండాలి. న్యాయ వితరణలో రాజకీయాలకు ఏమాత్ర జోక్యం లేకుండా చూడాల్సిన బాధ్యత న్యాయాధికారులైన అటార్నీలు, సొలిసిటర్ జనరళ్లదే. అప్పుడే న్యాయవ్యవస్థ నైతికత నిలబడుతుంది. సత్వర న్యాయం అందించడంలో న్యాయవ్యవస్థకు టెక్నాలజీ బలం తోడైంది. ప్రభుత్వాధికారులకు అనవసరంగా సమన్లు జారీ చేసే సంస్కృతి పోవాలి'' అని సీజేఐ అన్నారు.

అద్వానీకి భారతరత్న

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. ''సమకాలీన రాజకీయవేత్తల్లో అత్యంత గౌరవనీయుడు అద్వానీ. దేశాభివృద్ధిలో ఆయనది అత్యంత కీలక పాత్ర. అచంచలమైన చిత్తశుద్ధి, అంకితభావంతో దేశానికి దశాబ్దాల పాటు సేవ చేశారు. ప్రజాస్వామ్యానికి జాతీయవాద విలువలను కూర్చిన గొప్ప నాయకుడు. అత్యంత కింది స్థాయి నుంచి మొదలై ఉప ప్రధానిగా ఎదిగారు. రాజకీయాల్లో నైతిక విలువలకు నూతన ప్రమాణాలు నెలకొల్పారు'' అంటూ ప్రశంసించారు. ''ఇది నాకెంతో భావోద్వేగపూరిత క్షణం. అద్వానీతో అత్యంత సన్నిహితంగా మెలిగి ఎంతగానో నేర్చుకునే అవకాశం నాకు దక్కింది'' అని ఈ సందర్భంగా మోదీ అన్నారు. ప్రకటన అనంతరం అద్వానీకి మోదీ ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. తనకు అత్యున్నత పౌర పురస్కారం లభించడం పట్ల అద్వానీ హర్షం వెలిబుచ్చారు. ''దేశం కోసమే నా జీవితమంతా ధారపోశా. నా ఆశయాలకు సిద్ధాంతాలకు దక్కిన గౌరవమిది. నాకెంతో ఆనందంగా ఉంది'' అన్నారు. ప్రధాని మోదీకి, దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తాయి. పది రోజుల క్రితమే బిహార్ దివంగత ముఖ్యమంత్రి, ప్రఖ్యాత సామాజికవేత్త కర్పూరి ఠాకూర్‌కు కేంద్రం భారతరత్న ప్రకటించడం తెలిసిందే. ఇప్పటిదాకా 50 మందికి ఈ పురస్కారం దక్కింది. ఏడాదిలో గరిష్ఠంగా ముగ్గురికి ఈ పురస్కారం ఇవ్వవచ్చు. 1999లో మాత్రం నలుగురికి భారతరత్న ప్రకటించారు.

నేను ఆచరించిన విలువలకు, నా సేవలకు గుర్తింపు

''భారతరత్న పురస్కారం నాకు అత్యున్నత గౌరవం మాత్రమే కాదు. నేను జీవితాంతం ఆచరించిన విలువలకు, శక్తివంచన లేకుండా అందించిన సేవలకు గుర్తింపు కూడా. దీన్ని అత్యంత వినమ్రతతో, కృతజ్ఞతతో స్వీకరిస్తున్నా. 14 ఏళ్ల వయసులో కార్యకర్తగా ఆరెస్సెస్‌లో చేరిన రోజు నుంచి భరతమాతకు నిస్వార్థంగా సేవ చేయడమే లక్ష్యంగా బతికా. ఈ జీవితం నాది కాదు, దేశానిదేనన్న భావనే నన్ను ముందుకు నడిపింది. ఈ సందర్భంగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయిలను కృతజ్ఞతతో గుర్తు చేసుకుంటున్నా. ఈ ఇద్దరు మహనీయులతో కలిసి పని చేసే అదృష్టం నాకు దక్కింది. సుదీర్ఘ ప్రజా జీవితంలో నాతో పాటు కలిసి పని చేసిన లక్షలాది బీజేపీ, ఆరెస్సెస్ కార్యకర్తలు తదితరులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నాకు భారతరత్న ప్రకటించినందుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. నాకు అడుగడుగునా అంతులేని ప్రేరణ శక్తిగా నిలిచిన నా కుటుంబీకులను, ముఖ్యంగా నన్ను వీడి వెళ్లిన నా భార్య కమలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నా. నా దేశం మరిన్ని ఘనతలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నా''

– భారతరత్న ప్రకటన అనంతరం విడుదల చేసిన ప్రకటనలో అద్వానీ



శనివారం అద్వానీని అభినందిస్తున్న బీజేపీ నేత మురళీ మనోహర్ జోషీ

కుటుంబ రాజకీయాలను సవాలు చేసిన అద్వానీ: మోదీ

సంభాల్‌పూర్ (ఒడిశా): అద్వానీ ఆజన్మాంతం కుటుంబ రాజకీయాలను సవాలు చేశారని మోదీ అన్నారు. బీజేపీపై అంటరాని పార్టీ ముద్రను పోగొట్టి ప్రపంచంలోకెల్లా అతి పెద్ద రాజకీయ వేదికగా తీర్చిదిద్దారని కొనియాడారు. ''వాజ్‌పేయితోకలిసి భారత ప్రజాస్వామ్యానికి అద్వానీ జాతీయ విలువలద్దారు. దేశ ప్రజాస్వామ్యాన్ని ఒక కుటుంబ గుత్తాధిపత్యం నుంచి విముక్తం చేసేందుకు నిరంతరం పోరాడారు'' అని ఒడిశాలోని సంభాల్‌పూర్ ర్యాలీలో మోదీ పేర్కొన్నారు. మరోవైపు కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, అనురాగ్ ఠాకూర్ తదితరులతో పాటు పలు పార్టీల నాయకులు కూడా అద్వానీకి అభినందనలు తెలిపారు. దేశానికి, బీజేపీకి, పార్టీ సిద్ధాంతానికి ఆయన చేసిన నిస్వార్థ సేవలను వర్ణించేందుకు మాటలు చాలవని షా అన్నారు. తన గురువైన అద్వానీకి ఇంతటి గౌరవం దక్కడం ఆనందంగా ఉందని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు.

గమ్యం చేరని రథ యాత్రికుడు

లాల్‌కృష్ణ అద్వానీ. 1990ల నుంచి రెండు దశాబ్దాల పాటు దేశమంతటా మారుమోగిపోయిన పేరు. ముఖ్యంగా జాతీయ స్థాయిలో రాజకీయ రథయాత్రలకు పర్యాయపదంగా మారిన పేరు. ఆయన చేపట్టిన ఆరు యాత్రల్లో అయోధ్య రథయాత్ర దేశ రాజకీయ ముఖచిత్రాన్నే శాశ్వతంగా మార్చేసింది. జాతీయ రాజకీయాల్లో బీజేపీపై 'అంటరాని పార్టీ' ముద్రను చెరిపేసింది. బీజేపీని కేవలం రెండు లోక్‌సభ సీట్ల స్థాయి నుంచి తిరుగులేని రాజకీయ శక్తిగా తీర్చిదిద్దడంలో వాజ్‌పేయితో పాటు అద్వానీది కీలకపాత్ర. వాజ్‌పేయిని భారతరత్న వరించిన తొమ్మిదేళ్లకు తాజాగా ఆయనకూ ఆ గౌరవం దక్కింది. బీజేపీకి సుదీర్ఘ కాలం అధ్యక్షునిగా కొనసాగిన రికార్డు కూడా అద్వానీదే. జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్‌కు చెక్ పెట్టేందుకు నేషనల్ డెమొక్రటికల్ అలయన్స్ (ఎన్డీఏ)కు ఊపిరి పోసిందీ ఆయనే.

కరాచీ నుంచి కరాచీ దాకా...

అద్వానీ నేటి పాకిస్తాన్‌లోని కరాచీలో 1927 నవంబర్ 8న జన్మించారు. 14 ఏళ్లప్పుడే ఆరెస్సెస్‌లో చేరారు. అనంతరం జనసంఘ్ నేతగా ఎదిగారు. సహచర నేత వాజ్‌పేయితో పాటు దేశవ్యాప్త క్రేజ్ సంపాదించుకున్నారు. హిందూ హృదయ సమ్రాట్‌గా గుర్తింపు పొందారు. వాజ్‌పేయిది మితవాద ఇమేజీ కాగా అద్వానీ మాత్రం హిందూత్వకు పోస్టర్ బోయ్‌గా ముద్ర పడ్డారు. ఇద్దరూ కలిసి జోడెద్దులుగా బీజేపీ ప్రస్థానంలో కీలక పాత్ర పోషించారు. 1983లో కేవలం రెండు లోక్‌సభ సీట్లకు పరిమితమైన కాలంలో అద్వానీ బీజేపీ అధ్యక్ష పగ్గాలను అందుకున్నారు. అయోధ్యలో బాబ్రీ మసీదు స్థానంలో రామాలయం నిర్మించాలనే డిమాండ్‌తో దేశవ్యాప్త రామ రథయాత్ర తలపెట్టారు. 1990 సెప్టెంబర్లో గుజరాత్‌లోని సోమనాథ్ నుంచి మొదలు పెట్టిన ఈ యాత్రకు బ్రహ్మాండమైన స్పందన లభించింది. అరెస్టుతో యాత్ర మధ్యలోనే ఆగినా బీజేపీకి అదెంతగానో కలిసొచ్చింది. 1991 లోక్‌సభ ఎన్నికల్లో రెండో అతి పెద్ద పార్టీగా అవతరించింది. 1992లో బాబ్రీ మసీదు విధ్వంసానికి తోడు 1993 నుంచి అద్వానీ చేపట్టిన జనాదేశ్, స్వర్ణజయంతి, భారత్ ఉదయ్, భారత్ సురక్ష వంటి రథయాత్రలు బీజేపీని కేంద్రంలో అధికారానికి చేరువ చేశాయి. చివరికి 1996లో బీజేపీ తొలిసారిగా కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. కానీ వాజ్‌పేయి ప్రధాని కావడంతో అద్వానీ కల నెరవేరలేదు. దాంతో మితవాద ముద్ర కోసం విఫలయత్నాలు చేశారు. ఆ క్రమంలో 2005లో కరాచీ వెళ్లి మరీ జిన్నాను లౌకికవాది అంటూ పొగడటం ఆయనకు మరింత చేటు చేయడమే గాక ఆరెస్సెస్ కన్నెర్రకూ కారణమైంది. ఆ దెబ్బకు సంఘ్‌తో అద్వానీ సంబంధాలు పూర్తిగా చెడిపోయాయి. 2009 ఎన్నికల్లో బీజేపీ తరఫున ప్రధాని అభ్యర్థిగా నిలిచినా పార్టీ పరాజయం పాలైంది. యూపీఏ ప్రభుత్వ అవినీతిపై 2011లో చివరిసారి చేసిన జనచేతన యాత్రా అద్వానీకి అంతగా లాభించలేదు.

– సాక్షి, నేషనల్ డెస్క్

పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ ఎమ్మెల్యే బుల్లెట్ల వర్షం

ప్రాణాపాయ స్థితిలో శివసేన నేత మహేశ్ గైక్వాడ్ • పోలీసుల అదుపులో ఎమ్మెల్యే గణ్‌పత్ గైక్వాడ్



బాధితుడు | ఎమ్మెల్యే

పోలీస్ స్టేషన్లో మహేశ్ తదితరులపై కాల్పులు జరుపుతున్న ఎమ్మెల్యే గణ్‌పత్ గైక్వాడ్

థానె/ముంబై: మహారాష్ట్రలోని ఓ పోలీస్‌స్టేషన్ బీజేపీ ఎమ్మెల్యే కాల్పుల ఉదంతానికి కేంద్ర బిందువైంది. సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఛాంబర్‌లోనే శివసేన నేత మహేశ్ గైక్వాడ్‌పై బీజేపీ ఎమ్మెల్యే గణ్‌పత్ గైక్వాడ్ కాల్పుల వర్షం కురిపించారు. బుల్లెట్ల గాయాలతో రక్తమోడుతున్న మహేశ్‌కు ఆపరేషన్ చేసినా పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు ప్రకటించారు. పదేళ్ల క్రితం ఎమ్మెల్యే కొనుగోలు చేసిన భూమిని శివసేన నేత మహేశ్ కబ్జా చేశాడని ఆరోపణలున్నాయి. దీనిపై ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన తన కుమారుడితో మహేశ్ మనుషులు దారుణంగా ప్రవర్తించారని ఎమ్మెల్యే ఆరోపించారు. శుక్రవారం అర్ధరాత్రి థానె జిల్లా ఉల్హాస్‌నగర్ హిల్‌లైన్ పోలీస్‌స్టేషన్‌లో ఈ ఘటన జరిగింది. ''తమ భూమి కబ్జాకు గురైందని ఫిర్యాదుచేసేందుకు ఎమ్మెల్యే కుమారుడు పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. అదే సమయానికి మహేశ్ తన మనుషులతో వచ్చారు. గణ్‌పత్ రాకతో గొడవ పెద్దదై కాల్పులకు దారి తీసింది''అని అదనపు పోలీస్ కమిషనర్ షిండే వెల్లడించారు. కాల్పుల వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

అస్సలు బాధ లేదు: ఎమ్మెల్యే

కాల్పులు జరిపినందుకు అస్సలు బాధపడటం లేదని ఎమ్మెల్యే చెప్పారు. పోలీస్‌స్టేషన్‌లోనే నా ముందే నా కొడుకును అన్యాయంగా చితకబాదుతుంటే చూస్తూ ఊరుకోవాలా? అందుకే ఐదు రౌండ్లు కాల్చా. శివసేనను చీల్చి బీజేపీతో అంటకాగుతున్న ఏక్‌నాథ్ షిండే మహారాష్ట్రలో నేర సామ్రాజ్యం సృష్టించారు'' అని అరెస్టుకు ముందు చెప్పారు. రాహుల్ పాటిల్ అనే వ్యక్తికీ బుల్లెట్లు తగిలాయి. కాల్పుల ఘటనలో ఎమ్మెల్యేతోపాటు మరో ఇద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

దర్యాప్తునకు ఆదేశించిన ఫడ్నవిస్

మొత్తం వివాదంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ శనివారం చెప్పారు. ఆయనది తప్పుందని తేలితే చర్యలు తీసుకుంటామని బీజేపీ పేర్కొంది. ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకోకూడదని ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అన్నారు. అధికార పార్టీల నేతల ఆగడాలతో రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని రుజువైందని కాంగ్రెస్ పేర్కొంది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహేశ్‌ను ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ కలిసి పరామర్శించారు.

ఇమ్రాన్, ఆయన భార్యకు ఏడేళ్ల జైలు




ఇస్లామాబాద్: అతి త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న వేళ పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్(71)కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇస్లామ్ నిబంధనలకు విరుద్ధంగా పెళ్లి చేసుకున్న ఆరోపణలపై ఇమ్రాన్‌కు, ఆయన భార్య బుష్రా బీబీ(49)కి ఓ కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. రెండు పెళ్లిళ్ల మధ్య విరామం పాటించాలనే నిబంధనకు విరుద్ధంగా బుష్రా బీబీ ఇమ్రాన్ ఖాన్‌ను రెండో పెళ్లి చేసుకుందని ఆరోపిస్తూ ఆమె మాజీ భర్త ఖవార్ ఫరీద్ మనేకా కేసు పెట్టారు. వివాహానికి ముందు నుంచే వారిద్దరి మధ్య అక్రమ సంబంధం నడిచిందని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ కేసుపై ప్రస్తుతం ఇమ్రాన్, బుష్రా బీబీ ఉన్న అడియాలా జైలులోనే 14 గంటలపాటు విచారణ జరిపిన సీనియర్ సివిల్ జడ్జి ఖుద్రతుల్లా.. ఏడేళ్ల జైలు శిక్షతోపాటు రూ.5 లక్షల చొప్పున జరిమానా విధిస్తూ శనివారం తీర్పు వెలువరించినట్లు జియో న్యూస్ పేర్కొంది. తోషఖానా కేసులో 14 ఏళ్లు, రహస్య పత్రాల కేసులో 10 ఏళ్ల జైలు శిక్షను ఇమ్రాన్‌కు విధిస్తూ ఇటీవలే కోర్టులు తీర్పిచ్చిన విషయం తెలిసిందే. ఫెయిత్ హీలర్‌గా పేరున్న బుష్రాబీబీ వద్దకు తరచూ ఇమ్రాన్ వెళుతుండేవారు. అలా మొదలైన వారిద్దరి మధ్య పరిచయం పరిణయానికి దారి తీసింది. 2018 జనవరి ఒకటో తేదీన ఇమ్రాన్, బుష్రాబీబీల వివాహం ఘనంగా జరిగింది.

ఇరాక్, సిరియాల్లోని లక్ష్యాలపై అమెరికా దాడులు

వాషింగ్టన్: ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్, అనుబంధ మిలీషియా గ్రూపులే లక్ష్యంగా ఇరాన్, సిరియాల్లోని 85 లక్ష్యాలపై వైమానిక దాడులు జరిపినట్లు అమెరికా ప్రకటించింది. గత ఆదివారం జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరంపై జరిగిన డ్రోన్ దాడిలో ముగ్గురు సైనికులు మృతి చెందగా మరో 40 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనను అగ్రరాజ్యం తీవ్రంగా పరిగణించింది. ఇరాన్ అనుకూల మిలీషియా గ్రూపులే కారణమని ఆరోపిస్తూ ఇందుకు ప్రతీకారం తీవ్ర స్థాయిలో ఉంటుందని హెచ్చరించింది. శుక్రవారం అమెరికా నుంచి బయలుదేరిన బీ1- లాంగ్‌రేంజ్ బాంబర్ విమానాలు ఇరాన్‌లోని సరిహద్దు పట్టణం అల్-క్వయిమ్ కేంద్రంగా పనిచేసే ఇరాన్ అనుకూల 'హష్ద్-అల్- షబి', కతాయిబ్ హెజ్బొల్లా సంస్థల స్థావరాలతోపాటు మొత్తం ఏడు ప్రాంతాల్లోని 85 లక్ష్యాలపై బాంబులతో ధ్వంసం చేసినట్లు అధ్యక్షుడు బైడెన్ చెప్పారు.

పంజాబ్ గవర్నర్ బన్వారీలాల్ రాజీనామా



చండీగఢ్: పంజాబ్ గవర్నర్, కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్ పరిపాలనాధికారిగా ఉన్న బన్వారీలాల్ పురోహిత్ పదవులకు రాజీనామా చేశారు. శనివారం ఆయన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించారు. ''వ్యక్తిగత కారణాలతో పాటు కొన్ని ఇతర బాధ్యతలను నెరవేర్చాల్సిన దృష్ట్యా పంజాబ్ గవర్నర్ పదవితోపాటు, చండీగఢ్ పరిపాలనాధికారి బాధ్యతలకు రాజీనామా సమర్పిస్తున్నాను'' అని ఆ లేఖలో పేర్కొన్నారు. ఢిల్లీలో హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయిన మరునాడే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. పంజాబ్ గవర్నర్, చండీగఢ్ పాలనాధికారిగా 2021లో బన్వారీలాల్ బాధ్యతలు చేపట్టారు.

బలపరీక్షలో సోరెన్ పాల్గొనవచ్చు

రాంచీ: జార్ఖండ్‌లో కొత్తగా ఏర్పాటైన చంపయ్ సోరెన్ ప్రభుత్వం బలపరీక్షకు సిద్ధమైన వేళ ప్రభుత్వ సానుకూల ఉత్తర్వును రాంచీ కోర్టు వెలువరించింది. ఫిబ్రవరి ఐదో తేదీన అసెంబ్లీలో చంపయ్ సర్కార్ చేపట్టే బలపరీక్షలో పాల్గొనేందుకు ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్‌కు అనుమతినిస్తూ రాంచీలోని ప్రత్యేక కోర్టు ఉత్తర్వులిచ్చింది. జార్ఖండ్ భూకుంభకోణం ఉదంతంలో మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారని ఆరోపిస్తూ హేమంత్‌ను ఈడీ అరెస్ట్‌చేసిన సంగతి తెల్సిందే. ప్రస్తుతం ఆయన ఈడీ కస్టడీలోనే ఉన్నారు.

నేవీ చేతికి ఐఎన్ఎస్ సంధాయక్

విశాఖపట్నం: సముద్ర మార్గంలో స్మగ్లింగ్, వాణిజ్య నౌకలకు పొంచి ఉన్న సముద్ర దొంగల బెడద నుంచి నావికాదళాలను అప్రమత్తం చేసే అతపెద్ద సర్వే నౌక.. ఐఎన్ఎస్ సంధాయక్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ శనివారం జాతికి అంకితమిచ్చారు. ఆధునాతన ఈ నౌకను భారత నావికాదళంలోకి చేర్చేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం విశాఖపట్నం నావల్ డాక్‌యార్డ్‌లో జరిగింది. పోర్టులు, హార్బర్‌లు, సముద్ర మార్గాలు, తీర ప్రాంతాలు, నౌకల సురక్షిత ప్రయాణానికి అనువైన లోతైన సముద్ర జలాల పరిస్థితులు వంటి వాటిపై హైడ్రోగ్రాఫిక్ సర్వేలు చేస్తూ నౌకల రాకపోకలకు ఐఎన్ఎస్ సంధాయక్ నౌక సాయపడుతుంది. నౌకల మార్గాల్లో సముద్ర దొంగల సంచారాన్ని కనిపెట్టి అప్రమత్తంచేస్తుంది. 110 మీటర్ల పొడవైన ఈ నౌక సామర్థ్యం 3,400 టన్నులు. దీని తయారీలో వాడిన విడిభాగాలు 80 శాతం భారత్‌లో తయారైనవే.

ఆర్టీఐ నుంచి సీబీఐకి మినహాయింపు లేదు

అవినీతి తదితర సమాచారం వెల్లడించాల్సిందే: ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ: సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం పరిధి నుంచి సీబీఐకి పూర్తిగా మినహాయింపు లేదని, అవినీతి, మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు చట్టం అనుమతినిస్తుందని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. అవినీతి, మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణల సమాచారాన్ని దరఖాస్తుదారుకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేసింది.

ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు నక్సల్స్ మృతి

నారాయణ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణ్‌పూర్ జిల్లా భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. నెల్నార్ ఏరియా కమిటీ కార్యదర్శి అరబ్ అలియాస్ కమ్లేశ్, లోకల్ ఆర్గనైజేషన్ స్క్వాడ్(ఎల్‌వోఎస్)కమాండర్ సోందు సారథ్యంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు భద్రతా బలగాలు ఓర్చా పోలీస్ స్టేషన్ పరిధిలోని గోమగల్ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో శుక్రవారం గాలింపు చేపట్టారు. సాయంత్రం రెండు వర్గాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. కాల్పుల అనంతరం ఆ ప్రాంతంలో పరిశీలించగా ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలు, రెండు తుపాకులు లభ్యమైనట్లు ఒక అధికారి తెలిపారు. మృతులను గుర్తించాల్సి ఉందన్నారు.

కేంద్రం బకాయిలను మేమే ఇస్తాం: మమత

కోల్‌కతా: వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి కేంద్రప్రభుత్వం నుంచి పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి రావాల్సిన బకాయిలపై ఇక ఎవరినీ అడిగేదిలేదని, తామే చెల్లిస్తామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలపై కోల్‌కతాలో శుక్రవారం నుంచి 48 గంటల ధర్నాకు దిగిన మమత శనివారం మాట్లాడారు. ''ఇకపై మేం బీజేపీ ప్రభుత్వాన్ని దేహీ అని అడుక్కోవాలనుకోవట్లేదు. వాళ్ల భిక్ష మాకు అక్కర్లేదు. రాష్ట్రంలో ఉపాధి హామీ పనులు చేసి కేంద్రం నుంచి బకాయిల కోసం ఎదురుచూస్తున్న 21 లక్షల మంది కార్మికుల ఖాతాలకు ఆ మొత్తాలను ఫిబ్రవరి 21కల్లా మా ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఆవాస్ యోజన పథకంపైనా త్వరలో నిర్ణయం తీసుకుంటాం'' అన్నారు.

ధర్నా వద్దే మమత రాత్రి బస

ధర్నాకు దిగిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శుక్రవారం రాత్రంతా ధర్నా స్థలి వద్దే గడిపారు. అక్కడే నిద్రించి ఉదయం మార్నింగ్‌వాక్‌కు వెళ్లారు.

కేజ్రీవాల్‌కు ఢిల్లీ పోలీసుల నోటీసులు

ఢిల్లీ: ఆప్ ఎమ్మెల్యేలకు ఎర వేసేందుకు బీజేపీ ప్రయత్నించిందంటూ చేసిన ఆరోపణలకు గాను ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు శనివారం పోలీసులు నోటీసులిచ్చారు. ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను మూడు రోజుల్లో అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఐదు గంటలు హైడ్రామా జరిగింది. కేజ్రీవాల్ నివాసంలో అధికారులు తాము నోటీసులు తీసుకుంటామని చెప్పగా పోలీసులు నిరాకరించారు. సీఎంకే ఇస్తామన్నారు. చివరికి కేజ్రీవాల్ బయటకు రాగా నోటీసులిచ్చారు. మరోవైపు ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తామిచ్చిన ఐదు నోటీసులకు కేజ్రీవాల్ స్పందించలేదంటూ ఈడీ అధికారులు శనివారం అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ దివ్యా మల్హోత్రాకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఈ నెల 7వ తేదీన విచారణ చేపడతామని మేజిస్ట్రేట్ చెప్పారు.

సాక్షి విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 4 । ఫిబ్రవరి । 2024



అలరిస్తున్న హాస్యనాటికలు

విజయవాడ కల్చరల్: పీబీ సిద్ధార్థ కళాశాలలో నిర్వహిస్తున్న జాతీయ హాస్య నాటికల పోటీలు అలరిస్తున్నాయి. శనివారం కపిరాజు, బూడిద, పక్కంటి మొగుడు నాటికలు ప్రదర్శించారు.



వేడుకగా రంగుల ప్రక్రియ

జగ్గయ్యపేట: పట్టణంలోని రంగుల మండపం వద్ద తిరుపతమ్మ, సహదేవతల విగ్రహాలకు రాజర్ల వంశీయులు రంగులు దిద్దే ప్రక్రియను శనివారం వేడుకగా ప్రారంభించారు.

న్యూస్‌రీల్

14న సరస్వతీదేవిగా దుర్గమ్మ దర్శనం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): మాఘ శుద్ధ పంచమి (శ్రీపంచమి)ని పురస్కరించుకుని ఈ నెల 14న ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో వేడుకలను నిర్వహించనున్నారు. శ్రీ పంచమి నేపథ్యంలో అమ్మవారి మూలవిరాట్, ఉత్సవమూర్తి సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారు. విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించడంతో పాటు పోటీ పరీక్షల్లోనెగ్గాలని ఆశీర్వదిస్తూ అమ్మవారి పాదాల వద్ద ఉంచి పూజ చేసిన పెన్నులను ఆ రోజున వారికి పంపిణీ చేయనున్నారు. విద్యార్థులకు పంపిణీ చేసేందుకు అవసరమైన పెన్నులను భక్తులు, ఉభయదాతలు దేవస్థానానికి విరాళాలుగా అందజేయొచ్చని ఆలయ అధికారులు పేర్కొంటున్నారు. ఉత్సవ మూర్తిని దర్శించుకున్న విద్యార్థులు అందరికీ పెన్ను, అమ్మవారి పాకెట్‌సైజ్ ఫొటో, కుంకుమ ప్రసాదాలను పంపిణీ చేస్తారు. 14వ తేదీ ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యార్థులు అమ్మవారిని దర్శించుకునేందుకు అన్ని క్యూలైన్లలో అనుమతిస్తారు. విద్యార్థులు తప్పని సరిగా స్కూల్, కాలేజీ యూనిఫాం ధరించి, ఐడీ కార్డును వెంట తెచ్చుకోవాలని ఆలయ అధికారులు సూచించారు. 40 వేల మందికి పైగా విద్యార్థులు అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉంది. ఆ దిశగా దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది.

వెంకటేశ్వరునికి శేష వాహనం సమర్పణ



తిరుమలగిరి(జగ్గయ్యపేట): గ్రామంలో వేంచేసియున్న వాల్మీకోద్భవ వెంకటేశ్వర స్వామికి ఓ దాత రూ.లక్ష విలువ చేసే శేష వాహనాన్ని శనివారం సమర్పించారని ఆలయ ఈఓ దాసరి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. మండలంలోని బూదవాడ గ్రామానికి చెందిన మట్టా ప్రతాపరెడ్డి దంపతులు శేష వాహనాన్ని సామినేని విమలాభాను చేతుల మీదుగా ఆలయ చైర్మన్ భరద్వాజ్‌కు అందజేశారు. ఈ శేష వాహనాన్ని స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో వినియోగిస్తామని ఆలయ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్, పాలకవర్గ సభ్యులు చింతల నరసింహారావు, దర్శి వెంకటేశ్వర్లు, లింగగిరి రాంబాబు, కనిగిరి రమాదేవి, గ్రామ పెద్దలు రామారావు, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

96.27 శాతం మందికి పింఛన్ కానుక

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక 96.27 శాతం పంపిణీ పూర్తయింది. మొత్తం 2,39,078 మంది లబ్ధిదారులు ఉండగా, శనివారం సాయంత్రానికి 2,30,218 మందికి పింఛన్లు అందాయి. అత్యధికంగా జి.కొండూరు మండలంలో 98.24 శాతం, ఇబ్రహీంపట్నంలో 97.42, కొండపల్లి అర్బన్‌లో 97.24, విజయవాడ అర్బన్‌లో 97.17, నందిగామ అర్బన్‌లో 97.03 శాతం పంపిణీ పూర్తయింది.

హాకీ జిల్లా జట్ల ఎంపిక

విజయవాడస్పోర్ట్స్: రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ప్రాతినిధ్యం వహించే సబ్ జూనియర్ బాలురు, జూనియర్ బాలికల ఎన్టీఆర్ జిల్లా జట్లను సింగ్‌నగర్‌లోని ఏంబీపీ స్టేడియంలో శనివారం ఎంపిక చేసినట్లు జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి కె.రాజశేఖర్ తెలిపారు. ఈ ఎంపిక పోటీలకు జిల్లాలోని ఏడు నియోజక వర్గాల నుంచి వంద మంది క్రీడాకారులు హాజరయ్యారని పేర్కొన్నారు. వారిలో అత్యంత క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన వారిని జిల్లా జట్లకు ఎంపిక చేశామన్నారు. ఎంపికైన సబ్ జూనియర్ బాలుర జట్టు ఈ నెల 11 నుంచి కర్నూలులో జరిగే, జూనియర్ బాలికల జట్టు ఈ నెల 9 నుంచి శ్రీకాకుళంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తాయని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను ప్రదీప్ ఫార్మ అధినేత ఐ.ప్రదీప్ అభినందించి 40 హాకీ స్టిక్స్, 40 జతల టీ-షర్టులు, బాల్స్ ఉచితంగా అందజేశారు.

● ఏలూరు.. జనహోరు



దెందులూరు సహారా గ్రౌండ్స్‌లో సిద్ధం సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం

సమరోత్సాహం

సార్వత్రిక పోరుకు 'సిద్ధం'

- ఎన్నికల శంఖారావం **పూరించిన** సీఎం వైఎస్ జగన్
- జన సునామీని తలపిం**చిన** దెందులూరు సహారా **గ్రౌండ్స్**
- కోస్తాంధ్ర నుంచి లక్ష**లాది మంది రాక**
- మండుటెండను సైతం **లెక్కచేయని వైనం**
- అంచనాలకు మిం**చిన** జనంతో కిక్కిరిసిన **ప్రాంగణం**
- పార్టీ శ్రేణుల్లో సమరో**త్సాహం నింపిన** ముఖ్యమంత్రి ప్రసంగం
- ఏలూరు చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో సభ

కృష్ణా, గోదావరి పరవళ్లు తొక్కినట్టుగా.. కొల్లేరు ఉప్పొంగినట్టుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల శంఖారావం పూరిస్తూ ఏలూరు జిల్లా దెందులూరు వేదికగా నిర్వహించిన 'సిద్ధం' బహిరంగ సభ జన సునామీని తలపించింది.. నేల ఈనిందా.. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్టుగా పూర్వ ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. జై జగన్.. జైజై జగనన్న నినాదాలతో మార్మోగింది. మండుటెండను సైతం లెక్కచేయకుండా మధ్యాహ్నం నుంచి ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకుని జననేత రాక కోసం ఎదురుచూశారు.

సాక్షి, భీమవరం: సార్వత్రిక ఎన్నికల భేరీ మోగిస్తూ ఏలూరు జిల్లా దెందులూరులోని సహారా గ్రౌండ్స్‌లో శనివారం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ 'సిద్ధం' భారీ బహిరంగ సభకు కోస్తాంధ్రలోని పూర్వ తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల పరిధిలో 50 నియోజకవర్గాల నుంచి వందలాది బస్సులు, వేలాది కారుల్లో లక్షలాది మంది పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు తరలివచ్చారు. ఏలూరు చరిత్రలో ఇదే అతి పెద్ద సభ కావడం విశేషం. సీఎం జగన్ మధ్యాహ్నం 3.30 గంటలకు సభావేదిక వద్దకు రానుండగా గ్యాలరీల్లో కూర్చుని ఆయన్ను చూడాలన్న ఆశతో మండుటెండను సైతం లెక్కచేయకుండా మధ్యాహ్నం 12 గంటల నుంచే ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకోవడం ప్రారంభించారు. మధ్యాహ్నం 2 గంటల సమయానికి 110 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటుచేసిన గ్యాలరీలన్నీ జనంతో నిండిపోయాయి. గ్రౌండ్ ఖాళీ లేకపోవడం, అంచనాలకు మించి జనం రావడంతో మిగిలిన వారు సభా ప్రాంగణాన్ని ఆనుకుని ఉన్న జాతీయ రహదారిపై నుంచి సభను వీక్షించారు. మధ్యాహ్న సమయంలో 33 డిగ్రీలకు పైగా ఎండ ఉన్నా ప్రజలు ఏమాత్రం పట్టించుకోకుండా సీఎం జగన్ ప్రసంగాన్ని ఆద్యంతం ఆసక్తిగా ఆలకించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా దాహార్తిని తీర్చేందుకు ముందుగానే భారీ ఎత్తున గ్యాలరీల వద్ద చల్లటి మజ్జిగ ప్యాకెట్లను నాయకులు అందుబాటులో ఉంచారు.

18 నిమిషాల పాటు వాకింగ్‌వే పైనే..

మధ్యాహ్నం 3.45 గంటల సమయానికి సభా ప్రాంగణానికి చేరుకున్న సీఎం జగన్ వేదికపై ఉన్న నాయకులను పేరుపేరునా పలకరించారు. దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నేరుగా సభా ప్రాంగణం మొత్తం కవర్ చేస్తూ ఫ్యాను ఆకారంలో ఏర్పాటుచేసిన వాకింగ్‌వే పైకి చేరుకున్నారు. పది నిమిషాల పాటు ప్రజలందరికీ అభివాదం చేస్తూ వాకింగ్‌వే మొత్తం తిరగడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. ప్రసంగం అనంతరం కూడా ఆయన మరోమారు వాకింగ్‌వే మీదుగా జనం మధ్యలోకి వచ్చారు. ఎనిమిది నిమిషాల పాటు ప్రజలను పలకరిస్తూ అభివాదం చేస్తూ ఆయన ముందుకు సాగారు. ఈ క్రమంలో ఒక యువకుడు సెల్ఫీ కోసం వాకింగ్‌వే పైకి దూసుకురాగా సెక్యూరిటీ ఆపుచేసే ప్రయత్నం చేసింది. సీఎం జగన్ వారిని వారించి యువకుడిని నవ్వుతూ పలకరించి సెల్ఫీ దిగారు.

ప్రగతిని వివరిస్తూ.. కుట్రలను ఎండగడుతూ..

సీఎం జగన్ దాదాపు 70 నిమిషాల పాటు ప్రసంగించి 57 నెలల్లో కనీవినీ ఎరుగని రీతిలో పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి తెచ్చిన విప్లవాత్మక మార్పులు వివరిస్తూ.. ప్రతిపక్షాల కుట్ర రాజకీయాలను ఎండగడుతూ పార్టీ శ్రేణుల్లో సమరోత్సాహం నింపారు. 'దిగజారుడు పార్టీలన్నింటికీ జగన్ టార్గెట్, పేదల భవిష్యత్ టార్గెట్, సంక్షేమం టార్గెట్.. వారితో యుద్ధానికి నేను సిద్ధం.. మీరు సిద్ధమా..' అని సీఎం జగన్ అన్నప్పుడు 'ఎంతమంది కలిసొచ్చినా ఎదురించేందుకు మేం సిద్ధం ' అంటూ ప్రజలు నినదించారు. 'కౌరవ సేనను మరలా ఓడించేందుకు.. మరో గొప్ప విజయం సాధించేందుకు మీరు సిద్ధమా' అని సీఎం జగన్ అన్నప్పుడూ 'మేము సిద్ధమే' అంటూ గొంతెత్తారు. సీఎం జగన్ ప్రసంగిస్తున్నంతసేపూ ఈలలు, చప్పట్లతో యువకులు, మహిళలు, అభిమానులు మద్దతు పలికారు. ప్రజల ఉత్సాహం చూసి ముఖ్యమంత్రి సైతం చిరునవ్వుతో అభివాదం చేశారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా 14 ఏళ్లు పనిచేసిన చంద్రబాబు ఏనాడూ ప్రజలకు మంచి చేయకపోగా అవినీతి, అభూత కల్పనతో పాలన సాగించారని విమర్శించినప్పుడు 'నిజం' అంటూ ప్రజలు మద్దతు తెలిపారు. దుష్టచతుష్టయానికి దత్తపుత్రుడు తోడయ్యాడు.. ఒక్కరూ ఇక్కడ ఉండరూ అంతా నాన్ రెసిడెంట్ ఆంధ్రాస్ అన్నప్పుడు 'అవును' అంటూ గొంతు కలిపారు. ఇలా ఆద్యంతం సీఎం ప్రసంగం కేడర్‌లో నూతనోత్సాహాన్ని నింపింది.

సిద్ధం సభలో సీఎం ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, రాష్ట్ర మంత్రులు తానేటి వనిత, కారుమూరి వెంకటేనాగేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ, జోగి రమేష్, దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, పినిపే విశ్వరూప్, ఎంపీలు నందిగం సురేష్, కేశినేని నాని, మార్గాని భరత్, కోటగిరి శ్రీధర్, చింతా అనురాధ, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, వంగా గీత, మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని, కురసాల కన్నబాబు, ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్, ముదునూరి ప్రసాదరాజు, చిర్ల జగ్గిరెడ్డి, ఎమ్మెల్సీలు కౌరు శ్రీనివాస్, జయమంగళం వెంకటరమణ, తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, చెరుకువాడ శ్రీరంగనాథరాజు, దూలం నాగేశ్వరరావు, తెల్లం బాలరాజు, మేకా వెంకటప్రతాప్ అప్పారావు, పుప్పాల వాసుబాబు, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, ఏలూరు, నరసాపురం పార్లమెంట్ సమన్వయకర్తలు కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, గూడూరి ఉమాబాల, పాలకొల్లు, చింతలపూడి సమన్వయకర్తలు గుడాల గోపి, కంభం విజయరాజు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.



మేము సైతం సిద్ధం



అభిమాన తరంగం.. వాకింగ్ వేపై నడుస్తూ అభివాదం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి




సిద్ధం అంటున్న వైఎస్సార్ సీపీ విజయవాడ పశ్చిమ ఇన్‌చార్జ్ షేక్ ఆసీఫ్



విజయవాడ నుంచి బస్సులో సిద్ధం సభకు వెళ్తున్న ఎమ్మెల్సీ రుహుల్లా, ఎమ్మెల్యే వెలంపల్లి, డెప్యూటీ మేయర్ శ్రీశైలజ

నాటక రంగానికి విజయభాస్కర్ కృషి వెలకట్టలేనిది



విజయవాడ సిద్ధార్థ కళాశాల ఆటోరియంలో కపిరాజు నాటిక ప్రదర్శిస్తున్న కళాకారులు



కబీర్ దాస్ స్మారక పురస్కారాన్ని ప్రముఖ రంగస్థల రచయిత దీర్ఘాసి విజయభాస్కర్‌కు అందజేస్తున్న కందిమళ్ళ సాంబశివరావు తదితరులు

విజయవాడ కల్చరల్: తెలుగు నాటక రంగానికి నాటక రచయిత, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని నాటక పరిశోధకుడు కందిమళ్ల సాంబశివరావు అన్నారు. సుమధుర కళానికేతన్ 50వ వార్షికోత్సవాల సందర్భంగా మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ కళాశాలలో నిర్వహిస్తున్న 26 వ జాతీయ హాస్యనాటికల పోటీలు ముగింపు దశకు చేరుకున్నాయి. శనివారం నాటి కార్యక్రమంలో కళానికేతన్ నిర్వాహక సంఘ సభ్యుడు శనగల కబీర్‌దాసు స్మారక పురస్కారాన్ని నాటక రచయిత కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారాల గ్రహీత డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్‌కు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కందిమళ్ల సాంబశివరావు మాట్లాడతూ విజయభాస్కర్ భాషా సాంస్కృతిక శాఖ అధికారిగా పనిచేస్తున్న సమయంలో ఎందరో మరుగున పడిన నటులు, నాటకాలను వెలుగు లోకి తీసుకువచ్చారని చెప్పారు. సూత రంగస్థలి పేరుతో పరిశోధనా గ్రంథం వెలుగులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. పురస్కార గ్రహీత డాక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ తెలుగు నాటక రంగానికి పూర్వవైభవం తీసుకురావాల్సిన అవసరముందన్నారు. సత్కార కార్యక్రమంలో సుమధుర కళానికేతన్ అధ్యక్షుడు సామంతపూడి నరసరాజు, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఎంసీ దాస్, సుమధుర కళానికేతన్ క్యారదర్శి భాస్కర శర్మ, కళారంగ ప్రముఖుడు గోళ్ళ నారాయణరావు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రదర్శనగా న్యూమోడరన్ ఆర్ట్స్ థియేటర్ వారి కపిరాజు నాటకం ప్రదర్శించారు. రచన దర్శకత్వం డాక్టర్ ఎమ్ఎస్ చౌదరి. పోటీ నాటికలుగా పక్కంటి మొగుడు, బూడిద, కలిసుంటే నాటికలను ప్రదర్శించారు. ఉదయం నాగార్జున విశ్వవిద్యాలయం, సుమధుర కళానికేతన్, పీబీ సిద్ధార్థ కళాశాల సౌజన్యంతో యువత–నాటక రంగ సృజనాత్మకత అంశంపై సెమినార్ నిర్వహించారు. యూనివర్సిటీ డీన్ భూషణ నాటక రంగంలోని మెలకువలను గురించి వివరించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న యూత్ అడ్వాన్స్‌మెంట్ టూరిజం అండ్ కల్చర్ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రద్యుమ్న

పెనమలూరు: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఏపీ యూత్ అడ్వాన్స్‌మెంట్ టూరిజం అండ్ కల్చర్ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రద్యుమ్న అన్నారు. కానూరులోని స్కాట్ స్పైన్ అంతర్జాతీయ పాఠశాలలో శనివారం ఎస్ టు ఎస్ ఫియా చాంపియన్ షిప్ లీగ్ 2024ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించే విధంగా యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వీరమాచినేని వంశీకృష్ణ, అకడమిక్ డైరెక్టర్ వీరమాచినేని శాంతి, సీఈవో జాహ్నవి, ప్రిన్సిపాల్ చలసాని ప్రతిమ పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (SAMB-II), హైదరాబాద్

1వ అంతస్తు, డి.నం.3-4-1013/A, 1వ అంతస్తు, CAC, TSRTC బస్‌స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్.

టెలిఫోన్: 040-23147100 నుండి 23147107, ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in

అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ బి. కృష్ణమోహన్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్

ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in, సెల్ నం: + 91 8919574216

అనుబంధం - IV A [రూల్స్ 8 (6) మరియు 9(1) కు నిబంధనలు చూడండి]

ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

...అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏముున్నదో అదే" ప్రాతిపదికన 23-02-2024న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత/ గ్యారంటార్లు/ తనఖాదారులకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తి వివరణ

ఆస్తి ఐడి: SBIN183592607202

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, పటమట వద్ద నమోదైన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.4233/2003, తేది: 11.12.2003 ప్రకారం శ్రీ యడ్లపల్లి వెంకట శేషారావు తండ్రి స్వర్గీయ వై. నారాయణ రావుకు చెందిన ఆంధ్రప్రదేశ్, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, కొత్త అసెస్‌మెంట్ నం.223604 (పాత అసెస్‌మెంట్ నం.26249), కొత్త మున్సిపల్ వార్డు నం.28సి, పటమట వద్దగల సర్వే నం.71/2లోని ఏసీ షీట్ రూఫ్‌తో చిన్నషెడ్డు కలిగిన వాస్తవంగా 556.05 చ.గజాల విస్తీర్ణం (రిజిస్టర్డ్ సేల్ డీడ్ ప్రకారం - 562 చ.గజాలు) నం.40-12-1 కలిగిన నివాస ఇల్లు ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు: తూర్పు: పటమటలంక బజారు, పశ్చిమం: మణికొండ వెంకటేశ్వర రావు మరియు నారాయణం వెంకట హనుమాచార్యులు ఆస్తి, ఉత్తరం: యెనుగ శంకరరావు మరియు శ్రీ కోగంటి బాబూరావు ఆస్తి, దక్షిణం: ఉమ్మడి పాదబాట హక్కుతో సొంత బజారు.

రిజర్వు ధర, బయానా మరియు వేలం తేది మరియు సమయం వివరాలు:

క్ర. సం.	వేలం తేది & సమయం	రిజర్వు ధర, ఇంతకంటే తక్కువకు ఆస్తి విక్రయించబడదు (రూ.లలో)	బయానా (రూ.లలో)	బిడ్ ఇంక్రిమెంట్ (రూ.లలో)
1	23-02-2024 ఉ.11:00 గం. నుండి మ.12:00 గం.	3,60,00,000.00	36,00,000.00	1,00,000.00

బిడ్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది: 22-02-2024 సా. 05:00 గం. వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: ఏదేని రోజున 22-02-2024 వరకు మ.12:00 గం. నుండి సా.04:00 గం. మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్‌తో

బయానా చెల్లింపు: కాగోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు https://ibapi.in ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp) లో తమంతట తాము నమోదు చేసుకోవలెను. బిడ్డర్ల రిజిస్ట్రేషన్ కోసం మూడు పనిదినములు పడుతుంది కనుక వేలం తేదీకి తగినంత ముందుగా బిడ్డర్లు తమంతట తాము నమోదు చేసుకోవలెను. కాగోరు బిడ్డరు, తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్ దాఖలు చేయవలెను.

తనిఖీ మరియు ఏవేని స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారి కమ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ బి. కృష్ణమోహన్, సెల్ నం. 8919574216 లేదా బ్యాంక్ ఆమోదిత రిజల్యూషన్ ఏజెంట్ మెసర్స్ తిరుమల ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ రికవరీ ఏజెన్సీ వారిని సెల్ నం. 9948739933, 9959416251లో సంప్రదించవచ్చును.

గమనిక: ఇ-వేలం తేదీలోగా బకాయిలు పూర్తిగా తిరిగి చెల్లించకపోతే పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (a) http://bank.sbi/ www.sbi.co.in (b) https://ibapi.inhttps://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి.

తేది: 30.01.2024 ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM Branch-II, కాచిగూడ, హైదరాబాద్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank

భీమడోలు బ్రాంచ్ (00451)

భీమడోలు, ఏలూరు జిల్లా, ఆం.ప్ర.. ఫోన్ : 9324500451

స్వాధీనత ప్రకటన రూల్ 8 (1) (స్థిరాస్తి కొరకు)

[illegible] యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమడోలు బ్రాంచ్ (00451) ... తేది.19.10.2023న డిమాండ్ నోటీసు జారీ చేయటమైనది. ... రూ.46,05,914.00 ... తేది.30.01.2024 ... [illegible]

తేది : 30.01.2024 ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank

విజయవాడ బ్రాంచ్

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 54/2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు

[illegible]

050631010006491	రూ.3,00,00,000/-	రూ.2,67,60,599.40

[illegible]

క్యాన్సర్ కణితికి అరుదైన శస్త్ర చికిత్స

లబ్బీపేట(విజయవాడతూర్పు): అరవై ఏళ్ల రోగి ఎడమ భుజం, దిగువ మెడ ప్రాంతంలో అల్సరో ప్రొలిఫెరేటివ్ కణితి(భారీ క్యాన్సర్ కణితి)ని అమెరికన్ ఆంకాలజీ వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సతో విజయవంతంగా తొలగించారు. ఈ సందర్భంగా రోగి శస్త్ర చికిత్స వివరాలను సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ విజయ్ కోడూరు వివరించారు. విజయవాడకు చెందిన 60 ఏళ్ల వృద్ధునికి 2015లో భుజంపై కణితి రావడంతో శస్త్ర చికిత్స చేసి తొలగించారు. అది మరలా పునరావృతమై ప్రాణాంతక పెరిఫెరాల్ నెర్వ్ షీత్ ట్యూమర్‌తో రోగి బాధపడుతున్నట్లు నిర్ధారించామని తెలిపారు. లింబ్ సాల్వేజ్ సర్జరీగా పిలిచే అత్యంత క్లిష్టమైన ఫ్లాప్ రీకన్‌స్ట్రక్షన్ ఆపరేషన్‌ను నిపుణులైన ఆంకాలజిస్టుల బృందం విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం రోగి కీమోథెరపీలో ఉన్నట్లు తెలిపారు.

7 నుంచి మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ సమావేశాలు

కృష్ణలంక(విజయవాడతూర్పు): గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 7వ తేదీ నుంచి ఆరు రోజుల పాటు మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూవీ కృష్ణయ్య తెలిపారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవ భవన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఎఫ్ఎంఆర్ఏఐ జనరల్ కౌన్సిల్ సమావేశాలు 7వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభమై 9వ తేదీ వరకు జరుగుతాయన్నారు. రాష్ట్ర మహాసభలు 9వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై 11వ తేదీ వరకు జరుగుతాయన్నారు. రైట్ టు హెల్త్ అనే నినాదంతో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు.

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1

తే.01/3334/2023, తేది: 29-01-2024

తే.1-4-2024 నుండి 31-3-2025 వరకు అనగా సం॥ర కాలపరిమితికి 1) పూలు, పూల దండలు సప్లయి, ప్రత్యేక పూల అలంకరణ కొరకు 2) వస్తువులు సప్లయి కొరకు 3) పండ్లు, పండ్ల రసములు, తమలపాకులు వగైరా సప్లయి కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ / సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. వివరములకు https://tender.apeprocurement.gov.in లో A.P. Endowments Department నందు చూడగలరు. బిడ్ డౌన్ లోడింగ్ ప్రారంభ తేది / సమయం: 05-02-2024 ఉ. 11 గం॥ల నుండి, బిడ్ డౌన్ లోడింగ్ ముగింపు తేది/సమయం: 21-02-2024 మ. 1 గం॥ వరకు. వివరములకు సెల్: 9309668157 ను సంప్రదించగలరు.

ఆర్జిత సేవ, పరోక్ష సేవా మరియు వివరములు కొరకు https:// kanakadurgamma.org నందు చూడగలరు.

కర్నాటి రాంబాబు, చైర్మన్, ధర్మకర్తల మండలి — కె.ఎస్. రామారావు, డిప్యూటీ కలెక్టర్ మరియు కార్యనిర్వహణాధికారి

MUNICIPAL ADMINISTRATION DEPARTMENT

PEDANA MUNICIPALITY

E- PROCUREMENT NOTICE

Name of the work: Providing CC Roads and CC Drains in Various wards of Pedana Municipality under GGMP (2nd call)-(14 works).

Estimate Contract Value: - **Rs.59,86,712/-**

Last date/Time of receipt of tender : 09/02/2024 at 5:00 PM

Name and Address of the Municipal Commissioner: Municipal Commissioner, Pedana municipality, PIN Code No: 521366 Fax: 08672-248639

Further details can be seen @ e procurement market place ***http://tender.apeprocurement.gov.in***

Sd/- **B. MAHENDRA,** Commissioner, Pedana Municipality.

పొట్ట కూటి కోసం వచ్చి...

కృష్ణలంక(విజయవాడతూర్పు): లారీ ఢీకొని ఓ కార్పెంటర్ దుర్మరణం పాలైన ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఉత్తరప్రదేశ్‌కు చెందిన విక్రం చౌహాన్(20) కార్పెంటర్ పని నిమిత్తం శనివారం సాయంత్రం నగరానికి వచ్చాడు. అదే ప్రాంతానికి చెందిన అతని స్నేహితుడు పింటు చౌహాన్ కూలి పనులు చేసుకుంటూ రాణిగారితోటలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నాడు. పింటు రైల్వేస్టేషన్‌కు వెళ్లి విక్రంను తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని తన ఇంటికి బయలుదేరాడు. రాత్రి 10 గంటల సమయంలో నేతాజీ వంతెన సమీపంలోని సాయిబాబా గుడి వద్దకు చేరుకోగానే వారధి వైపు నుంచి బెంజిసర్కిల్ వైపు వెళ్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ద్విచక్ర వాహనంపై నుంచి ఇద్దరు కిందపడిపోగా, తీవ్ర రక్తస్రావమైన విక్రం అక్కడికక్కడే మృతి చెందాడు. పింటు స్వల్ప గాయాల పాలయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. లారీని స్వాధీనం చేసుకుని లారీ డ్రయివర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

క్లుప్తంగా

రేపు ఉచిత వైద్యశిబిరం

ఆటోనగర్(విజయవాడతూర్పు): లయన్స్ క్లబ్ ఆఫ్ ఆటోనగర్ జెమ్స్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్టు ఆ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ తెలిపారు. ప్రసాదంపాడులోని ప్రైవేట్ కల్యాణ మండపం సమీపంలోని ఖాళీ స్థలంలో జరిగే వైద్యశిబిరంలో ప్రముఖ వైద్యు లు దంత, కంటి, గుండె, క్యాన్సర్ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను ఇస్తారని చె ప్పారు. లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ శ్రీకాంతి ఆధ్వర్యంలో జరిగే ఈ వైద్యశిబిరాన్ని విజయవాడ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 98663 83383, 93929 88777 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌పై శిక్షణ



లబ్బీపేట(విజయవాడతూర్పు): నలంద డిగ్రీ కళాశాలలో ఫెవిక్రిల్ అండ్ పిడిలైట్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు వర్క్‌షాపు నిర్వహించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనురాధ తెలిపారు. ఈ వర్క్‌షాపులో 30 మంది విద్యార్థులు పాల్గొనగా వారికి ఎస్.రాధ, చందన లేఖలు పలు అంశాల్లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఫ్యాబ్రిక్ పెయింటింగ్ తదితర అంశాల తయారీపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

విలువిద్య పోటీల్లో విద్యార్థికి రజత పతకం




విలువిద్యలో రజత పతకం సాధించిన త్రినాథ్ చౌదరి (వృత్తంలోని వ్యక్తి)

లబ్బీపేట(విజయవాడతూర్పు): చెన్నైలో జనవరి 19 నుంచి 31 వరకు జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్ విలువిద్య పోటీల్లో నలంద విద్యానికేతన్ విద్యార్థి పెండ్యాల త్రినాథ్ చౌదరి రజత పతకం సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ మాదల పద్మజ తెలిపారు. తమ పాఠశాలలో 12వ తరగతి చదువుతున్న త్రినాథ్ చౌదరి ప్రతిష్ఠాత్మకమైన విలువిద్య కాంపౌండ్ మిక్స్‌డ్ విభాగంలో జాతీయ స్థాయిలో రజత పతకం సాధించడం హర్షణీయమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ త్రినాథ్ చౌదరికి అభినందనలు తెలిపారు.

భర్త, పిల్లల అదృశ్యంపై కేసు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): తన భర్త, పిల్లలు కనిపించడం లేదంటూ వివాహిత కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపేట బంగారయ్య కొట్టు కొండ ప్రాంతానికి చెందిన రాయిపల్లి మేరీ, శ్యామ్‌లు భార్యాభర్తలు. శ్యామ్ ఆటో నడుపుకుని జీవనం సాగిస్తుంటాడు. వీరికి నిఖిత మహాలక్ష్మి (12), గీత (10) సంతానం. ఈ నెల 1వ తేదీన భార్యాభర్తలిద్దరికీ చిన్న గొడవ జరిగింది. అయితే మరుసటి రోజు ఉదయం మేరీ ఇద్దరు పిల్లలను స్కూల్ వద్ద దింపి తాను ఇంటికి వచ్చేసింది. సాయంత్రం ఇద్దరు పిల్లలు ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెంది స్కూల్‌కు ఫోన్ చేసింది. శ్యామ్ సాయంత్రం వచ్చి పిల్లలను తీసుకుని వెళ్లినట్లు టీచర్ చెప్పడంతో ఆందోళనతో వెతికినా ప్రయోజనం లేకపోయింది. దీంతో తన భర్త, పిల్లలు కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

పుస్తక సమీక్షలో విద్యార్థిని ప్రతిభ



చిన్మయి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జాతీయ స్థాయి పుస్తక సమీక్ష పోటీలలో విజయవాడ విద్యార్థిని విజేతగా నిలిచింది. వురిమళ్ల ఫౌండేషన్, ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. సుధామూర్తి రచించిన 'త్రీ థౌజెండ్ స్టిచెస్' పుస్తకాన్ని ముంజులూరి కృష్ణకుమారి 'మూడువేల అల్లికలు'గా తెలుగులో అనువదించారు. సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి పి.చిన్మయి ఈ పుస్తకంపై సమీక్ష చేసి ప్రతిభను చాటుకుంది. ప్రతిభ కనబరచిన విద్యార్థిని పాఠశాల అధ్యాపకులు అభినందించారు.

ఆమోదం పూర్తి.. ఇక ఆచరణే

- రూ.20 కోట్లతో అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం
- మూడు సర్కిళ్ల పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళిక
- శివారు ప్రాంతాల్లో సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం



కౌన్సిల్ సమావేశం (ఫైల్)

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగర పాలక సంస్థ పాలకవర్గం నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించింది. నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలోని 64 డివిజన్లలో మౌలిక వసతుల కల్పన, వాటి నిర్వాహణ, నూతన ఆవిష్కరణలు అమలు చేయటానికి చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఇటీవల జరిగిన నగరపాలక సంస్థ కౌన్సిల్‌లో ఆయా ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి సరఫరా, కొండప్రాంతాల అభివృద్ధి తదితర పనులకు రూ.12.16 కోట్లు వెచ్చించేందుకు ఆమోదం తెలిపింది. ఆ మేరకు ఆయా ప్రాంతాల్లో నిర్వహించనున్న పనుల వివరాలు..

నగరంలో జరుగనున్న అభివృద్ధి పనులు..

- 34వ డివిజనన్‌లోని ఎర్రకట్ట జంక్షన్ నుంచి లోటస్ ల్యాండ్‌మార్క్ వరకు 5వ లైన్ సీసీ రోడ్డు వేసేందుకు రూ.60 లక్షలు.
- 37వ డివిజన్‌లోని జెండా చెట్టు సెంటర్ నుంచి హిందూ హైస్కూల్ వరకు రూ.63.12 లక్షలతో బీటీ రోడ్డు.
- బుడమేరు కట్టవెంబడి సీకే రెడ్డి రోడ్డును వెడల్పు చేయటంతోపాటు అయోధ్యనగర్ సూర్యా కాలనీ రోడ్డు నిర్మించేందుకు రూ.72.56 లక్షలు కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుంచి నిధులను ఖర్చు చేసేందుకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు.
- 36వ డివిజన్ హనుమాన్ పేట మచ్చ నరసయ్య వీధి, నంబూరు గోపాలరావు, తిరుమలరావు వీధి, కోటా నాగభూషణం వీధి బీటీ రోడ్డు నిర్మించేందుకు రూ.69.90 లక్షలు కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుంచి నిధులు వెచ్చింననున్నారు.
- 44వ డివిజన్‌లోని ఆర్ఆర్‌నగర్‌లోని వాటర్ ట్యాంక్ వద్ద ఆర్‌సీసీ రిటైనింగ్ వాల్, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.47.41 లక్షలు నిధులు వెచ్చించేందుకు కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు.
- 64వ డివిజన్‌లోని కుందావారి కండ్రిలో సొసైటీ బ్యాంక్ నుంచి కర్మల భవనం వరకు రూ.30.9 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి వీఎంసీ జనరల్ ఫండ్స్ నుంచి నిధులు వెచ్చించనున్నారు.
- 30వ డివిజన్ బుడమేరు కట్ట వద్ద అల్లూరి సీతారామరాజు బ్రిడ్జి నుంచి దేవీ నగర్ రైల్వే లైన్ వరకు రోడ్డు ఆక్రమణకు గురవ్వకుండా స్థానికంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయటానికి రూ.47.51 లక్షలు వీఎంసీ జనరల్‌ఫండ్స్ నుంచి నిధులు వెచ్చించనున్నారు.
- సర్కిల్–2 పరిధిలోని భగత్‌సింగ్‌నగర్ రోడ్డు, బీఆర్‌టీఎస్ రోడ్డు, ఫుడ్‌జంక్షన్ నుంచి అజిత్‌సింగ్ నగర్‌ను కలిసే అల్లూరి సీతారామరాజు రోడ్డు మరమ్మతులకు గురైనందున ఈ రోడ్డును హాట్‌మిక్సింగ్ బీటీ రోడ్డు వేయటానికి రూ.45.51 లక్షలకు కౌన్సిల్ తీర్మానం చేసింది.
- 30వ డివిజన్‌లోని మధ్యకరకట్ట మెయిన్‌రోడ్డును బీటీరోడ్డు ప్యాచ్ వర్క్ చేయటానికి రూ.30.92 లక్షలు నిధులు కార్పొరేషన్ ఖర్చు చేస్తుంది.
- కృష్ణలంక 20వ డివిజన్‌లోని సత్యంగారి దొడ్డి నుంచి వెళ్లే రోడ్డు నిర్మాణానికి రూ.22.18 లక్షలు కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుంచి నిధులు వెచ్చించనున్నారు.
- 2వ డివిజన్‌లో కోతమిషన్ రోడ్డు నిర్మాణానికి రూ.25.90 లక్షలు కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుంచి నిధులు ఖర్చు చేయనున్నారు.

డ్రెయినేజీ పైపులైన్ల ఏర్పాటుకు..

- ముత్యాలంపాడు డీపీ (డ్రైనేజీ పంపింగ్) స్టేషన్ నుంచి అజిత్‌సింగ్ నగర్ ఎస్టీపీ వరకు వెళ్లే సీవేజ్ పైపులైను పాతవి తొలగించి కొత్తవి ఏర్పాటుకు రూ.1.9 కోట్లు నిధులు వెచ్చించనున్నారు.
- దేవీనగర్ డీపీ స్టేషన్ నుంచి రైల్వే ట్రాక్ కిందగా జీవీఆర్ నగర్ వరకు ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ తరచూ లీకవుతున్నందున పాతపైపులైన్లు తొలగించి కొత్తవి ఏర్పాటుకు రూ.1.4 కోట్లు నిధులు ఖర్చు చేస్తున్నారు.
- గిరిపురం డీపీ స్టేషన్ నుంచి సీతారామపురం డీపీ స్టేషన్ వరకు వెళ్లే సీవేజ్‌లైన్ కొత్తవి ఏర్పాటుకు రూ.1.9 కోట్లు నిధులను కార్పొరేషన్ వెచ్చించనుంది.
- 22వ డివిజన్ దోబీఖానా డీపీ స్టేషన్ నుంచి 20వ డివిజన్ కృష్ణలంక డీపీ స్టేషన్ వరకు 30 ఏళ్ల క్రితం వేసిన పైపులు మార్చి నూతన పైపులైన్లు వేసేందుకు రూ.98.62 కోట్లు వీఎంసీ సాధారణ నిధుల నుంచి ఖర్చు చేయనున్నారు.

తాగునీటి సరఫరాకు..

- పులిచింతల నుంచి కృష్ణానదికి రా వాటర్ ఎక్కువగా రావటంతో నీటిలో టీడీఎస్ (టోటల్ డిసాల్వ్ సాలిడ్స్) అధికంగా ఉండటంతో సాధారణం కంటే అధికంగా ఫిల్టరేషన్ ప్లాంట్‌కు లోడు ఎక్కువగా అవుతుంది. ఈ నేపథ్యంలో నగరంలోని తాగునీటి సరఫరాకు సమస్య ఉత్పన్నవుతుంది. ఇందులోని 45 ఎంఎల్‌డీ ప్లాంట్‌లో ఉన్న 3,4,5,6 బేడు ఫిల్టర్ మీడియాను మార్చేందుకు అయ్యే రూ.36.12 లక్షలు కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుంచి నిధులు వెచ్చించనున్నారు.

వైఎస్సార్ సీపీ హయాంలోనే నగరం అభివృద్ధి

గత ప్రభుత్వం నగరాభివృద్ధిని గాలికి వదిలేసింది. వైఎస్సార్ సీపీ హయాంలోనే నగరంలోని ఆయాప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయి. 30 ఏళ్లక్రితం వేసిన డ్రెయినేజీ పైపులైన్లను మార్చటంలో కూడా గత పాలకులు విఫలమయ్యారు. శివారు ప్రాంతాలకు తాగునీరు, డ్రెయినేజీలు, రోడ్లు వేయటానికి మేం ప్రాధాన్యతను ఇస్తున్నాం.

–రాయన భాగ్యలక్ష్మి, మేయర్, వీఎంసీ

6 నుంచి విజయవాడలో భారత్ రంగ్ మహోత్సవ్

భవానీపురం(విజయవాడపశ్చిమ): నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్ఎస్‌డీ), ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యాన 23వ భారత్ రంగ్ మహోత్సవ్‌లో భాగంగా ఈ నెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఇంటర్నేషనల్ థియేటర్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియ పేరుతో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వివిధ భాషల నాటకాలు ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వర్చ్యువల్ విధానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ఎస్‌డీ డైరెక్టర్ చిత్తరంజన్ త్రిపాఠి, అధ్యాపకులు వివేక్ ఇమ్మానేని మాట్లాడారు. భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ స్వయం ప్రతిపత్తి సంస్థ అయిన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా దేశంలో రంగస్థల కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు భారత్ రంగ్ మహోత్సవ్, ప్రాగ్ జ్యోతిష్ ఫెస్టివల్, పూర్వోత్తర్ రాష్ట్రీయ నాట్య సమారోహం, జష్న్–ఎ–బచపన్/బాల సంగం, క్లాసికల్ థియేటర్ ఫెస్టివల్స్ వంటి వివిధ థియేటర్ ఫెస్టివల్స్ కూడా నిర్వహిస్తుందని వివరించారు. ఈ ఫెస్టివల్స్‌లో భాగంగా ఎన్ఎస్‌డీ దేశ విదేశాల నుంచి 100 నాటకాలును ఎంపిక చేసి దేశంలోని వివిధ నగరాల్లో ఈ నెల 21 వరకు ప్రదర్శనలు నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఈ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ థియేటర్ ఫెస్టివల్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో దేశ విదేశాల్లోని ప్రముఖ నాటక దర్శకులు రూపొందించిన ఆరు నాటకాలను రోజూ సాయంత్రం 6.30 గంటల నుంచి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

వృత్తి విద్యా కోర్సులతో ఉపాధి



మాట్లాడుతున్న సుధాకర్

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): వృత్తి విద్యా కోర్సులను నేర్చుకున్న యువత సొంతంగా చిన్న తరహా పరిశ్రమలు స్థాపించి, మరికొంత మందికి ఉపాధి చూపించవచ్చని ఎన్టీఆర్ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఏ.సుధాకర్ చెప్పారు. స్థానిక మధుచౌక్‌లోని మొగల్ ఎగ్జిబిషన్ హాలులో జనశిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా ఉత్సవ్–2024ను సుధాకర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ యువతలో స్కిల్స్‌ను పెంచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా స్కిల్ హాబ్స్ నిర్వహిస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. నైపుణ్యాలు పెంచుకుంటే ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వృత్తి విద్యా కోర్సులను నేర్చుకున్న ప్రతి ఒక్కరికీ ఉపాధి లభిస్తోందన్నారు. జనశిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోర్సులు యువతకు స్వయం ఉపాధికి ఎంతగానో దోహదం చేస్తున్నాయని చెప్పారు. మహిళలు తయారు చేసిన వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడానికి జనశిక్షణ సంస్థాన్ ప్రత్యేకంగా మహిళా ఉత్సవ్ నిర్వహించడం అభినందనీయమన్నారు. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.శాంతన మాట్లాడుతూ స్కిల్ హబ్, పీఎంకేవీవై ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను అర్హులైన యువతీ యువకులు ఉపయోగించుకోవాలన్నారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని చెప్పారు. జనశిక్షణ సంస్థాన్ చైర్‌పర్సన్ నాగళ్ళ విద్యాకన్నా మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా తమ సంస్థ ఆధ్వర్యంలో యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామని, శిక్షణ పొందిన అనేక మంది సొంతంగా చిన్నతరహా పరిశ్రమలు స్థాపించి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నారని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఏ.పూర్ణిమ మాట్లాడుతూ 50కి పైగా స్టాల్స్ ఈ మహిళా ఉత్సవ్‌లో ఉన్నాయన్నారు. ఈ నెల 11 తేదీ వరకు ప్రతి రోజూ మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ మహిళా ఉత్సవ్ జరుగుతుందన్నారు. జనశిక్షణ సంస్థాన్ సిబ్బంది పాల్గొన్నారు.

'సిద్ధం' సభకు తరలిన వైఎస్సార్ సీపీ శ్రేణులు



దెందులూరు సభకు వెళుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



బస్సులను ప్రారంభిస్తున్న 18వ డివిజన్ కార్పొరేటర్ వెంకట సత్యనారాయణ



సిద్ధం సభకు తరలి వెళ్తున్న కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి, పార్టీ శ్రేణులు

ఆటోనగర్(విజయవాడతూర్పు): ఏలూరు జిల్లా దెందులూరు 'సిద్ధం' సభకు డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు తరలివెళ్లారు. 15వ డివిజన్ నుంచి కార్యకర్తలు ఉదయం 8గంటలకు స్వచ్ఛందంగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా బెల్లం దుర్గ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మరలా వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఆళ్ల చెల్లారావు, డివిజన్ పెద్దలు పాల్గొన్నారు.

కృష్ణలంక(విజయవాడతూర్పు): రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు శనివారం ఏలూరులో జరిగిన సిద్ధం బహిరంగ సభకు రాణిగారితోట నుంచి భారీ సంఖ్యలో వైఎస్సార్ సీపీ శ్రేణులు తరలి వెళ్లారు. వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ ఆదేశాల మేరకు 18వ డివిజన్ నుంచి స్థానిక కార్పొరేటర్, ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు బస్సులు, కార్లు, బైక్‌ల ద్వారా స్వచ్ఛందంగా ర్యాలీగా తరలి వెళ్లారు. వెంకట సత్యనారాయణ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. 17వ డివిజన్ నుంచి స్థానిక కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు సిద్ధం సభకు తరలి వెళ్లారు.

వైభవాన్ని చాటుతున్న సంగీత కచేరీలు



త్యాగరాజ స్వామి కృతులను గానం చేస్తున్న వేమూరి విశ్వనాథ్

విజయవాడ కల్చరల్: సంగీత సన్మండలి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహిస్తున్న సద్గురు త్యాగరాజ స్వామి ఆరాధానా సంగీతోత్సవాలు సంగీత కళాశాలలో ఆరో రోజు అత్యంత వైభంగా సాగుతున్నాయి. శనివారం నాటి కార్యక్రమంలో ప్రముఖ సంగీత విద్వాంసులు వేమూరి విశ్వనాథ్, అంజనా సుధాకర్, పసుమర్తి పావని, గుండూరి సాయి కృష్ణ కౌశిక్, కృష్ణప్రియ, పద్మశ్రీ , కే అంజనా సుగాత్రి, పీ జయతి, లంక తేజస్వి త్యాగరాజ స్వామి రచించిన త్యాగరాజ స్వామి కృతులను గానం చేశారు. శివానీ, హనుమంతరావు, గండూరి శ్రీనివాసమూర్తి, ఆర్. సుధాకర్ వాద్య సహకారం అందించారు. సంగీత సన్మండలి అధ్యక్షుడు మోదుమూడి సుధాకర్ మాట్లాడుతూ ఆఖరిరోజైన ఆదివారం ఉదయం త్యాగరాజ స్వామి రచించిన పంచరత్న కృతుల గోష్టి గానం ఉంటుందని తెలిపారు. రాత్రి 8 గంటలకు ఉత్సవ సంప్రదాయ కీర్తనలతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు పారుపల్లి సుబ్బరాయ ఫల్గుణ్, ఉపాధ్యక్షుడు జొన్నవిత్తుల ప్రభాకర శాస్త్రి, కోశాధికారి గండూరి రమాసత్యనారాయణ పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులపై అవగాహన ఉండాలి

4వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి పి.రాజారాం



విద్యార్థినికి పుస్తకాన్ని అందజేస్తున్న జడ్జి రాజారాం

పటమట(విజయవాడతూర్పు): రాజ్యాంగ హక్కులను రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ సాధన చేయాలని 4వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి పి.రాజారాం అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ మానవత నగర శాఖ ఆధ్వర్యంలో శనివారం పటమట కేబీసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చట్టాలు హక్కులపై న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బాలలు విద్యా హక్కు చట్టం, లింగ నిర్ధారణ నిషేధ చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం, ఓటు హక్కు, సమాచార హక్కు చట్టం వంటివి ఉన్నాయని వివరించారు. మానవత సంస్థ ప్రాంతీయ అధ్యక్షుడు చెరుకూరి బాబు మాట్లాడుతూ అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని లక్ష్య సాధన కోసం అడుగులు ముందుకు వేయాలన్నారు. అనంతరం ప్రతిభా పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించారు. దావులూరి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వేమూరు బాబురావు, యశోద, న్యాయవాది పగిడి రాము పాఠశాల ప్రధాన అధ్యాపకులు మున్నంగి సీతారెడ్డి అధ్యాపకులు వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

ముగిసిన జిల్లాస్థాయి పోటీలు



కబడ్డీ క్రీడాకారులకు ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

విజయవాడస్పోర్ట్స్: ఆడుదాం ఆంధ్రా ఎన్టీఆర్ జిల్లాస్థాయి పోటీలు శుక్రవారం రాత్రి ముగిశాయి. క్రికెట్, బ్యాడ్మింటన్(డబుల్స్), వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడాంశాల్లో మూడు రోజుల పాటు ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్, దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరిగాయి. తిరువూరు, జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, విజయవాడ తూర్పు నియోజకవర్గాల జట్లు ఈ పోటీలకు ప్రాతినిధ్యం వహించాయి. క్రికెట్ పురుషుల విభాగంలో విజయవాడ తూర్పు, విజయవాడ సెంట్రల్, జగ్గయ్యపేట జట్లు, మహిళల విభాగంలో విజయవాడ తూర్పు, సెంట్రల్, తిరువూరు జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నాయి. కబడ్డీ పురుషుల విభాగంలో జగ్గయ్యపేట, విజయవాడ తూర్పు, నందిగామ, మహిళల విభాగంలో మైలవరం, విజయవాడ సెంట్రల్, తిరువూరు, బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో విజయవాడ తూర్పు, తిరువూరు, నందిగామ, మహిళల విభాగంలో జగ్గయ్యపేట, విజయవాడ సెంట్రల్, విజయవాడ పశ్చిమ, వాలీబాల్ పురుషుల విభాగంలో విజయవాడ సెంట్రల్, మైలవరం, నందిగామ, ఖోఖో పురుషుల విభాగంలో నందిగామ, తిరువూరు, మైలవరం, మహిళల విభాగంలో విజయవాడ పశ్చిమ, తిరువూరు, విజయవాడ సెంట్రల్ జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి సాధించినట్లు డీఎస్‌డీఓ ఎస్.ఎ.అజీజ్ తెలిపారు. వాలీబాల్ మహిళల విభాగంలో మైలవరం, విజయవాడ సెంట్రల్ జట్లు ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచాయని వివరించారు.విజేతలకు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఏఓ పి.రామకృష్ణ ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేశారు.

సినీనటుడు అజయ్‌ఘోష్ సందడి



కృష్ణలంక(విజయవాడతూర్పు): కృష్ణలంకలో సినీనటుడు అజయ్‌ఘోష్ సందడి చేశారు. సొంత పని మీద శనివారం ఉదయం కృష్ణలంకకు వచ్చిన ఆయన నల్లగేటు సెంటర్‌లో ఓ టీ స్టాల్ వద్దకు వెళ్లి అక్కడకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించారు. పుష్ప, రంగస్థలం, గుంటూరు కారం వంటి పలు చిత్రాల్లో నటించి తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఎంతనటుడినైనా తాను కూడా సాదాసీదా మనిషినేనంటూ టీ స్టాల్ వద్దకు వచ్చిన వారితో కొంతసేపు సరదాగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు లొల్లా కృష్ణమోహన్, సురేష్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

కుల దూషణపై కేసు నమోదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): టీడీపీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయమే కేంద్రంగా తెలుగు తమ్ముళ్ల కులం పేరిట దూషించుకోవడమే కాకుండా చంపుతానని బెదిరింపులకు పాల్పడిన ఘటన పశ్చిమ నియోజక వర్గంలో చోటు చేసుకుంది. ఘటనపై బాధితుడు కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మైలపల్లి అప్పలరాజు అలియాస్ రాజు టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా ఉన్నాడు. పశ్చిమ నియోజకవర్గం 50వ డివిజన్ అధ్యక్షుడు కుప్పల గంగాధర్‌ల మధ్య ఇటీవల బ్యానర్ల విషయంలో వివాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో గత నెల 31వ తేదీ పశ్చిమ నియోజకవర్గం టీడీపీ కార్యాలయం వద్ద రాజు, గంగాధర్ ఎదురుపడ్డారు. దీంతో గంగాధర్, రాజును కులం పేరుతో దూషించి, దాడి చేశాడని పోలీసులు తెలిపారు. దీంతో బాధితుడైన రాజు అదేరోజు కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే పార్టీకి చెందిన పలువురు రాజీ ప్రయత్నాలు చేశారు. చివరకు శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ



రోడ్డు భద్రతపై ర్యాలీ చేస్తున్న లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు

లబ్బీపేట(విజయవాడ తూర్పు): జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ అనుబంధ సంఘాలతో రోడ్డు భద్రతపై శనివారం నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. 35వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా విజయవాడలోని అసోసియేషన్ హాలు నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకూ రోడ్డు సేఫ్టీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగుమోతు రాజా, ప్రధాన కార్యదర్శి అల్లాడ వీరవెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కుచ్చర్లపాటి సత్య నారాయణరాజు, కాజ వెంకట సత్యచలపతిరావు, లారీ ఓనర్స్ ఫౌండేషన్ కార్యదర్శి కుర్ర సాయిరాం, ఏపీ లారీ ఓనర్స్ ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు, కార్యదర్శి దాసరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్‌పై అవగాహన కలిగించేందుకు పలు కూడళ్లలో బుర్రకథ ప్రదర్శింపచేశారు.

ముఠాకూలీపై దాడి



గాయపడిన బాధితుడు దిలీప్

పటమట(విజయవాడతూర్పు): రైతు బజారులో కూరగాయలు లోడింగ్, అన్‌లోడింగ్ చేసే ముఠాకూలీపై దాడిచేసిన ఘటన పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పటమట పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పటమటకు చెందిన మన్యం దిలీప్ పటమట రైతుబజారులో కూరగాయలు లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తాడు. శనివారం తెల్లవాజు జామున పంటకాల్వరోడ్డులో హైస్కూల్ రోడ్డు జంక్షన్ వద్ద ఉన్న చిల్లీస్‌బార్ అండ్ రెస్టారెంట్ వెనక ఉన్న కూరగాయాల దుకాణం నుంచి రైతుబజారు వద్దకు నడుచుకుంటూ వస్తుండగా ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ఇదే ప్రాంతంలో ఉన్న దుర్గాబార్‌లో మద్యం కొనుగోలు చేసి వాహనంపై వేగంగా వస్తుండగా రోడ్డు దాటుతున్న దిలీప్ ఎదురయ్యాడు. నిందితులు ముగ్గురు దిలీప్‌ను చుట్టుముట్టి డబ్బులు డిమాండ్ చేయగా జేబులో ఉన్న రూ.2 వేల నగదును ఇచ్చేశాడు. అక్కడి నుంచి వెళ్తున్న దిలీప్‌ను మళ్లీ అడ్డగించి జేబులు వెతకగా పర్సులో ఉన్న రూ.15 వేలు తీసుకుని ముందుసారి అడిగినప్పుడే ఎందుకు డబ్బులు ఇవ్వలేదని పక్కనే కొబ్బరిబోండాల దుకాణంలో ఉన్న కర్రలతో తలపై, ఛాతిపై దాడి చేశారు. దిలీప్ అరుపులు విన్న తోటి ముఠాకార్మికులు పరుగున రాగా నిందితులు ముగ్గురు అక్కడి నుంచి ఉడాయించారు. బాధితుడిని తోటి కార్మికులు నక్కలరోడ్డులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పటమట సీఐ డీకేఎన్ మోహనరెడ్డి నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భక్తుల పాలిట కల్పతరువు మరియమాత



సత్ప్రసాద ఆరాధనతో కొండపైకి వెళుతున్న గురువులు

గుణదల (విజయవాడ తూర్పు): విశ్వాసుల పాలిట కల్పతరువుగా మరియమాత ఎల్లప్పుడు భక్తులకు తోడై ఉంటుందని పూణె విద్యాభవన్ రెక్టార్ ఫాదర్ జ్యోతి మనోహర్ అన్నారు. గుణదల మేరీమాత పుణ్యక్షేత్రంలో జరుగుతున్న శత జయంతి ఉత్సవాల నవదిన ప్రార్థనలకు నాల్గవ రోజైన శనివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల పాలిట కల్పతరువుగా మరియమాత తోడై ఉంటుదన్నారు. భక్తులు కోరిన కోర్కెలు నెరవేర్చుతూ మరియ తల్లి అండగా నిలుస్తుందని తెలిపారు. మరియమ్మను ఆశ్రయిస్తే భక్తుల జీవితాలు ఆనందంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మరియమాత భక్తుల నీరాజనాలందుకుంటుందన్నారు. ఫ్రాన్సు దేశంలో లూర్దు మాతగా, తమిళనాడు నాగపట్నంలో వేళాంగిణీ మాతగా, విజయవాడలో గుణదల మాతగా కొలువై ఉందని వివరించారు. ముఖ్యంగా గుణదల మేరీమాత పుణ్యక్షేత్రం దిన దినాభివృద్ధి చెంది శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం హర్షణీయమన్నారు. ఈ పుణ్యక్షేత్ర అభివృద్ధికి ఎంతో మంది గురువులు పాటుపడ్డారని గుర్తు చేశారు. ఆ గురువుల శ్రమ ఫలితంగానే గుణదల పుణ్యక్షేత్రం ప్రస్తుతం దేశంలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రంగా ఆవిర్భవించిందని స్పష్టం చేశారు. అనంతరం సమష్టి దివ్యబలి పూజ సమర్పించి భక్తులకు దివ్య సత్ప్రసాదాన్ని అందజేశారు. అంతకు ముందు పుణ్యక్షేత్ర గురువులు, మఠకన్యలు దివ్య సత్ప్రసాద ఆరాధనతో కొండపైకి చేరుకున్నారు. మరి యమాత స్వరూపం వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్ర రెక్టార్ ఫాదర్ యేలేటి జయరాజు, ఫాదర్ గాబ్రియేలు, ఫాదర్ సునీల్ రాజు పాల్గొన్నారు.



ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలో 'సిద్ధం' సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం.. ర్యాంప్‌పై నడుస్తూ పార్టీ శ్రేణులకు నమస్కరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



'సిద్ధం' సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, హాజరైన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు

మీరే సారథులు

పింఛన్ అందుకునే ప్రతి ఇంటి నుంచీ ఓ స్టార్ క్యాంపెయినర్ రావాలి

దెందులూరు 'సిద్ధం' సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు



తమ దగ్గరకు సీఎం వైఎస్ జగన్ రావడంతో ఆనందంలో పార్టీ శ్రేణుల కేరింతలతో దద్దరిల్లిన 'సిద్ధం' సభ

జరగబోయే ఎన్నికల రణ క్షేత్రంలో కృష్ణుడి పాత్ర పోషిస్తూ మీరు, మీ అందరికీ తోడు అర్జునుడిలా నేను.. మనందరి ప్రభుత్వం చేసిన మంచిని మన అస్త్రాలుగా మల్చుకుని, కౌరవ సైన్యం మీద యుద్ధం చేద్దాం. ఎన్నికల యుద్ధంలో మన సంక్షేమం మీద, ప్రతి ఇంటికీ మనం చేస్తున్న మంచి, అభివృద్ధి మీదే వాళ్ల దాడి ఉంటుంది. పేద వాడి భవిష్యత్, సంక్షేమం, గ్రామ గ్రామాన అభివృద్ధి, **సామాజిక వర్గాల** అభివృద్ధి మీద, మనందరి ప్రభుత్వం రా**బోయే తరం కోసం** అమలు చేస్తున్న విద్యా విధానం మీద **ఈ పెత్తందారులు** దాడి చేస్తున్నారు. పోర్టులు, హార్బర్లు, మె**డికల్ కాలేజీలు,** నాడు–నేడుతో మారుతున్న స్కూళ్లు, **హాస్పిటళ్లు,** పారిశ్రామిక అభివృద్ధి, మొత్తంగా రాష్ట్ర **అభివృద్ధి మీద** టీడీపీ దండయాత్ర చేస్తోంది. చంద్రబాబు **దుష్ట సైన్యాన్ని,** వారి కుట్రల్ని, కుతంత్రాల్ని, చీల్చి చెండా**డటానికి మళ్లీ** మనం సిద్ధమవుదాం.

మేనిఫెస్టో రిలీజ్ చేయడం, తర్వాత మోసం చేయడం, దాన్ని చెత్తబుట్టలో పడేయడం.. సంప్రదాయంగా వస్తోంది. మొట్టమొదటిసారిగా ఎన్నికల మేనిఫెస్టోకు విశ్వసనీయత తీసుకొచ్చింది మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాతే. మేనిఫెస్టోను చూపించి 99 శాతం వాగ్దానాలను అమలు చేసింది మన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే. ఇవన్నీ కనిపిస్తున్నా, కళ్లుండీ ఈర్ష్యతో చూడలేని కబోదులు టీవీ చానళ్లు, పేపర్ల రూపంలో ఉన్నాయి. మనల్ని తిట్టే వాళ్ల నోరు మంచిది కాదు. వాళ్లు ఎప్పుడూ అంటూనే ఉంటారు. అబద్ధాల పునాదుల మీద వారు ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు. మీ ఇంట్లో మంచి జరిగిందా.. లేదా అన్నదే కొలమానంగా తీసుకోవాలి.

- సీఎం జగన్

- మీ బిడ్డ జగన్ 57 నెలల్లో ఏం చేశారనేది ప్రతి ఇంట్లో వివరించండి. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు ఏ గ్రామం తీసుకున్నా, అభివృద్ధి కళ్లకు కనిపిస్తుంది. విలేజ్ సెక్రటేరియట్.. పట్టణంలో వార్డు సెక్రటేరియట్ కనిపిస్తుంది. సచివాలయాల ద్వారా 540 రకాల సేవలు అందిస్తూ, 10 మంది మన పిల్లలే **అక్కడే ఉద్యోగాలు చేస్తూ కనిపిస్తారు. ప్రతి నెలా 1వ తేదీ ఉదయాన్నే ఇంటికే వచ్చి చిక్కటి చిరునవ్వులతో తలుపుతట్టి.. అవ్వాతాతలు, వితంతువులు, వికలాంగులు.. ఇలా ఏకంగా 66 లక్షల కుటుంబాలను ఆప్యాయంగా పలకరించి, వారి చేతిలో 3 వేల పెన్షన్ పెడుతున్నది మన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే.**
- **లంచాలు, వివక్షకు నాటి జన్మభూమి కమిటీలు మారుపేరు. ఈ రోజు ఏ గ్రామంలో కూడా అలా లంచాలు, వివక్ష లేకుండా** సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ తెచ్చింది మీ జగనే. డీబీటీ ద్వారా నేరుగా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి డబ్బులు పంపుతున్నదీ మీ జగన్, మీ ప్రభుత్వమే.

ఈ మార్పును ప్రతి ఇంటా వివరించాలి

మీ గ్రామంలో గవర్నమెంట్ బడి, ప్రభుత్వ ఆస్పత్రి మారటానికి నాడు–నేడు చేసినది, చేస్తున్నది మీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే. గవర్నమెంట్ బడిలో ఇంగ్లిషు మీడియం, బైలింగ్వల్ టెక్స్ట్ బుక్కులు, చిన్నారుల చేతుల్లో ట్యాబ్‌లు, డిజిటల్ బోధన, క్లాస్ రూముల్లో ఐఎఫ్‌పీలు, సీబీఎస్ఈ, ఐబీ వరకు ప్రయాణం అంటే గుర్తుకొచ్చేది మీ జగనే.

- రైతు భరోసా, ఆర్బీకేల ద్వారా రైతన్నను చేయి పట్టుకుని నడిపించేదీ మీ వైఎస్సార్సీపీనే. పేదలు, రైతన్నలకు మంచి చేస్తూ అసైన్డ్ భూముల మీద, 22ఏ భూములు 35 లక్షల ఎకరాల మీద శాశ్వత భూ హక్కులు ఇచ్చింది మీ జగనే. నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అంటూ ఈ 57 నెలల్లో అందించిన రూ.2.55 లక్షల కోట్లలో ఏకంగా 75 శాతం పైగా ఈ వర్గాలకే అందించి దేశంలోనే రికార్డు సృష్టించింది మీ జగన్ ప్రభుత్వమే.
- నామినేటెడ్ పోస్టులు, నామినేషన్‌పై ఇచ్చే కాంట్రాక్టులు, ఆలయ బోర్డులు, వ్యవసాయ మార్కెట్ యార్డులు, కార్పొరేషన్ చైర్మన్లు, నామినేటెడ్ పదవుల్లో 50 శాతం పోస్టులు చట్టం చేసి మరీ ఇచ్చింది మీ ప్రభుత్వమే. కేబినెట్‌లో 68 శాతం మంత్రి పదవులు నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములకు దక్కాయి. నలుగురికి డిప్యూటీ సీఎం పదవులు, శాసనసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మండలి చైర్మన్, డిప్యూటీ చైర్ పర్సన్ మొదలు.. స్థానిక సంస్థల పదవులన్నింటిలోనూ కనీవినీ ఎరుగని రీతిలో, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది మీ బిడ్డ జగన్ పాలనలోనే.

సాక్షి ప్రతినిధి, ఏలూరు

'రాష్ట్రంలో మరో చారిత్రక విజయాన్ని అందుకునేందుకు మీరంతా సిద్ధమేనా? ఇంటింటి చరిత్రను, పేదింటి భవిష్యత్‌ను మరింత గొప్పగా మార్చే పరిపాలన అందించేందుకు, మన పార్టీని మరోసారి గెలిపించుకునేందుకు మీరంతా సిద్ధమా? పేదల భవిష్యత్‌ను, పేదలని కాటేసే ఎల్లో వైరస్ మీద కనిపిస్తున్న కరోనా లాంటి ఆ దుష్టచతుష్టయం మీద యుద్ధానికి, ఓ మహా సంగ్రామానికి ప్రతి ఒక్కరూ సిద్ధమేనా?' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల్లోని 50 నియోజకవర్గాల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అశేష జనవాహినిని ప్రశ్నించారు. పేదల భవిష్యత్తును, సంక్షేమాన్ని నిర్దేశించే ఈ ఎన్నికలు ఎంత ముఖ్యమో ప్రతి గడపకూ వెళ్లి వివరించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోను మనం ఒక బైబిల్, ఖురాన్, భగవద్గీతగా భావించి, అందులో చెప్పిన 99 శాతం హామీలు నెరవేర్చిన తరుణంలో ఈ ఎన్నికల సంగ్రామానికి మీరే సారథులు అని స్పష్టం చేశారు. మంచి కొనసాగాలంటే మళ్లీ మనందరి ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలన్నారు. శనివారం ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలో ఎన్నికల శంఖారావం 'సిద్ధం' సభలో పాల్గొని ప్రసంగించారు. రామాయణం, మహాభారతం.. ఈ రెండింటిలో ఉన్న విలన్లంతా.. ఓ చంద్రబాబు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ–5, దత్తపుత్రుడి రూపంలో, ఇతర పార్టీల్లో ఉన్న చంద్రబాబు కోవర్టుల రూపంలో ఉన్నారన్నారు. ఇంత మంది తోడేళ్లలా ఏకమై మీ జగన్ చుట్టూ బాణాలు పట్టుకుని రెడీగా ఉన్నారని చెప్పారు. 'వారి వైపు నుంచి చూస్తే ఈ సీను ఎలా కనిపిస్తుందంటే.. ఇన్ని తోడేళ్ల మధ్య జగన్ ఒంటరి వాడిలా కనిపిస్తాడు. కానీ ఇన్ని కోట్ల మంది హృదయాలలో మీ జగన్‌కు మీరు స్థానమిచ్చి, మీ ఇంటి బిడ్డగా మీ గుండెల్లో ఉంచుకున్నారన్నదే నిజం. జగన్ ఏనాడూ ఒంటరి కాదు. వారికి ఎల్లో పత్రికలు, టీవీలు, పొత్తుల సైన్యం తోడుగా ఉంటే నాకున్న తోడు, నా ధైర్యం, నా బలం.. పైనున్న ఆ దేవుడు, నన్ను గుండెల్లో పెట్టుకున్న మీరు. ఇది నాయకుడి మీద ఉన్న నమ్మకంతో పుట్టిన సైన్యం. ఒక నాయకుడిని ప్రజలు నమ్మారు అంటే వాళ్ల స్పందన, ప్రేమ ఎలా ఉంటుందో చెప్పడానికి ఇక్కడ కనిపిస్తున్న నా అన్నదమ్ములు, అవ్వాతాతలు, నా కుటుంబ సైన్యమే నిదర్శనం' అని అన్నారు. ఈ సభలో సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..

14 ఏళ్లు సీఎంగా ఉండీ ఏం చేశారని అడగండి

- **గోదారమ్మ సీమలో నిలబడి మనకు, ప్రతిపక్షానికి మధ్య ఉన్న తేడాను, ప్రతి కుటుంబానికి మనం చేసిన మంచిని వివరించడానికి మీ వద్దకు వచ్చాను. ఇంటింటా మనం చేసిన అభివృద్ధి, గ్రామంలో మనం తెచ్చిన మార్పు, లంచాలు, వివక్షకు తావు లేకుండా తెచ్చిన వ్యవస్థ, చరిత్రలో ఎప్పుడూ, ఎక్కడా చూడని విధంగా జరిగిన సామాజిక న్యాయం.. వీటన్నింటికీ మనందరి ప్రభుత్వమే కేరాఫ్ అడ్రస్. ఈ మాటను ప్రతి అభిమాని, ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసి చెప్పడానికి, కావాల్సినన్ని అంశాలు పంచుకోవడానికి, తిరుగులేని ఆత్మవిశ్వాసంతో 175కు 175 ఎమ్మెల్యేలు.. 25కు 25 ఎంపీలు గెలవాల్సిన అవసరాన్ని వివరించేందుకు మీ వాడిగా, మీ ముందుకు వచ్చి నా మనసు పంచుకుంటున్నా. నా మాటలు అన్నింటినీ ప్రతి ఇంటికీ తీసుకువెళ్లి ప్రతి ఒక్కరితో పంచుకోవాలి.**
- **14 సంవత్సరాలు సీఎంగా ఉన్న చంద్రబాబు ప్రజల కోసం ఏం చేశాడు? అని గ్రామాల్లోకి వెళ్లినప్పుడు అమ్మ, అక్క, అన్న, తమ్ముళ్లను అడగండి. గత 10 ఏళ్లుగా వారి బ్యాంకు అకౌంటు వివరాలను వారినే చూడమని చెప్పి అడగండి. ఆ పదేళ్లు.. అంటే చంద్రబాబు 5 సంవత్సరాలు, మీ బిడ్డ జగన్ పాలనలో 5 సంవత్సరాలు.. బ్యాంకు అకౌంటు వివరాల్లో అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో ఎంత డబ్బులు పడిందన్నది వారినే చూడమనండి. 1994, 1999, 2014లో ఇచ్చిన టీడీపీ మేనిఫెస్టోలో ఏనాడైనా 10 శాతం అమలు చేశాడా అని అడగండి.**



2.13 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం

- **గత ప్రభుత్వ హయాంలో 4 లక్షల** ప్రభుత్వ ఉద్యోగాలుంటే.. **మీ బిడ్డ ప్రభుత్వం వచ్చిన తర్వాత** 2.13 లక్షల ఉద్యోగాలు **ఇచ్చాడు. అందులోనూ 80 శాతం** నేను నా.. నా.. అని **పిలుచుకొనే నా చెల్లెమ్మలు, తమ్ము**ళ్లు కనిపిస్తున్నారు. **అక్కచెల్లెమ్మలను లక్షాధికారులుగా** చేయాలని, వారికి గూడు **ఉండాలని ఏకంగా 31 లక్షల ఇళ్ల**పట్టాలు ఇచ్చిందీ మీ జగనే. **అందులో 22 లక్షల ఇళ్లు కడుతు**న్నదీ మన ప్రభుత్వమే. **అక్కచెల్లెమ్మలు పిల్లల్ని బడుల**కు పంపిస్తే చాలు వారికి **తోడుగా ఉంటూ.. అమ్మ ఒడి,** పిల్లలకు అండగా ఉంటూ **విద్యా దీవెన, వసతి దీవెన,** అక్కచెల్లెమ్మలకు ఆసరా, **చేయూత, సున్నా వడ్డీ.. కా**పు నేస్తం, ఈబీసీ నేస్తం, దిశ **యాప్.. మొత్తంగా మహి**ళా సాధికారత.. ఇవన్నీ **మన వైఎస్సార్‌సీపీ ప్ర**భుత్వం వచ్చిన తర్వాతే.
- **ప్రతి గ్రామంలో ఇ**వాళ ఒక మహిళా పోలీస్, **విలేజ్ క్లినిక్ కనిపిస్తు**ంది. ఆ గ్రామానికి ఫ్యామిలీ **డాక్టర్ వచ్చారు. ప్రతి** ఇంట్లోనూ జల్లెడ పడుతూ **ఆరోగ్య సురక్ష కార్య**క్రమం చేస్తూ, వైద్యం చేసి, మందులిస్తున్నది మీ బిడ్డ పాలనలోనే. 108, 104, ఆరోగ్యశ్రీ, రైతన్నలకు ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు తీసుకొచ్చింది మహానేత దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అయితే, వాటిని మరో నాలుగు అడుగులు ముందుకు వేయిస్తున్నది మీ బిడ్డ హయాంలోనే.
- రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలు నిర్మాణంలో ఉన్నాయి. నాలుగు సీ పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, కొత్త ఎయిర్ పోర్టులు వస్తున్నాయి. ఉన్న చోట విస్తరణ పనులు జరుగుతున్నాయి. పారిశ్రామిక కారిడార్లలో ఉరుకులు పరుగులతో పనులు జరుగుతున్నాయి. పారిశ్రామిక వేత్తలతో పాటు సంస్థలు మన రాష్ట్రం వైపు లైను కడుతున్నాయి. ఈ వాస్తవాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి. 2019లో మనం అధికారంలోకి రాకపోయింటే ఇవన్నీ సాధ్యమయ్యేవా? ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి లంచాలు లేకుండా, కులం, మతం, ప్రాంతం, వర్గం, రాజకీయ పార్టీ చూడకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ అందుతున్నది ఒక్క జగనన్న పాలనలోనే దేశానికే చూపించగలిగాం.

ప్రతి ఇంటి నుంచి స్టార్ క్యాంపెయినర్

- **ఈ ఎన్నికలు** ఎంత ముఖ్యం అనేది ప్రతి అవ్వాతాతకు, **అక్కాచెల్లెమ్మ**కు, అన్నదమ్ములందరికీ చెప్పాలి. కేవలం **ఒక ఎమ్మెల్యే**నో, ఎంపీనో ఎన్నుకొనే ఎన్నికలు కావు. **57 నెలలుగా** పేదలకు అందుతున్న సంక్షేమాన్ని, వారి **పిల్లల భవిష్య**త్‌ను నిర్ణయించనున్న ఎన్నికలని ప్రతి **ఇంట్లో వివరి**ంచాలి. ప్రతి కుటుంబం, ప్రతి సామాజిక **వర్గం, ప్రతి** ప్రాంతం భవిష్యత్, రైతన్న భవిష్యత్, **అక్కచెల్లెమ్మ**ల సంక్షేమం, ఇంటింటా అభివృద్ధి, పిల్లల **భవిష్యత్ అ**న్నీ ఈ ఎన్నికలతో ముడిపడి ఉన్నాయని **గమనించండి**. చదువు, వైద్యం కోసం పేదవాడు అప్పు**లపాలు కా**కుండా ఉండాలన్నా అది మనందరి **ప్రభుత్వమే** ఆ పని చేయగలదని ఇంటింటికీ వెళ్లి **చెప్పండి**.
- **అవ్వా**తాతలు, వికలాంగులు, వితంతువులు, **వైద్య** సేవలు అందుకుంటున్న వారు, ఇలా ప్రతి ఇంట్లో నుంచి ఒకరు స్టార్ క్యాంపెయినర్లుగా రావాలని చెప్పండి. బయటకొచ్చి ప్రతి ఒక్కరూ కనీసం 100 మందితో జరుగుతున్న మంచి గురించి చెప్పాలని వివరించండి. మంచి కొనసాగాలంటే జగనన్న ఉంటేనే సాధ్యం అని ప్రతి ఇంటికీ వెళ్లి చెప్పాలి. అమ్మ ఒడి, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, సున్నా వడ్డీ, సొంతిల్లు.. ఇవన్నీ కొనసాగాలంటే అక్కచెల్లెమ్మలే స్టార్ క్యాంపెయినర్లుగా బయటకు రావాలని చెప్పండి. పిల్లల తల్లిదండ్రులంతా మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని చెప్పండి. రైతు భరోసా కొనసాగాలన్నా, ప్రతి రైతన్నకూ మెరుగైన ఆర్బీకే సేవలు అందాలన్నా, ఉచితంగా ఇన్సూరెన్స్ రావాలన్నా, ఇన్‌పుట్ సబ్సిడీ దొరకాలన్నా, పగటిపూటే ఉచిత విద్యుత్, దళారీ వ్యవస్థ పోయి రైతన్నకు మద్దతు ధర అందాలన్నా.. కేవలం జగనన్న మాత్రమే చేయగలడని.. ప్రతి రైతన్న స్టార్ క్యాంపెయినర్ కావాలని చెప్పండి.

మనవడా చల్లగుండు



అక్కచెల్లెమ్మల ఆనందం



ఒంటి నిండా పార్టీ జెండా





ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కండి

- దెందులూరు ఎన్నికల శంఖారావం సభలో సీఎం వైఎస్ జగన్
- 'రా కదలిరా' అంటూ చంద్రబాబు ప్రజలను కాదు.. పార్టీలను పిలుస్తున్నారు
- దత్తపుత్రుడిని ప్యాకేజీ కోసం రా కదలిరా అంటున్నారు
- వైఎస్సార్ పేరును ఛార్జిషీట్‌లో పెట్టిన పార్టీనీ పిలుస్తున్నారు
- దుష్టచతుష్టయంతో మనమంతా యుద్ధానికి సిద్ధం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని, మీ అన్నను అభిమానించే ప్రతి కార్యకర్తకు, నాయకుడికీ, అభిమానికీ, వలంటీర్‌కు ఒక విషయం చెబుతున్నా. వార్డు మెంబర్ల దగ్గర నుంచి సర్పంచుల వరకు, ఎంపీటీసీల దగ్గర నుంచి ఎంపీపీల వరకు, జెడ్పీటీసీల దగ్గర నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ల వరకు, మున్సిపల్ కౌన్సిలర్ల దగ్గర నుంచి చైర్మన్ల వరకు, కార్పొరేటర్ల దగ్గర నుంచి మేయర్ల వరకూ, నామినేటెడ్ పోస్టుల్లో ఉన్న డైరెక్టర్లు, చైర్మన్లు వైఎస్సార్‌సీపీ ఇతర ప్రజా ప్రతినిధులందరికీ ఒక్కటే చెబుతున్నా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మీది. మీ బిడ్డ జగన్ మీ అందరికీ ఒక మంచి సేవకుడు. పెత్తందారులతో యుద్ధానికి నేను సిద్ధం. ఈ యుద్ధం 15 ఏళ్లుగా నాకు అలవాటే. నాతో నడిచారు కాబట్టి మీకూ అలవాటే. ఈ ఒక్కడి మీద కలబడి వంద మంది వంద బాణాలు వేస్తున్నప్పుడు ప్రజలే రక్షణ కవచంగా ప్రజల్లోంచి పుట్టిన ప్రజల పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఈ ఒక్కడి మీద దేశంలోకెల్లా బలమైన 10 వ్యవస్థల్ని ప్రయోగిస్తే ప్రజలు తమ భుజాన మోసిన ఎజెండా మన జెండా. 100 బాణాల్ని, కౌరవ సైన్యాన్ని ప్రజా క్షేత్రంలో మరోసారి ఎదుర్కొని మరో గొప్ప ప్రజా విజయాన్ని సాధించేందుకు అడుగులు ముందుకు వేద్దాం.

– సీఎం వైఎస్ జగన్

సాక్షి ప్రతినిధి, ఏలూరు: '57 నెలల్లో మన జగనన్న 124 సార్లు బటన్ నొక్కి రూ.2.55 లక్షల కోట్లు నేరుగా లంచాలు, వివక్షకు తావు లేకుండా మనందరి ఖాతాల్లో నగదు జమ చేశారు. అలాంటి ఆయన కోసం మనం కేవలం రెండు బటన్లు నొక్కలేమా.. అని ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలి' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. జగనన్నకు ఓటు వేయక పోవడం అంటే ప్రతిపక్షాలకు ఓటు వేయడమే అర్థం అన్నారు. అంటే సంక్షేమాభివృద్ధి పథకాల రద్దుకు మనమే ఆమోదం తెలిపినట్లవుతుందని ప్రతి ఒక్కరికీ చెప్పాలని కోరారు. ప్రతిపక్షానికి ఓటు వేయడం అంటే మళ్లీ వివక్ష చూపించే జన్మభూమి కమిటీలను బతికించినట్లవుతుందని వివరించాలన్నారు. శనివారం ఆయన ఏలూరు జిల్లా దెందులూరు వద్ద నిర్వహించిన ఎన్నికల శంఖారావం సభలో అశేష జనవాహినినుద్దేశించి ప్రసంగించారు. ప్రతి ఇంటి వద్దకే పెన్షన్ రావాలన్నా, డీబీటీ స్కీములు రావాలన్నా.. జగనన్న వల్ల మాత్రమే సాధ్యమవుతుందనే విషయాన్ని ఇంటింటా ప్రచారం చేయాలని కోరారు. తనకు తోడేళ్ల మద్దతు లేదని, నక్కజిత్తులు, మోసం చేసే అలవాటు అంత కంటే లేదని చెప్పారు. 'మీరు రెండు ఓట్ల ద్వారా చంద్రముఖిని శాశ్వతంగా బంధించవచ్చు. లేదంటే అది సైకిలెక్కి, టీ గ్లాసు పట్టుకుని.. పేదల రక్తం తాగేందుకు లక లక అంటూ ఇంటింటికీ వచ్చి అబద్ధాలతో, మోసాలతో ఒక డ్రాక్యులా మాదిరిగా తలుపు తడుతుంది. అప్రమత్తంగా ఉండాలని గడపగడపకు వెళ్లి ప్రతి ఒక్కరికీ చెప్పండి. 14 ఏళ్లు సీఎంగా పని చేసినా, చంద్రబాబు చెప్పుకొనేందుకు ఏమీ లేదు. కాబట్టి చంద్రబాబు రాజకీయం అంతా పొత్తులు, జిత్తులు, నక్కజిత్తులుగా సాగుతోంది. నేను ఇది చేశాను.. నాకు ఓటేయండి అని అడగలేని దుస్థితి ఆయనది. ఎన్టీ రామారావుకు వెన్నుపోటు పొడిచింది ఆయనే.. మళ్లీ ఎన్నికలప్పుడు ఎన్టీఆర్‌ను గుర్తు తెచ్చుకునేదీ ఆయనే. తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదలిరా అని ప్రజల్ని కాదు.. పార్టీలను పిలుస్తున్నాడు. నేనిచ్చే ప్యాకేజీ కోసం రా కదలిరా అని దత్తపుత్రుడిని ప్రత్యేకంగా పిలుస్తున్నాడు. వదినమ్మను పిలుస్తున్నాడు. కమలం పార్టీలో చేరిన ఆయన మనుషులను రా కదలిరా అని పిలుస్తున్నారు' అని సీఎం జగన్ నిప్పులు చెరిగారు. ఈ సభలో సీఎం ఇంకా ఏమన్నారంటే..

వాళ్లు నాన్ రెసిడెంట్ ఆంధ్రాస్

- రాష్ట్రాన్ని అన్యాయంగా, అడ్డగోలుగా విడగొట్టిన రాష్ట్ర ద్రోహుల పార్టీని, వైఎస్సార్ మరణం తర్వాత ఆయన పేరును అన్యాయంగా ఛార్జిషీట్‌లో పెట్టిన నమ్మక ద్రోహుల పార్టీని కూడా 'రా.. కదలిరా' అని చంద్రబాబు పిలుస్తున్నాడు. బాబుకు, దత్తపుత్రుడికి, వదినమ్మకు, చంద్రబాబు బ్యాచ్‌కు.. అసలు ఈ స్టేట్‌తోనే సంబంధమే లేదు. వీరిలో ఏ ఒక్కరూ ఈ రాష్ట్రంలో ఉండరు. వీరంతా నాన్ రెసిడెంట్ ఆంధ్రాస్. పని పడినప్పుడు మాత్రమే ప్రజలు గుర్తుకొస్తారు.
- ఆయన సైకిల్ తొక్కడానికి ఇద్దర్ని, దాన్ని తోయటానికి మరో ఇద్దర్ని, పొత్తులో తెచ్చుకొని రా కదలిరా అని పిలుస్తున్నాడు. చంద్రబాబుకు పొత్తే లేకపోతే 175 చోట్ల ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా లేరు. ఇలాంటి దిగజారుడు పార్టీలన్నీ మీ జగనన్నే టార్గెట్‌గా ఆయుధాలు రెడీ చేసుకుంటున్నాయి. పేదవాడి భవిష్యత్ టార్గెట్‌గా, పేద వాడి సంక్షేమం టార్గెట్‌గా వీరంతా ఆయుధాలు రెడీ చేసుకుంటున్నారు.

ప్రతి ఇంటికీ మంచి చేయగలిగాం

- కార్యకర్తల్ని, నాయకులుగా అభిమానించే విషయంలో, వారికి పదవులు, అధికారం ఇచ్చే విషయంలో ఏ పార్టీ చేయని విధంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి డైరెక్టర్లను, చైర్మన్లను నియమించిన చరిత్ర మనది. నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో ఏకంగా 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి డైరెక్టర్లు, చైర్మన్ల పదవులు ఇవ్వడం మీ జగనన్నకు మాత్రమే సాధ్యం.
- గతంలో తెలుగుదేశం పార్టీ తమ కార్యకర్తలతో లంచాలు, పక్షపాతంతో కొద్ది మందికి మాత్రమే అన్న వివక్షతో జన్మభూమి కమిటీల ద్వారా సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేస్తే, ఆ స్థానంలో మనందరి ప్రభుత్వం మన చదువుకున్న పిల్లలతో తీసుకువచ్చిన మనదైన వలంటీర్ వ్యవస్థ, ఇంటింటికీ వెళ్లి పని చేస్తున్న మన ప్రభుత్వానికి దన్నుగా, ప్రజల మన్ననలు పొందుతోంది.
- పార్టీని అభిమానించే వారికి చరిత్రలో ఎవరూ ఇవ్వని అవకాశాలు మనమే ఇచ్చాం. నామినేషన్ పనులు కేటాయింపులో ఇదే పంథా, న్యాయం కొనసాగించాం. ఎవ్వరూ గెలవనన్ని పదవులు, గతంలో ఏ రాజకీయ పార్టీ ఇవ్వనన్ని అవకాశాలు.. వార్డు మెంబరు మొదలు సర్పంచులు, ఎంటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, జెడ్పీచైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేషన్ల మేయర్లు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు, మంత్రి మండలి సభ్యుల వరకు అవకాశాలు కల్పించాం.
- ప్రతి ఇంటికీ మంచి చేయగలిగాం. ఇక్కడున్న మనలో ఎవరైనా ఏ పదవికైనా పోటీ పడితే.. రాష్ట్ర ప్రజలు తమకు జరిగిన మంచికి మనల్ని గుండెల్లో పెట్టుకుని ఎప్పుడూ గెలవనంత మెజార్టీతో గెలిపించే కార్యక్రమం జరుగుతోంది. అందుకే భవిష్యత్‌లో ఇంతకంటే గొప్పగా వారికి పదవులిచ్చే పార్టీ మనది. ఎంతో భవిష్యత్ ఉన్న పార్టీ.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

- వ్యక్తిగతంగా ఒక్క విషయం చెబుతున్నా. పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటాం. ప్రజా సేవలో ఉన్న ప్రతి ఒక్కరికీ మీ అన్న, మీ తమ్ముడు సలహా ఇచ్చేది ఒక్కటే. గొప్పగా సేవ చేయండి. గొప్పగా మంచి చేయండి. లంచాలు, వివక్ష లేని పరిపాలనలో మీ వంతు కృషి మీరు చేయండి. మీలో ప్రతి ఒక్కరినీ మరో రెండు మెట్లు ఎక్కించే బాధ్యత నాది. టార్గెట్ 175 కి 175 ఎమ్మెల్యేలు, 25 కి 25 ఎంపీలు. పరిపాలనలో మనం ఎక్కడా తగ్గలేదు. మనకు ఒక్క ఎంపీగానీ, ఒక్క ఎమ్మెల్యేగానీ తగ్గడానికి వీల్లేదు అని తెలియజేస్తున్నా. ఈ లక్ష్యాన్ని చేరుకునేలా గడపగడపకూ వెళ్లి ప్రతి ఒక్కరితో ఓటు వేయించేందుకు మీరంతా సిద్ధం కావాలి.
- ఎన్నికల శంఖం మోగుతోంది. బాబు కుట్రలు, కుతంత్రాలను చిత్తు చేసేందుకు మనందరికీ ఉన్న అస్త్రం.. మీ జేబులో ఉన్న మీ సెల్ ఫోన్. ఆ సెల్ ఫోన్‌తో సోషల్ మీడియా పరంగా సిద్ధంగా ఉండండి. మనకు ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, దత్తపుత్రుడు తోడుగా ఉండకపోవచ్చు. మనకు తోడు పైన దేవుడు, మంచి జరిగిన ఇంట్లో ఉన్న ప్రతి అక్కచెల్లెమ్మ, అన్నదమ్ములు, అవ్వాతాత మనకు తోడు. రాబోయే 60 రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రజాక్షేత్రంలో పోరాడటానికి సిద్ధంగా ఉండాలని కోరుతున్నా.



బస్సు నడుపుతూ సిద్ధం సభకు మాజీ మంత్రి పేర్ని నాని



ఏలూరు టౌన్: రాజకీయ ప్రత్యర్థులపై విలక్షణ శైలిలో, మాటల తూటాలతో విరుచుకుపడే మాజీ మంత్రి, ఎమ్మెల్యే పేర్ని నాని బస్సు నడిపి అందరినీ ఆకట్టుకున్నారు. శనివారం ఏలూరులో నిర్వహించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'సిద్ధం' సభకు ఆయన తన నియోజకవర్గానికి చెందిన కార్యకర్తలను ఎక్కించుకొని స్వయంగా బస్సును నడుపుకుంటూ వచ్చారు. ఈ వీడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది.

ఉప్పొంగిన ఉత్సాహం



జగన్‌ను మళ్లీ సీఎం చేయడానికి సిద్ధం

ఇంటి వద్దకే పింఛన్ అందిస్తున్నారు



మా ఇంటి ముంగిటకే సీఎం జగన్ పింఛన్ అందిస్తున్నారు. నెలకు రూ.1000 మాత్రమే చంద్రబాబు ఇస్తే సీఎం జగన్ రూ.3 వేలు ఇస్తున్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగనన్నకే మా మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం.

– మేకా శ్రీనివాస్, బుద్దాలపాలెం, మచిలీపట్నం

జగనన్న మేలు మరువలేం



సీఎం వైఎస్ జగన్ మేలు మరువలేం. గతంలో ఎన్నడూ లేని విధంగా రేషన్ బియ్యం, ఒకటో తేదీనే పింఛన్లు వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నారు. పేద ప్రజలకు అంతకంటే కావాల్సింది ఏముంటుంది? గ్రామ సచివాలయాల ద్వారా సంక్షేమ పథకాలు ఇంటికే పంపిస్తున్నారు.

– ఎం.కృష్ణారెడ్డి, డీఎన్ పాలెం, రంపచోడవరం

జగనన్నకే మా మద్దతు



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన హామీలను తు.చ. తప్పకుండా అమలు చేశారు. 99 శాతం హామీలు ఇంత వరకు ఏ ముఖ్యమంత్రీ నెరవేర్చిన దాఖలాలు లేవు. 88 శాతం ప్రజలకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తోంది. మేనిఫెస్టోను వెబ్‌సైట్‌లో నుంచి తొలగించిన ప్రబుద్ధులు కూడా ఉన్నారు. వారు ప్రజల్లోకి ఎలా వెళ్లగలుగుతారు?

– కరుటూరి ఉమాదేవి, తణుకు

ముఖ్యమంత్రి సేవలు శ్లాఘనీయం



సీఎం జగన్ సేవలు అద్భుతంగా ఉన్నాయి. సంక్షేమ పథకాల ద్వారా రూ.2.5 లక్షల కోట్లు ప్రజల ఖాతాల్లోకి వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా ఈ విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన దాఖలాలు లేవు. గతంలో నగదు అంతా ఏమైందో ప్రజలు ఆలోచించాలి. చంద్రబాబు దీనికి బదులు చెప్పాలి.

– కంభం రాణి అయ్యంకి, పామర్రు నియోజకవర్గం

డ్వాక్రా రుణాలు మాఫీ చేశారు



డ్వాక్రా రుణాలు మాఫీ చేసి సీఎం మహిళలకు చేయూత అందిస్తున్నారు. ఒక్కొక్క మహిళకు రూ.5 వేల నుంచి రూ. లక్ష వరకు రుణాల మాఫీ జరిగింది. వైఎస్సార్ చేయూత ద్వారా మరో రూ.18,750 అందించి మహిళలకు ఆసరాగా నిలుస్తున్నారు. గతంలో చంద్రబాబు పసుపు-కుంకుమ పేరుతో మోసం చేశాడు.

– ఉదతా రమణ, చిన్నాయగూడెం, గోపాలపురం నియోజకవర్గం

రైతులను ఆదుకుంటున్నారు



గ్రామాల్లో సుమారు రూ.1 కోటి వ్యయంతో గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, బల్క్ మిల్క్ సెంటర్లు, వెల్‌నెస్ సెంటర్లు నిర్మించారు. రైతులకు అందుబాటులో ఎరువులు, సబ్సిడీ విత్తనాలు, యంత్రాలు, పనిముట్లు, ట్రాక్టర్లు సబ్సిడీపై అందిస్తున్నారు. గ్రామాల్లోనే ఆధునిక వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చారు.

– జి.ముసలయ్య, బావయ్యపాలెం, ఉంగుటూరు

అర్హులైన పేదవారందరికీ ఇళ్ల స్థలాలు అందించారు



భారత దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన పేదవారందరికీ 33 లక్షల ఇళ్ల స్థలాలు అందించారు. గత పాలకులు ఎవరూ భూమి కొని ఇళ్ల స్థలాలు అందించిన దాఖలాలు లేవు. పేదవానికి ఇంటి స్థలం, నిర్మాణానికి రుణం అందించారు. విద్యుత్, రోడ్లు, నీటి సౌకర్యంతో మరో ఊరు నిర్మాణం చేపడుతున్నారు.

– కాటి నాగరాజు, ఉప సర్పంచ్, అప్పాపురం, మండవల్లి, కైకలూరు

ప్రతిపక్షాల మాటలు నమ్మం



జగనన్న సంక్షేమ పథకాలు ఇచ్చేటప్పుడు రాష్ట్రం శ్రీలంకలా అయిపోతుందని ప్రతిపక్ష నాయకులు ప్రచారం చేశారు. ఇప్పుడు అవే పథకాలు ఇస్తానని చెబుతున్న చంద్రబాబు.. మరి ఇప్పుడు సింగపూర్ అవుతుందా అనే ప్రశ్నకు జవాబివ్వాలి. చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ప్రతిపక్షాల మాటలు నమ్మం.

– బొజ్జా రామకృష్ణ సోమేశ్వరరావు, అచ్యుతాపురం, మండపేట నియోజకవర్గం

నమ్మకానికి ప్రతీక జగన్



సీఎం వైఎస్ జగన్ దూరదృష్టితో ప్రజలు, రాష్ట్రం బాగు కోసం శ్రమిస్తారు. చంద్రబాబు కేవలం వ్యాపార దృక్పథంతో పాలన చేస్తారు. జగన్ నమ్మకానికి ప్రతీక. రాష్ట్ర ప్రజలంతా ఏకపక్షంగా ఆయన్ని మరోసారి ముఖ్యమంత్రిని చేయడం ఖాయం. 175 నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయఢంకా మోగించి చరిత్ర సృష్టిస్తారు.

– ఘంటా శ్రీలక్ష్మి, ఎంపీపీ, ఉంగుటూరు

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు



గ్రామ సచివాలయాల ద్వారా 2.30 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించిన ఏకైక సీఎం జగన్ మాత్రమే. వైద్య ఆరోగ్య శాఖలో వేలాది మందికి ఉపాధి కల్పించారు. వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. వీరు కరోనా సమయంలో ప్రజలకు బాసటగా నిలిచారు.

– వై.నర్సింహారావు, పెదపాడు, దెందులూరు నియోజకవర్గం

మరింత అభివృద్ధి



కరోనా ప్రభావం లేకపోయినా, రాష్ట్రం విడిపోకపోయినా ఏపీ ఎంతో అభివృద్ధి జరిగేది. ప్రత్యేక పరిస్థితుల్లో సీఎం జగన్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రం విడిపోయి కేంద్రం ఆర్థికంగా మద్దతు ఇవ్వకపోవడం, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిలుపు చేయలేదు. యథావిధిగా కొనసాగించారు.

– ఇళ్ల సాయిబాబా, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా

ఏ ప్రాంతంలో చూసినా ఒకే తరహాలో ఆదరణ



సీఎం జగన్‌కు ఏ ప్రాంతంలో చూసినా ఒకే తరహాలో ఆదరణ లభిస్తుంది. తండ్రి బాటలో పయనిస్తూ ఇచ్చిన హామీని మాట తప్పకుండా అమలు చేస్తున్నారు. ఇక ప్రజలు ఏ రకంగా మరొక వ్యక్తికి అవకాశం ఇస్తారు? జగనే మరోసారి ముఖ్యమంత్రి అవ్వటం ఖాయం.

– కె.కృష్ణ, పిఠాపురం, తూర్పుగోదావరి జిల్లా

చంద్రబాబు ఇచ్చే హామీలు ఎవరూ నమ్మరు



ఎన్నికల ముందు చంద్రబాబు ఓట్ల కోసం ఇచ్చే హామీలను ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్ని సామాజిక వర్గాల ప్రజలకూ న్యాయం చేస్తున్నారు. ఎవరికి ఏ పథకం అవసరమో గతంలో నిర్వహించిన పాదయాత్రలోనే తెలుసుకున్నారు. సమ సమాజ స్థాపనే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోంది.

– బాబూరావు, గన్నవరం, కృష్ణాజిల్లా

నూతన ఒరవడి సృష్టించారు



వైఎస్ జగన్ రాజకీయాల్లో నూతన ఒరవడి సృష్టించారు. విద్యావంతులు, వివిధ రంగాల్లో నిష్ణాతులను ప్రజా ప్రతినిధులుగా ఎంచుకున్న తీరే పాలనపై ఆయనకు ఉన్న ప్రణాళికను తెలియజేసింది. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతారు.

– దేవబత్తుల శిరీష, ఉప్పులూరు, ఉండి నియోజకవర్గం

ఇంతకన్నా మార్పు ఏం కావాలి?



ఏ ముఖ్యమంత్రి హయాంలోనైనా ఎమ్మెల్యేలు ఇంటింటా తిరిగినా దాఖలాలు లేవు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఎమ్మెల్యేలు, మంత్రులను సైతం ఇంటింటికీ పంపారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తున్నారు. ఇంతకన్నా మార్పు ఏం కావాలి?

– కె.రోజావాణి, పి.గన్నవరం, తూర్పుగోదావరి జిల్లా

నేరుగా నగదు బదిలీ



సీఎంగా జగన్ బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి నేటి వరకు ప్రజలకు నేరుగా నగదు బదిలీ చేశారు. సంక్షేమం లబ్ధి అందని వారికి సైతం ఒకటికి, రెండు సార్లు అవకాశం కల్పించారు. ఇలాంటి సీఎం ఏ రాష్ట్రంలోనైనా ఉంటారా?

– చిట్టూరి శివప్రసాద్, పి.గన్నవరం, తూర్పుగోదావరి జిల్లా

ప్రజలకు వారధిగా ప్రణాళిక



ప్రజలకు ప్రజాప్రతినిధులు వారధిగా ఉండేలా సీఎం ప్రణాళికను రూపొందించారు. తద్వారా రాజకీయాల్లో నూతన ఒరవడిని సృష్టించారు. ప్రజలకు, అభివృద్ధి పనులకు మధ్య దళారీలు ఉండకుండా నగదు బదిలీని అమలు చేస్తున్నారు.

– ఎస్.సూర్యకుమారి, ఉండి నియోజకవర్గం

దెందులూరు/పెదవేగి/పెదపాడు:

ఆకాశమంత అభిమానం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): సంక్షేమ పాలనతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న జగనంటే వారికి అంతులేని అభిమానం. శనివారం ఏలూరు జిల్లా దెందులూరులో జరిగిన సిద్ధం సభలో అభిమానులు సీఎం జగన్‌పై తమ అభిమానాన్ని వివిధ రూపాల్లో చాటుకున్నారు.

ఉద్యోగం మానేసి బైక్‌పై ప్రచారం



విశాఖపట్నంలోని గాజువాకకు చెందిన ఆర్.అమరనాథ్‌రెడ్డి ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. జగన్ అంటే ఆయనకు ఎంతో అభిమానం. ఈ ఏడాది ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జగనన్నను గెలిపించుకోవడం కోసం ఉద్యోగం మానేసి తన సొంత బైక్‌ను వైఎస్సార్‌సీపీ జెండా రంగులతో నింపి ఇచ్ఛాపురం నుంచి బైక్ యాత్ర చేస్తున్నారు. గతవారం భీమిలిలో నిర్వహించిన సిద్ధం సభకు వెళ్లిన అమరనాథ్‌రెడ్డి.. శనివారం దెందులూరులో సిద్ధం సభకు వచ్చారు. జగన్ బొమ్మతో ఉన్న టీషర్టు ధరించి బైకుకు వైఎస్సార్‌సీపీ జెండాలు బిగించి, హెల్మెట్‌కు వైఎస్సార్‌సీపీ రంగులు వేయించి 'సిద్ధం' నినాదం ప్రదర్శిస్తూ సభా ప్రాంగణంలో కార్యకర్తలను ఆకర్షించారు.

'సిద్ధం' టాటూలతో...

ముఖ్యమంత్రి జగన్‌పై అభిమానంతో సిద్ధం సభకు వచ్చిన కార్యకర్తల చేతిపై కొందరు జగన్ అభిమానులు సిద్ధం టాటూలు వేస్తూ కనిపించారు. అనేకమంది యువకులు టాటూలు వేయించుకోవడానికి ఎగబడ్డారు. యువతులు సైతం టాటూలు వేయించుకోవడానికి ఉత్సాహం చూపారు. సభా ప్రాంగణంలో కొందరు యువకులు చేతులపై జెండా రంగులు వేసి ఉత్సాహపరిచారు. సిద్ధం సభా ప్రాంగణం వద్ద అభిమానుల చేతిలో రెపరెపలాడిన వైఎస్సార్‌సీపీ జెండాలు నీలాకాశంతో పోటీ పడ్డాయి. సభకు విచ్చేసిన జగన్ అభిమానుల్లో వేలాది మంది వైఎస్సార్‌సీపీ టోపీలు, మెడలో కండువాలు, పార్టీ రంగుల టీ షర్టులతో తమ అభిమానాన్ని చాటుకున్నారు.





జగన్ మామపై అభిమానం

అమ్మఒడితో పాటు తన తల్లికి వితంతు పింఛన్ ఇవ్వడమే కాక ఇంటి స్థలం ఇచ్చిన జగన్ మామపై అభిమానాన్ని ఒక బుడతడు బెలూన్ ఫ్యాన్‌తో సభకు వచ్చి చాటుకున్నాడు. తమకు ఉద్యోగాలు కల్పించి నెలనెలా జీతంతో పాటు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన జగనన్నను కళ్లారా చూడాలని అనేక మంది వలంటీర్లు వివిధ జిల్లాల నుంచి స్వచ్ఛందంగా సభకు తరలివచ్చారు.

జగన్ ప్రభం'జనం'



ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నిర్వహించిన 'సిద్ధం' సభకు తరలివెళుతున్న జనసందోహంతో కిక్కిరిసిపోయిన రహదారి

మరోసారి చాటిచెప్పిన ఏలూరు 'సిద్ధం' సభ

కిక్కిరిసిన 110 ఎకరాల ప్రాంగణం

- సభా ప్రాంగణంలో ఖాళీ లేక జాతీయ రహదారిపై నిలబడిన లక్షలాది మంది
- విజయవాడ వైపు 15 కి.మీలు.. రాజమహేంద్రవరం వైపు 17 కి.మీల మేర నిలిచిన వాహనాలు
- హాజరైన వారిలో అత్యధికులు 20 నుంచి 35 ఏళ్లలోపు యువతే
- జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకుంటే అభివృద్ధిలో రాష్ట్రం దూసుకెళ్తుందని విశ్వసిస్తోన్న యువత

సిద్ధం సభ ప్రాంగణం నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి: జనం.. జగన్ కలిస్తే ప్రభంజనమేనని గోదారమ్మ సాక్షిగా మరోసారి ప్రజలు చాటిచెప్పారు. రాష్ట్రంలో 175కు 175 శాసనసభ, 25కు 25 లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా శ్రేణులను సన్నద్ధం చేయడానికి శనివారం ఏలూరుకు సమీపంలో 'సిద్ధం' పేరుతో నిర్వహించిన సభకు కెరటాల్లా జనం పోటెత్తారు. ఉభయగోదావరి, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లోని 50 నియోజకవర్గాల నుంచి వేలాది వాహనాల్లో లక్షలాది మంది కదలివచ్చారు. సభా వేదికపైకి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేరుకోకముందే ప్రాంగణం కిక్కిరిసిపోయింది. లక్షలాది మంది ప్రజలు కోల్‌కత–చెన్నై జాతీయరహదారిపై నిలబడిపోయారు. సభా ప్రాంగణం నిండిపోవడం, జాతీయ రహదారిపై లక్షలాది మంది ప్రజలు బారులు తీరడంతో.. హైవేపై కలపర్రు టోల్ ప్లాజ్ నుంచి విజయవాడ వైపు 15 కి.మీల పొడవున.. రాజమహేంద్రవరం వైపు గుండుగొలను వరకూ 17 కి.మీల పొడవునా వాహనాలు నిలిచిపోయాయి. సభా ప్రాంగణం, జాతీయ రహదారిపై ఎన్ని లక్షల మంది ఉంటారో.. అదే స్థాయిలో ట్రాఫిక్‌లో చిక్కుకుపోయిన వాహనాల్లో జనం ఉంటారని చెబుతున్నారు. దుష్టచతుష్టయంపై యుద్ధానికి నేను సిద్ధం.. మీరు సిద్ధమా? అంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన రణగర్జనకు... సిద్ధమంటూ లక్షలాది గొంతులు ప్రతిధ్వనించాయి. ఎండ తీవ్రత పెరిగినా జనం లెక్క చేయలేదు. సీఎం జగన్ ప్రసంగాన్ని ఆసక్తిగా వింటూ జై జగన్ అంటూ నినదించారు. జగన్ ఒంటరివాడని దుష్టచతుష్టయం అనుకుంటోందని అంటే.. 'మీరేలా ఒంటరి అవుతారు.. మేమంతా మీ వెంటే.. మీ సైన్యం మేమే' అంటూ లక్షలాది గొంతులు నినదించాయి. భీమిలి సభ కంటే రెండు రెట్లు అధికంగా ఏలూరు సభకు జనం తరలివచ్చారు.

'చంద్ర'ముఖిపై అప్రమత్తం చేద్దాం

రాష్ట్రంలో గత 57 నెలలుగా అందిస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలన వల్ల ప్రతి ఇంట్లో.. గ్రామంలో.. నియోజకవర్గంలో వచ్చిన విప్లవాత్మక మార్పును కళ్లకు కట్టినట్లు వివరిస్తూ సీఎం జగన్ ప్రసంగించారు. సంక్షేమ పథకాల ద్వారా రూ.2.55 లక్షల కోట్లను పేదల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశామని.. చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా పనిచేసినప్పుడు ఇచ్చిన హామీల్లో పది శాతమైనా అమలు చేశారా? అని ప్రతి ఇంటికెళ్లి అడగాలంటూ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. వైఎస్సార్‌సీపీకి ఓటేయకపోవడం.. చంద్రబాబు నేతృత్వంలోని కూటమికి ఓటేయడమంటే సంక్షేమ పథకాల రద్దుకు ఆమోదం తెలిపినట్లేనన్నది ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాల ద్వారా 124 సార్లు సీఎం జగన్ బటన్ నొక్కి లబ్ధి చేకూర్చారని.. ఇప్పుడు ఒకటి అసెంబ్లీకి, ఒకటి పార్లమెంటుకు ఫ్యాను గుర్తు మీద బటన్ రెండు సార్లు నొక్కాలని.. లేదంటే.. చంద్రముఖి సైకిలెక్కుతుందని హెచ్చరించారు. టీ గ్లాసు పట్టుకొని పేదల రక్తం తాగేందుకు ఒక డ్రాకులా మాదిరిగా మీ తలుపు తడుతుందని గడపగడపకు చెప్పాలని పిలుపునిచ్చారు.

పోటెత్తిన యువత

సభకు హాజరైన వారిలో అత్యధికులు 20 నుంచి 35 ఏళ్లలోపు వారే ఉండటం గమనార్హం. యువతను అభిప్రాయ నిర్దేతలుగా రాజకీయ పరిశీలకులు భావిస్తారు. ఏలూరు సభకు యువత పోటెత్తడానికి ప్రధాన కారణం సీఎం వైఎస్ జగన్ విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో తెచ్చిన విప్లవాత్మక మార్పులేనని అంటున్నారు. వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకుంటేనే.. రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని బలంగా విశ్వసిస్తుండటం వల్లే యువత వైఎస్సార్‌సీపీ పక్షాన సైనికుల్లా నిలబడుతున్నారని చెబుతున్నారు. ఈ సభకు యువతతో పోటీపడి వృద్ధులు కూడా తరలివచ్చారు.

ఉదయం నుంచే బారులు

సభకు సీఎం జగన్ మధ్యాహ్నం మూడు గంటలకు వస్తారని తెలిసినా.. ఉదయం 11 గంటల నుంచే జనం తరలివచ్చారు. మధ్యాహ్నం 2 గంటలకే సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. దీంతో కోల్‌కతా–చెన్నై జాతీయ రహదారిపై లక్షలాది మంది జనం నిలబడిపోయారు. సభలో సీఎం వైఎస్ జగన్ ప్రసంగిస్తున్నంత సేపు ఇంకా వాహనాలు వస్తూనే ఉన్నాయి. ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో వేలాది మంది సభకు రాలేక వెనుదిరిగారు.

దుష్ట చతుష్టయాన్ని తరిమి కొడదాం

అందుకు ప్రతి కార్యకర్తా సైనికుడై కదలాలి

- రాష్ట్రంలో మరోసారి సంక్షేమ పాలన సాధిద్దాం
- సిద్ధం సభలో వైఎస్సార్‌సీపీ నేతల పిలుపు

సాక్షి, భీమవరం: 'రాష్ట్రంలో మరో యుద్ధానికి సమయం ఆసన్నమైంది. ఇది మంచికి, చెడుకీ... ప్రజా సేవకునికి, ప్రజా ద్రోహులకూ... సంక్షేమానికి, విధ్వంసానికీ మధ్య యుద్ధం. ఇందులో మంచినే అందరూ కోరుకోవాలి. దుష్ట చతుష్టయాన్ని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలి. జననేత సారథ్యంలో పేదల ఇంట సంక్షేమ కాంతులు విరజిల్లాలంటే ప్రతి ఒక్కరూ చేతులు కలపాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకునేందుకు మరలా వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాలి. ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలి.' అని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ సమర శంఖారావం పూరిస్తూ ఏలూరు జిల్లా దెందులూరులోని సహారా గ్రౌండ్స్‌లో శనివారం నిర్వహించిన సిద్ధం సభలో నాయకుల ప్రసంగాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఆ ప్రసంగాల వివరాలు వారి మాటల్లోనే..

జగన్ పాలన వల్లే ధైర్యంగా జనంలోకి



గతంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశానని చెబుతాడు ఓ వ్యక్తి. పదేళ్లుగా పార్టీ నడుపుతున్నానంటూ ప్యాకేజీకి అమ్ముడుపోతాడు మరో నాయకుడు. వీళ్లంతా మన నాయకుడిని ఎదుర్కొనేందుకు వస్తున్నామని చెప్తున్నా... ఇప్పటివరకు తమ అభ్యర్థుల పేర్లనే చెప్పలేకపోతున్నారు. కానీ సీఎం జగన్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా 175 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్నారు. గతంలో చంద్రబాబు పాలనలో ఏ ఒక్క ప్రజాప్రతినిధి అయినా ప్రజల వద్దకు వచ్చారా... ఈ రోజు 175 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు ధైర్యంగా ప్రజల్లోకి వెళుతున్నారంటే అది సీఎం జగన్ సుపరిపాలన వల్లే.

– వెలంపల్లి శ్రీనివాస్, విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే

ఇక వార్ వన్ సైడే



ఇది జనమా జన సంద్రమా, లేక జగనన్న ప్రభంజనమా. ప్రజలకు అండగా నిలవడమే తప్ప మడమ తిప్పని నాయకుడు జగన్. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారతకు కొత్త భాష్యం చూపించిన కార్యసాధకుడు మన సీఎం. అందుకే ఆయన్ని చూస్తే పేదలకు కొండంత బలం. మా బలం పేరు జగన్, మా కమిట్‌మెంట్ పేరు కూడా జగన్. ఈ రోజు 175 స్థానాల్లో పిచ్ ఏదైనా విజయం మనదే. జగనన్న రంగంలోకి దిగాక ఇక వార్ వన్ సైడే.

– కొఠారు అబ్బయ్యచౌదరి, దెందులూరు ఎమ్మెల్యే

హామీలన్నీ అమలు చేసిన ఏకైక నాయకుడు జగన్



నమ్మకానికి మారుపేరు జగన్‌మోహన్‌రెడ్డి అయితే.. మోసానికి మారుపేరు చంద్రబాబు. పేదల పక్షపాతి జగన్మోహన్‌రెడ్డి సమాజం కోసం పాటుపడుతుంటే.. పనికిమాలిన కొడుకు కోసం చంద్రబాబు పాకులాడుతున్నారు. దాదాపు పదేళ్లు టీడీపీలో ఉండి ఎంపీగా పనిచేశాను. ఈ నాలుగున్నరేళ్లు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చూశాను. మేనిఫెస్టోలో ఉన్న ప్రతి హామీనీ అమలు చేసిన సీఎం ఈయన ఒక్కరే. పేదల కోసం రెండున్నర లక్షల కోట్లు ఖర్చు చేసిన ఘనత ఈ ముఖ్యమంత్రిదే. తన పిల్లల మాదిరి పేదల పిల్లలు పెద్ద చదువులు చదువుకోవాలని, అంబేడ్కర్ అంతటి గొప్పవాళ్లు కావాలని ఆలోచన చేసిన నాయకుడు జగన్. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించుకుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది.

– కేశినేని నాని, ఎంపీ

జనం హృదయాల్లో జగన్ సుస్థిర స్థానం



పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న సమరంలో పేదల పక్షాన పోరాడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజానీకం అండగా ఉంది. దానికి నిదర్శనం ఈ సభకు తరలివచ్చిన అశేష జనవాహిని. ఐదేళ్ల క్రితం అనితర సాధ్యమైన 3,650 కిలో మీటర్ల సుదీర్ఘ పాదయాత్రలో చేసిన వాగ్దానాలనే మేనిఫెస్టోగా చేసుకుని ఐదేళ్ల పాలనలో వాటన్నింటినీ నెరవేర్చి కోట్లాది మంది ప్రజల హృదయాల్లో ఆయన సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. మీకు మంచి జరిగిందనుకుంటేనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటేయమని అడిగిన సీఎం జగన్ లాంటి దమ్మున్న నాయకుడు దేశ చరిత్రలో ఎవ్వరూ లేరు. – ఆళ్ల నాని, ఏలూరు ఎమ్మెల్యే

అబద్ధం అంటే చంద్రబాబు... జగన్ అంటే నిజం...



ఈ దేశంలో ప్రజాస్వామ్యానికి జ్యూడీషియరీ, లెజిస్లేటరీ, ఎగ్జిక్యూటివ్, జర్నలిజం నాలుగు స్తంభాలు. దురదృష్టం ఏమిటంటే ఈ నాలుగో స్తంభాన్ని ఈనాడు అనే కల్తీ సిమెంట్‌తో, ఆంధ్రజ్యోతి అనే కల్తీ రాళ్లతో, ఏబీఎన్ అనే బొండి ఇసుకతో, పవన్ కళ్యాణ్ అనే ఉప్పు నీటితో చంద్రబాబు నిర్మించిన ప్రజాస్వామ్యం పడిపోదా ? ఆలోచించండి. 600 హామీలిచ్చి ఒక్కటీ అమలు చేయని చంద్రబాబు అబద్ధం అయితే, నిజం అనే మన నాయకుడు నవరత్నాలే ఇచ్చాడు. పేదవాడికి ఇంగ్లిష్ విద్య అందిస్తుంటే ఈ అబద్ధపు చంద్రబాబు అడ్డుపడుతున్నాడు. తెలుగుదేశం కార్యకర్త అవినీతికి కేరాఫ్ అయితే, వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఎవరైనా నిజాయితీకి నిలువుటద్దం.

– చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర మంత్రి

జగనన్న పిలుపే ఒక ప్రభంజనం



సిద్ధం.. ఈ పదమే ఒక వైబ్రేషన్. జగనన్న పిలుపే ఒక ప్రభంజనం. ఐదేళ్ల కాలంలో చెప్పిన ప్రతి వాగ్దానం నెరవేర్చిన ఏకైక నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి. 2014 ఎన్నికల ముందు చంద్రబాబు ఊరూవాడా తిరిగి డ్వాక్రా రుణమాఫీ చేస్తానని మహిళలను నమ్మించి అధికారంలోకి వచ్చాక ఏవిధంగా వంచించాడో రాష్ట్రంలోని 79 లక్షల డ్వాక్రా అక్కచెల్లెమ్మలందరికీ తెలుసు. వారంతా మరలా జగన్‌ను సీఎం చేసేందుకు ఈరోజు సిద్ధంగా ఉన్నారు. బాబు హయాంలో 30 లక్షలమందికి పింఛన్లిస్తే ఈ రోజు 65 లక్షల 35 వేల మందికి మన జగన్ అందిస్తున్నారు. నాడు ఒక్క ఇంటి పట్టా ఇవ్వకపోగా... ఈ ప్రభుత్వం 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చింది. 45 ఏళ్లు నిండిన 26 లక్షల మంది మహిళలకు చేయూత పథకం ద్వారా సాయం అందిస్తున్నారు. పిల్లలను చదివించుకునేందుకు 50 లక్షల మందికి అమ్మ ఒడి పథకం అందిస్తున్నారు.

– పినిపే విశ్వరూప్, రాష్ట్ర మంత్రి

జగన్ జన బలం సుప్ర'సిద్ధం'!

టీడీపీ వెన్నులో వణుకు

వైఎస్సార్‌సీపీ 'సిద్ధం' సభల జయప్రదంతో అంతర్మథనం

చంద్రబాబు రా.. కదలి రా.. విఫలంపై ఆవేదన

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 'సిద్ధం' పేరుతో నిర్వహిస్తున్న ఎన్నికల శంఖారావ సభలు తెలుగుదేశం పార్టీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్నాయి. ఈ సభలు జరుగుతున్న తీరు, వాటికి వస్తున్న జనాన్ని చూసి వారు గెలుపుపై ఆశలు వదిలేసుకుంటున్నారు. జగన్ జన బలం సుప్రసిద్ధమేనని, అయితే గత వారం భీమిలిలో జరిగిన సభతోపాటు శనివారం దెందులూరులో నిర్వహించిన సభ అంతకుమించి సూపర్ సక్సెస్ అయ్యాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీంతో టీడీపీ పూర్తిగా అంతర్మథనంలో పడిపోయింది. ఇప్పటి వరకు రకరకాల ప్రచారాలతో తమ పార్టీ అధికారంలోకి వచ్చేస్తుందంటూ ఊదరగొడుతున్న టీడీపీ అధిష్టానమూ ఈ పరిణామాలతో ఉలిక్కిపడుతోంది. అదేపనిగా వైఎస్సార్‌కు, జగన్‌కు వ్యతిరేకంగా దుష్ప్రచారాలు చేసినా, ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి మరీ వ్యతిరేక ప్రచారాన్ని చేయించినా అవేమీ పనిచేయడం లేదని, జనంలో జగన్‌కు ఉన్న ఆదరణను తగ్గించలేకపోయాయని తేలడంతో టీడీపీ డీలాపడిపోయింది. తమ పార్టీ నిర్వహించే సభలకు జనం రాకుండా, వైఎస్ జగన్ సభలకు జనం పోటెత్తుండడం తమ నైతిక ఓటమికి సంకేతమని ఆ పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు.

'రా కదలి రా' అట్టర్ ఫ్లాప్‌తో ఆవేదన

చంద్రబాబు గత నెలలో నిర్వహించిన 'రా కదలిరా' సభలు అట్టర్‌ఫ్లాప్ కావడాన్ని గుర్తుచేసుకుని టీడీపీ నేతలు కుమిలిపోతున్నారు. ఈ సభలను 25 పార్లమెంటు నియోజకవర్గాల్లో నిర్వహించాలని, ఒక్కో సభకు కనీసం లక్ష మందిని, కుదరకపోతే 50 వేల మందినైనా సమీకరించాలని ప్రణాళిక రూపొందించారు. కానీ అతికష్టం మీద 16 సభలు నిర్వహించగలిగారు. ఏ ఒక్క సభకూ 20 వేల మందిని మించి తీసుకురాలేకపోయామని ఆ పార్టీ సీనియర్లే ఆవేదన చెందుతున్నారు. సభలకు జనం రాకపోతుండడంతో చంద్రబాబు మధ్యలోనే వాటికి విరామం ఇచ్చారు. ఏం చేయాలోనని మంతనాలు జరిపారు. తాము సభలు నిర్వహించలేమని, జనాన్ని సమీకరించలేమని చాలాచోట్ల నేతలు చేతులు ఎత్తేసినట్టు సమాచారం. దీంతో అర్ధాంతరంగా సభలు ఆపితే సమాధానం చెప్పుకోలేమని, ఎలాగోలా ముగించడానికి అధిష్టానం అష్టకష్టాలు పడుతోంది.

బాబును జనం నమ్మడం లేదు

మోసాలు, నయవంచనతో చంద్రబాబు ప్రజల నమ్మకం కోల్పోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని ఆ పార్టీ నాయకులే అసహనం వ్యక్తం చేస్తున్నారు. అబద్ధాలు, కట్టుకథలతో జనాన్ని మళ్లీ మోసం చేయాలని శత విధాలుగా యత్నిస్తున్నా.. జనం నుంచి స్పందన లేదని, బాబు ప్రసంగం కూడా పస లేకుండా ఉంటుందని, వైఎస్ జగన్‌పై విషం కక్కడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని టీడీపీ నేతలు చర్చించుకుంటున్నారు. జగన్‌ను తిట్టడం తప్ప అధికారంలో ఉన్నప్పుడు తాను ఏం చేశానో చెప్పే పరిస్థితి చంద్రబాబుకు లేదని అభిప్రాయపడుతున్నారు. కొత్తగా ఏం చేస్తారో కూడా బాబు స్పష్టంగా చెప్పలేకపోతున్నారని, ఉన్న పథకాలనే పేర్లు మార్చి తానూ ఇస్తానని చెప్పడాన్ని ప్రజలు విశ్వసించడం లేదని పేర్కొంటున్నారు. ఫలితంగా వచ్చే ఎన్నికల్లోనూ తమకు ఓటమి తప్పదని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు విశ్లేషించుకుంటున్నారు.

అనిల్‌కుమార్ యాదవ్‌కు అఖండ మెజార్టీ ఖాయం

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు: పల్నాడు జిల్లా నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అనిల్‌కుమార్ యాదవ్‌ను అఖండ మెజార్టీతో గెలిపించి, సీఎం వైఎస్ జగన్‌కు బహుమతిగా ఇస్తామని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. పెదకూరపాడులోని ఎంపీపీ కార్యాలయంలో శనివారం విలేకరులతో శంకరరావు మాట్లాడుతూ టీడీపీ, కాంగ్రెస్, జనసేన పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారన్నారు. వైఎస్సార్‌సీపీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని చెప్పారు. నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా ఇప్పటి వరకు అగ్రవర్ణాల వారే పోటీ చేశారని, ఇప్పుడు సీఎం జగన్ బీసీని ఎంపీ అభ్యర్థిగా ప్రకటించి చరిత్రను తిరగరాశారన్నారు.

గిరిజన బతుకుల్లో వెలుగులు నింపిన సీఎం జగన్

రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్



విజయనగరం అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో గిరిజన బతుకుల్లో వెలుగులు ప్రకాశిస్తున్నాయని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్ అన్నారు. విజయనగరంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గాంధీజీ, అంబేద్కర్, పూలే కలలు గన్న సంక్షేమ, సామాజిక స్వరాజ్యపాలనను సీఎం వైఎస్ జగన్ సాకారం చేస్తున్నారన్నారు. పైసా అవినీతి లేకుండా వివిధ సంక్షేమ పథకాల ఆర్థిక లబ్ధిని నేరుగా లబ్దిదారుల ఖాతాలకే రూ.2.60 లక్షల కోట్లు జమచేయడం దేశంలో ఏపీలోనే సాధ్యమైందన్నారు. గిరిజనులకు ఉప ముఖ్యమంత్రి హోదా కల్పించిన తొలి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలుస్తారని తెలిపారు. టీడీపీ పాలనలో గిరిజనుల సంక్షేమానికి రూ.5 వేల కోట్లు మాత్రమే ఖర్చుపెడితే జగనన్న పాలనలో రూ.20 వేల కోట్లు కేటాయించారని వివరించారు.

రాష్ట్ర ప్రగతికి 'రామోజీ' పొగ

ఐటీ సంస్థలు రాకుండా విష ప్రచారం

ఇండస్ట్రీ 4, ఐవోటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలు విశాఖలో ఏర్పాటు కాలేదా?

అదానీ డేటా సెంటర్, ఐటీ పార్క్, రహేజా ఐటీ పార్క్ చూడలేరా?

సాక్షి, అమరావతి/సాక్షి, విశాఖపట్నం: రాష్ట్ర ప్రగతికి రామోజీ పొగ పెడుతున్నారు. ఐటీ రంగంలో రాష్ట్రం అభివృద్ధి చెందకుండా విష ప్రచారంతో అడ్డుకుంటున్నారు. గత నాలుగు నెలలుగా ఈనాడులో నెలకో అసత్య కథనంతో ప్రగతికి ప్రతిబంధకంగా మారారు. శనివారమూ ఇలాగే ఓ విష కథనం ప్రచురించి యువతను, ఐటీ సంస్థలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారు. చంద్రబాబు హయాంలో ఐటీ రంగం ఏమాత్రం అభివృద్ధి చెందకపోయినా ఒక్క ముక్కా రాయని రామోజీ.. ఇప్పుడు అనేక దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వచ్చినా తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నారు. చంద్రబాబు హయాంలో హెచ్‌సీఎల్ తప్ప (అది కూడా 2020 మార్చిలో ప్రారంభమైంది) తప్ప పేరున్న ఒక్క ఐటీ సంస్థా రాలేదు. కానీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభించింది. విప్రో కూడా డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభిస్తోంది. అమెజాన్, టీఈఎల్, రాండ్ శాండ్, టెక్నోటాస్క్, ఐజెన్ అమెరికా సాఫ్ట్‌వేర్, టెక్‌బుల్, కాంప్లెక్స్ సిస్టమ్స్ వంటి అనేక సంస్థలు వచ్చాయి.

అదో పెద్ద కుంభకోణం

డిజిగ్నేటెడ్ టెక్నాలజీ పార్క్స్ పథకాన్ని రద్దు చేశారంటూ ఈనాడు గోల పెట్టింది. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ఓ పెద్ద కుంభకోణం. ఎటువంటి కంపెనీలూ రాకపోయినా రియల్ ఎస్టేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చేలా పథకాన్ని రూపొందించారు. ఈ పథకం కింద నిర్మించిన భవనాల్లో కంపెనీలు రాకపోతే 70 శాతం అద్దెను, అది కూడా బిల్డర్ ఎంత నిర్ణయిస్తే అంత రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి. అందుకే ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ పథకాన్ని ప్రభుత్వం రద్దు చేసింది.



ఐటీకీ పొగబెట్టారు

నిక్సీ వస్తే వెలుగులే

విశాఖ కేంద్రంగా నేషనల్ ఇంటర్నెట్ ఎక్స్ఛేంజి ఆఫ్ ఇండియా (నిక్సీ) ద్వారా ఇంటర్నెట్ ఎక్స్ఛేంజి కార్యకలాపాలు మొదలు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇటీవలే నిక్సీ బృందం విశాఖను సందర్శించింది. విశాఖలో ఈ కేంద్రం కార్యకలాపాలు ప్రారంభించేందుకు అన్ని అవకాశాలూ పుష్కలంగా ఉన్నాయని నిర్ధారించింది. ఇంటర్నెట్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటైతే ఇతర రాష్ట్రాల నుంచి డేటా కొనుక్కోవాల్సిన అవసరం ఉండదు. తక్కువ ఖర్చుతో కూడిన నాణ్యమైన, వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందుతాయి. తద్వారా అనేక కంపెనీలు రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభిస్తాయి.

మూడు రెట్లు పెరిగిన అంకురాలు

అంకుర సంస్థలు మూడు రెట్లు పెరిగాయని శుక్రవారమే రాజ్య సభలో కేంద్ర వాణిజ్య శాఖ సహాయ మంత్రి చెప్పినప్పటికీ..., కళ్లకు, చెవులకు గంతలు కట్టుకున్న రామోజీ రాష్ట్ర యువత మెదళ్లలోకి విషం ఎక్కించే ప్రయత్నం చేశారు. 2019లో రాష్ట్రంలో 161 స్టార్టప్‌లు ఉండగా ఇప్పుడు 586కు చేరాయి. వీటిలో ఉద్యోగుల సంఖ్య 1,552 నుంచి 55,669కు పెరిగింది. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత దేశంలో ఎక్కడా లేని విధంగా నాలుగో పారిశ్రామిక రంగం ఇండస్ట్రీ 4కు చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని కల్పతరవు పేరిట విశాఖలో ఏర్పాటు చేశారు. అక్కడ పెద్ద ఎత్తున స్టార్టప్‌లు వస్తున్నాయి. అలాగే నాస్కామ్ సహాయంతో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాల స్టార్టప్‌ల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు చేశారు. ఆంధ్రా యూనివర్సిటీలో ఏ హబ్, ఓడల నిర్మాణంపైన, మెడ్‌టెక్ జోన్‌లోనూ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలు ఏర్పాటు చేశారు. విశాఖ నుంచి హెచ్ఎస్‌బీసీ వెళ్లిపోయిందంటూ ఈనాడు వాపోయింది. వాస్తవంగా చైనాకు చెందిన ఆ సంస్థ విశాఖే కాదు.. దేశంలోని అన్ని కార్యాలయాలను మూసివేసింది. ఆ భవనంలో డబ్ల్యూఎన్ఎస్ కార్యాలయం నడుస్తోంది. ఐబీఎం వెళ్లిపోయిందంటూ ఈనాడు మరో అబద్ధం అచ్చేసింది. వాస్తవానికి ఐబీఎం అనుబంధ సంస్థ ఐబీఎం దక్ష 2007లో విశాఖలో ఏర్పాటైంది. ఆ తర్వాత ఐబీఎం దానిని కన్సంట్రిక్స్ అనే సంస్థకు విక్రయించింది. కన్సంట్రిక్స్ విశాఖ వెలుపల కార్యకలాపాలను కొనసాగిస్తోంది. ఇప్పుడు ఆ బిల్డింగ్‌లో ఇన్ఫినిటీ అనే సంస్థ పనిచేస్తోంది.

65 కంపెనీలు 47,908 మందికి ఉద్యోగాలు

గత నాలుగున్నరేళ్లలో రాష్ట్రంలో ఐటీ రంగంలో కొత్తగా 65 కంపెనీలు ఏర్పాటైనట్లు అధికారిక లెక్కలే చెబుతున్నాయి. వీటి ద్వారా కొత్తగా 47,908 మందికి ఉద్యోగాలొచ్చాయి. 2019లో చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయేనాటికి రాష్ట్రంలో ఐటీ ఉద్యోగుల సంఖ్య 27,643 కాగా, ఇప్పుడు 75,551 మందికి పెరిగింది. వైఎస్ జగన్ ప్రభుత్వ సహకారంతో దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి రావడంతోపాటు ఇప్పటికే కార్యకలాపాలు సాగిస్తున్న కంపెనీలు విస్తరణ చేపట్టాయి. విశాఖలో కార్యకలాపాలు ప్రారంభించిన టెక్ మహీంద్రా విజయవాడకు విస్తరించింది. హెచ్‌సీఎల్ విజయవాడ నుంచి తిరుపతికి విస్తరించింది. విశాఖలో ఉన్న డబ్ల్యూఎన్ఎస్, పల్సస్ ఐడీఏ వంటి 30కి పైగా ఐటీ కంపెనీలు విస్తరణ చేపట్టాయి. 2012లో 50 మందితో ప్రారంభమైన డబ్ల్యూఎన్ఎస్ గ్లోబల్ సర్వీసెస్ ఉద్యోగుల సంఖ్య ఇప్పుడు 3,300 దాటింది. వీరిలో 2,000 మంది ఉద్యోగులు గత రెండేళ్లలోనే చేరినట్లు ఆ సంస్థ సీఈవో కేశవ్ ఆర్ మురుగేష్ స్వయంగా ప్రకటించారు. 2019లో 40 మందితో ప్రారంభించిన తమ సంస్థలో ఉద్యోగుల సంఖ్య 4,200 దాటినట్లు పల్సస్ సీఈవో గేదెల శ్రీనుబాబు తెలిపారు. రాష్ట్రంలో ఐటీ రంగం ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం మూడు కాన్సెప్ట్ సిటీలు ఏర్పాటు చేస్తోంది. ప్రైవేటు రంగంలో ఐటీ పార్కులనూ ప్రోత్సహిస్తోంది. రూ.21,844 కోట్లతో అదానీ డేటా సెంటర్, భారీ ఐటీ టవర్‌ను ఏర్పాటు చేస్తోంది. రహేజా గ్రూపు ఇనార్బిట్ మాల్‌తో పాటు ఐటీ టవర్ నిర్మిస్తోంది. ఏపీఐఐసీ రూ.2,300 కోట్లతో మధురవాడలో 19 ఎకరాల్లో 'ఐ స్పేస్' పేరుతో ఐటీ టవర్ నిర్మిస్తోంది. విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సులో ఐటీ రంగానికి సంబంధించి 65 ఎంవోయూలు జరిగాయి. ఈ ఒప్పందాల ద్వారా రూ.28,867 కోట్ల పెట్టుబడులతో పాటు 1,14,255 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

అందరి ఆమోదంతోనే 'ల్యాండ్ టైటిలింగ్'పై ముందుకు..

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం (పీఎన్ కాలనీ) : అందరి ఆమోదంతోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ముందుకెళ్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని బీఆర్ఆర్ వంశధార కార్యాలయంలో శనివారం బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియతో మాట్లాడుతూ భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక యాక్ట్‌ను సూచించిందని, టైటిల్ సక్రమంగా ఉండాలన్న తలంపుతో 20 ఏళ్ల అధ్యయనం తర్వాత నీతి ఆయోగ్ సూచించిన మోడల్ యాక్ట్.. ల్యాండ్ టైటిలింగ్ అన్నారు. న్యాయవాదుల అభ్యంతరాలను పునఃపరిశీలించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. వెబ్‌సైట్ ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు. కోర్టు డైరెక్షన్‌ను పరిశీలించాకే అమలు చేస్తామని స్పష్టం చేశారు. మనం చేసే ఈ చట్టాన్ని మరో 8, 9 రాష్ట్రాలు పరిశీలిస్తున్నాయని వెల్లడించారు. రాష్ట్రంలో 17వేల రెవెన్యూ గ్రామాలకు గాను నాలుగు వేల గ్రామాల్లో భూముల సర్వే పనులు పూర్తయినట్టు తెలిపారు. సర్వే నంబర్ ప్రకారం మ్యాప్స్‌తో సహా గుర్తించాకే ఈ చట్టాన్ని అమలు చేయడం సాధ్యమవుతుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలుపై న్యాయవాదుల అభిప్రాయాలను గౌరవిస్తున్నామని, యధావిధిగా విధుల్లో చేరాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 71 వేల ఎకరాలు సేకరించి 31.65 లక్షలకు పైగా పేదలకు ఇంటి పట్టాలిచ్చినట్టు తెలిపారు. 12 లక్షల మందికి పైగా పేదలకు ఇళ్లు ఇచ్చినట్టు వెల్లడించారు. పట్టాలు పొందిన వారంతా రెవెన్యూ సెక్రటరీని కలిసి రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని సూచించారు. ఇందుకు నయాపైసా చెల్లించక్కర్లేదన్నారు. విశాఖలో తహసీల్దార్ హత్య కేసులో నిందితులు ఎంతటివారైనా ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందన్నారు. వంశధార–బాహుదా అనుసంధానాన్ని రూ.6 వేల కోట్లతో టీడీపీ నేతలు రూపొందించినా.. ప్రజలకు పెద్ద ఉపయోగం లేదని ధర్మాన వివరించారు.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం ॥ 4-2-2024





'మీ ఎట్ 21' వైరల్ ట్రెండ్

ఇన్‌స్టాగ్రామ్‌లో ఇప్పుడు 'మీ ఎట్ 21' వైరల్ ట్రెండ్ నడుస్తోంది. ఈ ట్రెండ్‌లో భాగంగా 21 ఏళ్ల వయసులోని తమ ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో యూజర్‌లు పోస్ట్ చేస్తున్నారు. ఆ వయసులో తమ తీపి, చేదు జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకుంటున్నారు.

అరిజోనా (యూఎస్)కు చెందిన 43 ఏళ్ల డామిన్ రఫ్ ఈ ట్రెండ్‌కు కారణం. మెక్సికోలో జరిగిన తన 21 వ బర్త్‌డే ఫోటోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు.ఈ ఫోటో 'ఇంతింతై... అంతంతై' చివరికి వైరల్ ట్రెండ్‌గా మారింది.

కరీనా కపూర్, ప్రియాంక చోప్రా, కాజల్‌లు కూడా ఈ వైరల్ ట్రెండ్‌లో భాగం అయ్యారు. కరీనా కపూర్ తన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. 'అశోక' సినిమాలో షారుఖ్‌ఖాన్ పక్కన ఉన్న ఫోటోను షేర్ చేస్తూ 'ఫీలింగ్ 21 దిస్ మార్నింగ్' అనే కాప్షన్ ఇచ్చింది. మరో ఫోటోకు '21' అని కాప్షన్ ఇచ్చి రెడ్ హార్ట్ ఇమోజీ జోడించింది. ప్రియాంక చోప్రా మోడలింగ్ రోజుల నాటి ఫోటోలను షేర్ చేసి 'లెర్న్ ఏ లాట్ సిన్స్ దెన్' అని కాప్షన్ ఇచ్చింది. బైక్‌పై కూర్చున్న తన ఫోటో షేర్ చేస్తూ 'ఉయ్ డిడ్ వెల్. ప్యాట్ ఆన్ ది బ్యాక్ ఫర్ ది యంగర్ మీ' అని కాప్షన్ ఇచ్చింది కాజల్.

వైరల్

వర్చువల్ ఎవరెస్ట్ జర్నీ

ఎవరెస్ట్ శిఖరం 360 డిగ్రీల కెమెరా వ్యూ ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. వర్చువల్ జర్నీ రూపంలో సరికొత్త అనుభవాన్ని అందిస్తోంది. పర్వతారోహకులు ఎదుర్కొనే కఠినమైన వాతావరణ పరిస్థితులను అనుభవంలోకి తెచ్చేలా ఉంటుంది ఈ వర్చువల్ జర్నీ. స్కిల్డ్ మౌంటెనీర్స్ టీమ్ ఈ ఫుటేజీని కాప్చర్ చేసింది.



'ఏ 360 డిగ్రీ కెమెరా వ్యూ ఫ్రమ్ ది టాప్ ఆఫ్ మౌంట్ ఎవరెస్ట్' కాప్షన్‌తో అష్రఫ్ జట్ర 'ఎక్స్'లో పోస్ట్ చేసిన ఈ వీడియో వేలాది వ్యూస్‌ను సొంతం చేసుకుంది. పర్వతారోహక బృందం ధైర్యసాహసాలకు, సాంకేతిక నైపుణ్యానికి నెటిజనులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

'టాప్ ఆఫ్ ది వరల్డ్! థ్యాంక్‌ఫుల్ ఫర్ గాడ్స్ క్రియేషన్'... నెటిజనుల నుంచి ఇలాంటి కామెంట్స్ ఎన్నో కనిపించాయి.

దొరకునా ఇటువంటి దోశ!

● ఈ దోశను గాల్లో విసురుతారు



'వ్యాపారం అన్నాక నమ్మకమే కాదు కాస్త స్పెషాలిటీ కూడా ఉండాలి' అంటూ రకరకాల పబ్లిసిటీ గిమ్మిక్కులు చేస్తుంటారు కొందరు వ్యాపారులు. ముంబైలో 'వికెట్-కీపర్ దోశవాలా' అనే టిఫిన్ సెంటర్ ఉంది. బోడిగుండుకూ మోకాలికీ ముడిపెట్టినట్లు 'వికెట్ కీపర్‌కు, దోశకు ఏమిటి సంబంధం?' అనే క్వొశ్చన్ వస్తుంది.

ఈ టిఫిన్ సెంటర్ స్పెషాలిటీ ఏమిటంటే...

పెనం మీద తయారైన వేడి వేడి దోశను కస్టమర్‌కు ప్లేట్లో పెట్టి ఇవ్వరు.

కస్టమర్ ఒక ప్లేటు పట్టుకొని కాస్త దూరంలో నిలబడాలి. పెనం మీద ఉన్న వేడి వేడి దోశను బాల్‌ని విసిరినట్లు గాల్లో విసిరేస్తారు. కస్టమర్ మహాశయుడు ఈ దోశను తన ప్లేటుతో క్యాచ్ పట్టాలి.

'ఇదేమి పిచ్చి నాయనా' అని మనం అనుకున్నా సరే 'ఆ కిక్కే వేరప్పా' అంటున్నారు ఈ టిఫిన్ సెంటర్‌కు రెగ్యులర్‌గా వచ్చే కస్టమర్‌లు.

తమ్ముడూ... ఎలా ఉన్నావు?



మనం స్కూటర్‌పై వెడుతుంటే పక్కన కారులో మన అభిమాన హీరో లేదా క్రికెటర్ కనిపిస్తే 'ఇది కలా? నిజమా?' అనుకుంటాం. సచిన్ టెండూల్కర్ వీరాభిమానికి కూడా ఇలాంటి అనుభవమే ఎదురైంది.

టూ వీలర్‌పై వెళుతున్న హరీష్‌కుమార్‌ను కారులో వెళుతున్న వ్యక్తి 'ఎయిర్‌పోర్ట్‌కు ఎలా వెళ్లాలి?' అని అడిగాడు.

సమాధానం చెప్పడానికి రెడీ అయిన హరీష్ అటువైపు చూసి స్వీట్ షాక్‌కు గురయ్యాడు. అతడు ఎవరో కాదు సచిన్ టెండూల్కర్. రోడ్డు మీద నుంచి క్లౌడ్ 9లోకి వెళ్లిన హరీష్ 'నమ్మలేకపోతున్నాను. థ్యాంక్యూ గాడ్' అన్నాడు. ఆటోగ్రాఫ్ ఇచ్చి సెల్ఫీ దిగిన సచిన్ హెల్మెట్ ధరించి డ్రైవ్ చేస్తున్నందుకు హరీష్‌ను అభినందించాడు. 'నేను కూడా సీటు బెల్ట్ ధరించాను చూడు' అన్నాడు.

హరీష్ ధరించిన ముంబై ఇండియన్స్ జెర్సీ వెనుక 'టెండూల్కర్ 10 ఐ మిస్ యూ' అనే అక్షరాలు కనిపిస్తాయి. కారులో వస్తున్న సచిన్‌కు ఆ అక్షరాలు కనిపించాయి. అభిమానితో కాసేపు ఆప్యాయంగా మాట్లాడేలా చేశాయి. ఈ వీడియో క్లిప్‌ను సచిన్ టెండూల్కర్ ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశాడు. ఇది క్విక్‌గా వైరల్ అయింది. అయిదు మిలియన్‌లకు పైగా వ్యూస్ వచ్చాయి.

ముకాబులా పాట ఘంటసాల పాడితే...




'రెహమాన్‌జీ... ముక్కాలా ముకాబులా పాటను ఘంటసాల గొంతులో వినిపిస్తే వినాలని ఉంది'

'ఒకే ఒక్కడు సినిమాలో జానకి పాడిన ధీరా మగధీరా పాటను భానుమతి గొంతులో వినిపించగలరు'... ఇలాంటి విన్నపాలెన్నో సోషల్‌మీడియా వేదికగా వినిపిస్తున్నాయి.

రజనీకాంత్ 'లాల్ సలాం' సినిమాలోని ఒక పాట కోసం దివంగత గాయకులు బంబా బక్యా, షాహుల్ హమీద్ గొంతులను ఏఆర్ రెహమాన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)తో రీక్రియేట్ చేసిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన రెహమాన్ పోస్ట్ వైరల్ కావడం మాట ఎలా ఉన్నా...'బంబా బక్యా-షాహుల్ హమీద్‌ల గురించి తెలియనివారు గూగుల్‌లో సెర్చ్ చేస్తున్నారు. వారి గురించి విశేషాలు తెలుసుకుంటున్నారు.

గోపాల మురిపాల బాల

కొన్ని వీడియోలు వైరల్ కావడానికి మాటలు, నిడివితో పనిలేదు. 'హార్ట్ వార్మింగ్ ఎలిమెంట్'తో మౌనంగానే వైరల్ అవుతాయి. ఈ వీడియో అలాంటి కోవకు చెందింది. ఆరుబయట మంచంపై కూర్చొని ఆడుకుంటున్న ఓ పాప దగ్గరికి ఆవు వచ్చి 'ఎలా ఉన్నావు పాపా?' అన్నట్లుగా



ఎక్స్‌ప్రెషన్ ఇచ్చింది. పాప ఆవు ముఖాన్ని చేతుల్లోకి తీసుకొని నిమురుతూ 'నేను బాగానే ఉన్నాను. నీ సంగతి ఏమిటి?' అన్నట్లుగా నవ్వుతుంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అయిన ఈ వీడియో లక్షలాది వ్యూస్‌తో దూసుకుపోతోంది.

హెల్త్

నేడు వరల్డ్ క్యాన్సర్ డే



జీన్ సైలెన్సింగ్ ఎడిటింగ్!

మనం ఏదైనా రాస్తుంటాం. లేదా సినిమా కోసం రీల్స్ తీస్తుంటాం. తీరా రాశాక లేదా తీశాక అది అంత సరిగా లేదని లేదా కోరుకున్నట్లుగా రాలేదనీ లేదా తీసిన సమాచారం అవసరం లేదనిపిస్తుంది. అప్పుడు మనం చేసే పని 'ఎడిటింగ్'! అలాగే... మన ప్రతి ఒక్కరి జీవితంలో... మన అవయవ నిర్మాణం, వికాసం, ఆరోగ్యచరిత్ర... వీటన్నింటికీ మూలం ఈ రాత లేదా రీల్స్ రూపంతో పోలిక గల జన్యువులు. ఎక్కడైనా పదాలు తప్పుగా వస్తే వాటిని సవరించినట్లుగా, సినిమాలో రీల్స్ తప్పుగా వస్తే వాటిని సరి చేసినట్టుగానే... ఈ జన్యుపొరబాట్లనూ సరి చేసే ప్రక్రియే 'జీన్ ఎడిటింగ్'. అత్యంత సంక్లిష్టమైన ఈ ప్రక్రియలతో జన్యులోపాలతో వచ్చే క్యాన్సర్లనూ లేదా జబ్బులను పూర్తిగా నయం చేయవచ్చు. ఫిబ్రవరి 4న 'ప్రపంచ క్యాన్సర్ డే' సందర్భంగా ఈ అత్యంత కొత్త చికిత్స విధానాల్ని తెలుసుకునే ప్రయత్నమే ఈ కథనం.



మన దేహం మొత్తం కణాలతో నిర్మితమై ఉంటుంది. కణం మధ్యలోని న్యూక్లియస్‌లో క్రోమోజోములుంటాయి. ఈ క్రోమోజోములన్నీ డీఎన్ఏ, ఆర్ఎన్ఏలతో కలగలసిన జన్యువులతో నిర్మితమై ఉంటాయి. మన దేహం తాలూకు అన్ని జీవక్రియలూ వాటి మీదే ఆధారపడి నడుస్తుంటాయి. అంటే జీవకణంలో జరిగే మొత్తం ప్రాసెసింగ్‌కు ఈ ఆర్ఎన్ఏలు దోహదపడుతుంటాయి. అవి చేసే పనులను బట్టి ఎమ్ ఆర్ఎన్ఏ, ఆర్ ఆర్ఎన్ఏ, టీ ఆర్ఎన్ఏ అనే రకాలతో ప్రోటీన్‌ల రూపకల్పనకు సహాయపడుతుంటాయి. ఈ ఆర్ఎన్ఏ, డీఎన్ఏల ప్రాసెసింగ్ ప్రక్రియల్లో తేడాలు జరిగినప్పుడు అవి వ్యాధుల రూపంలో... ప్రధానంగా క్యాన్సర్లుగా బయటపడతాయి.

జన్యులోపాలతో వ్యాధులు ఎలాగంటే...

కొన్ని మన జన్యువుల మూలస్థానాల్లో పొరబాటు జరిగినప్పుడు... అది ఓ జబ్బు రూపంలో అందునా క్యాన్సర్‌ల రూపంలో ఎలా బయటపడతాయో చూద్దాం. ఉదాహరణకు బీసీఆర్ ఏబీఎల్ అనే జన్యువులో లోపం వల్ల... టైరోసిన్ కైనేజ్ అనే ఓ ఎంజైము నిరంతరాయంగా ఉత్పత్తి అవుతూ ఉంటుంది. అది అత్యధికంగా తెల్లరక్త కణాలను ఉత్పత్తి చేయమంటూ దేహానికి ఆదేశాలు అందజేస్తుంది. దాంతో ఓ తెల్లరక్తకణం జీవితకాలం పూర్తి కాకుండానే అనేక తెల్లరక్తకణాలు పుట్టుకొస్తుంటాయి. పాలు విరిగినప్పుడు పనికిరాని విధంగానే... రక్తంలో లోపభూయిష్టమైన తెల్లరక్తకణాలు గుంపులు గుంపులుగా గుమిగూడిపోయి, పూర్తిస్థాయి మెచ్యూరిటీ రాకుండానే నశించిపోయి రక్తం విరిగినట్లుగా కనిపిస్తుంటుంది. ఇలా జరగడం వల్ల అది 'క్రానిక్ మైలాయిడ్ లుకేమియా' అనే బ్లడ్ క్యాన్సర్‌కు దారితీస్తుంది. ఇదొక ఉదాహరణ మాత్రమే. ఇలా ఒక జన్యువు చెడిపోవడం వల్ల / లోపం కలగడం వల్ల వచ్చే క్యాన్సర్లు చాలా రకాలే ఉంటాయి.

కొత్త చికిత్స ప్రక్రియలేమిటి... అవి ఎలా పనిచేస్తాయంటే...

జన్యువులు, జెనెటిక్ కోడ్స్‌లో వచ్చే మ్యూటేషన్లు, వాటి కారణంగా ఉత్పన్నమయ్యే లోపాల కారణంగా వచ్చే వ్యాధులకు చికిత్స అందించడానికి పరిశోధకులు సరికొత్త విధానాలను కనుగొంటున్నారు. వాటిల్లో జీన్ ఎడిటింగ్‌లూ, జీన్ సైలెన్సింగ్‌లన్నవి ఇటీవలే కనుగొన్న విధానాలు.

అదెలాగంటే...

ఇంతకుముందు మనం చెప్పుకున్నట్లుగా కణంలోని జీవక్రియల్లో రకరకాల ఆర్ఎన్ఏలు... (తాము ఏ రకానికి చెందినవన్న దాన్ని బట్టి)... జన్యు సమాచారాన్ని అందజేయడం, నిక్షిప్తపరచడం వంటి పనులు చేస్తాయి. ఇవన్నీ ఎమైనో యాసిడ్‌లూ, ప్రోటీన్‌లు ఏర్పడటం ద్వారా జరుగుతుంటాయి. ఇలా ప్రోటీన్‌లు రూపొందే సమయంలో కొన్ని అదనంగా (ఎక్స్‌ట్రా) ఏర్పడవచ్చు. మరికొన్ని ఏర్పడాల్సిన విధంగా ఏర్పడకుండా మిస్ (మిస్సింగ్) కావచ్చు. లేదా ఇంకొన్ని తప్పుడు సీక్వెన్స్‌లో ఏర్పడవచ్చు. వీటిల్లో ఏది జరిగినా.... అది వ్యాధిగా వ్యక్తమవుతుంది.

చక్కదిద్దడానికి పరిశోధకులు చేస్తున్నదేమంటే...

ఇలా జన్యువుల్లోని లోపాల వల్ల వచ్చే క్యాన్సర్లను చక్కదిద్దడానికి పరిశోధకులు కొన్ని ఎడిటింగ్ ప్రక్రియలను అనుసరిస్తున్నారు. ఇందులో భాగంగా వారు మొత్తం ఆర్ఎన్ఏ కాకుండా... తమకు కావాల్సిన మేరకు చిన్న చిన్న ఆర్ఎన్ఏ లేదా డీఎన్ఏ స్ట్రాండ్స్ రూపొందిస్తారు. ఇలా రూపొందించిన స్ట్రాండ్స్‌ను 'యాంటీ సెన్స్ ఆలిగోన్యూక్లియోటైడ్స్' (ఏఎస్ఓ)లని అంటారు.

కణంలోని జన్యుసమాచారాన్ని అందించడం, ఉపయోగించడం వంటి కార్యకలాపాలు జరిగే సమయంలో.. బహిర్గతం కావాల్సిన ప్రోటీన్ భాగాలు బయటకు రాకపోయినా, లోపలే ఉండాల్సినవి బయటకు వచ్చినా లేదా ఆర్ఎన్ఏ రూపంలో తేడాలు వచ్చినా అది క్యాన్సర్‌గా బయటపడుతుందని ఇప్పటికే తెలుసుకున్నాం కదా.

ఇప్పుడు పరిశోధకులు రూపొందించిన ఈ 'యాంటీ సెన్స్ ఆలిగోన్యూక్లియోటైడ్స్' లేదా సంక్షిప్తంగా ఏఎస్ఓలనేవి చిన్న చిన్న స్ట్రాండ్స్‌గా ఏర్పడి... ప్రధానంగా ఈ కింద పేర్కొన్న పద్ధతుల్లో వాటిని చక్కదిద్దుతాయి. అదెలాగంటే...

1. ఆర్ఎన్ఏలో లోపభూయిష్టమైన ప్రాంతం ఉంటే...

ఈ చిన్న స్ట్రాండ్స్ అక్కడికి వెళ్లి లోపభూయిష్టమైన / ప్రమాదకరమైన దాన్ని తొలగించడం లేదా పూర్తిగా కత్తిరించి మాయం చేయడం చేస్తాయి. (ఇది ఒకరకంగా ఎడిటింగ్ లాంటి ప్రక్రియ).

2. ఈ ఏఎస్ఓలు...

ఆర్ఎన్ఏ లోని లోపభూయిష్టమైన ప్రాంతాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం ద్వారా జన్యులోపాలను చక్కదిద్దుతాయి. ఇక్కడ ఏఎస్ఓలు రెండు రకాలుగా పని చేస్తాయి. మొదటిది లోపభూయిష్టం కావడం వల్ల అవాంఛితమైన జన్యుపదార్థాలను అసలు పుట్టకుండా చేయడం లేదా ఆలస్యం చేయడం.



డాక్టర్ సురేశ్ ఏవీఎస్
సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్

3. మరో ఇతర ఆరోగ్యకరమైన జన్యువులోంచి...

తనకు కావాల్సిన విధమైన కార్యకలాపాలు నిర్వహించే ఆరోగ్యకరమైన జన్యువునే ఉద్భవింపజేసి, దాన్ని ఇక్కడ వాడుకునేలా చేస్తాయి ఈ ఏఎస్ఓలు.

ఇలా చేయడం ద్వారా స్పైనల్ మస్క్యులార్ ఎట్రోఫీ అనే వెన్నుకు సంబంధించిన కండరాల వ్యాధి, ఫ్రంటో టెంపోరల్ డిమెన్షియా అనే మతిమరపు వ్యాధులకు పరిశోధకులు ఇప్పటికే సమర్థమైన చికిత్సా విధానాలను, పూర్తిస్థాయి పరిష్కారాలను కనుగొన్నారు.

'యాంటీ సెన్స్ ఆలిగోన్యూక్లియోటైడ్స్'లను రూపొందింది ప్రకృతి నేర్పిన పాఠాల నుంచే...

ప్రకృతి చాలా అద్భుతమైనదీ, సంక్లిష్టమైనది. మన దేహంలోని ఒక కణంలో పది పక్కన పదమూడు సున్నాలు పెట్టినన్ని జన్యువులు ఉంటాయి. అంతేకాదు... రోజుకు మన దేహంలో పది పక్కన పన్నెండు సున్నాలు పెట్టినన్ని కొత్త కణాలు పుడుతూ ఉంటాయి. ఇన్నిన్ని కణాల్లో ఇంతగా విభజన జరిగే సమయంలో ఎక్కడో ఒకచోట ఎంతో కొంత పొరబాటు జరగకమానదు. వీటిని సరి చేయడం కోసమే మన దేహంలో 'మిస్ మ్యాచ్ రిపేర్ జీన్ మెకానిజమ్' అనే ప్రక్రియ ద్వారా పొరబాట్లను చక్కదిద్దడం జరుగుతుంది. ఏఎస్ఓ జీన్ మాడిఫికేషన్‌లూ, ఎడిటింగ్‌లూ, సైలెన్సింగ్‌లను జీన్ మాడిఫికేషన్ ప్రక్రియ ద్వారా ప్రకృతి నేర్పిన పాఠాల నుంచే నేర్చుకున్న పరిశోధకులు... ఇప్పుడు వీటినే లోకకళ్యాణం కోసం ఉపయోగిస్తూ కొత్త చికిత్స ప్రక్రియలను కనుగొంటున్నారు.

చివరగా... ఇప్పుడు ఇదే ప్రక్రియనూ, ఇవే సిద్ధాంతాలను ఉపయోగించి... కొన్ని జన్యువులను ఎడిటింగ్ చేయడం ద్వారా, అవ్యక్తంగా ఉండాల్సిన మరికొన్ని జన్యువులు వ్యక్తమవుతున్నప్పుడు వాటిని నిశ్శబ్దపరచడం (సైలెన్సింగ్) ద్వారా సీఎమ్ఎల్ మొదలుకొని చాలా రకాల క్యాన్సర్లకు చికిత్సలను కనుగొని పూర్తిగా నయం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే ప్రస్తుతానికి కేవలం ఒకే జన్యువు లోపం వల్ల ఒకే వ్యాధి వచ్చే కేసుల్లోనే ఈ తరహా చికిత్స పనిచేస్తుందంటూ పరిశోధకులు దీని పరిమితులనూ చెబుతున్నారు. ఈ తరహా చికిత్సతో చాలా క్యాన్సర్లు పూర్తిగా నయమయ్యే అవకాశం ఉండటం మనకు దగ్గర్లో కనిపిస్తున్న ఓ ఆశారేఖ.

క్యాన్సర్ చికిత్స కోసం మరికొన్ని కొత్త పద్ధతులు

జీన్ సైలెన్సింగ్, జీన్ ఎడిటింగ్ అన్నవి ప్రయోగాత్మకంగా విజయవంతమైన చికిత్స ప్రక్రియలు. ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావాల్సి ఉంది. కానీ ఇప్పటికే కొన్ని దేశాలలో కొంతవరకు అందుబాటులోకి వచ్చిన మరికొన్ని ఆధునిక, ఆసక్తికరమైన చికిత్స, నిర్ధారణ ప్రక్రియల గురించి తెలుసుకుందాం.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో

ఇప్పుడంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్రెండ్ నడుస్తోంది. క్యాన్సర్ చికిత్సలోనూ పరిశోధకులు కృత్రిమ మేధ సహాయం తీసుకుంటున్నారు. క్యాన్సర్ సెల్ కూడా ఒక కణమే కాబట్టి దాని జన్యుపటలాలను మనిషి ఒక్కడే అర్థం చేసుకోవాలంటే చాలా టైమూ, శ్రమ వృథా అయ్యే అవకాశముంది కాబట్టి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 'ఏఐ' సహాయంతో క్యాన్సర్ జీనోమ్ స్ట్రక్చర్‌ను విశ్లేషిస్తున్నారు. ఆ విశ్లేషణల ఆధారంగా క్యాన్సర్ కణాన్ని ఎలా తుదముట్టించవచ్చో తెలుసుకుని, ఆ మేరకు కొత్త చికిత్సలను రూపొందిస్తున్నారు.

ఎలక్ట్రానిక్ నోస్ (ఈ-నోస్)తో క్యాన్సర్ వాసన పసిగట్టే ప్రయత్నం

క్యాన్సర్ వ్యాధి కణం చాలా చాలా చిన్నగా ఉంటుంది. దాని సైజుకు దాదాపు నాలుగు వందల రెట్లు పెరిగాకే... ఆ కణజాలాన్ని కనుగొనడం సాధ్యమవుతుంది. కానీ అప్పటికే ఆలస్యం కావడంతో క్యాన్సర్‌ను ఎదుర్కోవడం కష్టమవుతుంది. అయితే ఒక చిన్న మూత్రపరీక్షతో చాలా చాలా తొలిదశలోనే క్యాన్సర్‌ను కనుగొనే సాంకేతికతను అభివృద్ధి చేశారు ఇజ్రాయెల్‌లోని బీర్షెబాలో ఉన్న 'బెన్-గురియన్ యూనివర్సిటీ ఆఫ్ నెగావ్' కు చెందిన పరిశోధకులు. ఒక ఎలక్ట్రానిక్ ముక్కును వీరు రూపొందించారు. రొమ్ము క్యాన్సర్ ఉన్న మహిళల్లో వాళ్ల మూత్రపు వాసన ద్వారా ఈ ఎలక్ట్రానిక్ ముక్కు క్యాన్సర్‌ను పసిగడుతుంది. దీన్ని 'ఈ-నోస్' అని పిలుస్తున్నారు. మరికొద్ది రోజుల్లోనే మామోగ్రఫీ లాంటి అడ్వాన్స్‌డ్ పరీక్షలతో కాకుండా... చాలా చవగ్గా రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష చేయించుకునే అవకాశం రాబోతోంది.

టీఆర్‌కే ఫ్యూజన్ ప్రొటీన్

క్యాన్సర్ కణం తాలూకు జన్యుపటలం ఆరోగ్యకరమైన కణంలా కాకుండా విభిన్నంగా ఉండటమే కాదు... విపరీతంగా కూడా ప్రవర్తిస్తుంటుంది. టీఆర్‌కే ఫ్యూజన్ ప్రొటీన్ అనే ప్రక్రియ ద్వారా క్యాన్సర్ కణ జన్యుపటలంలోని ప్రొటీన్ల చైన్‌లలో మార్పులేవైనా చేయడం ద్వారా అది తనంతట తాను నశించిపోయే అవకాశాల్ని పరిశీలిస్తున్నారు. ఇది జరిగితే క్యాన్సర్ చికిత్సలో అది ఓ విప్లవాత్మకమైన మార్పు అవుతుంది.

హైపర్‌థెర్మిక్ ఇంట్రా పెరిటోనియల్ కీమోథెరపీ ప్రయోగం మరింత విస్తృతంగా

కీమోథెరపీ ఇచ్చినప్పుడు అది దేహంలోని ఒక భాగంలో ఉన్న క్యాన్సర్ పైనే కాకుండా దేహంలోని మొత్తం కణాలపైనా పనిచేస్తుంటుంది. దీనికి భిన్నంగా ప్రయోగించేదే హైపర్ థెర్మిక్ ఇంట్రా పెరిటోనియల్ కీమోథెరపీ. ఇందులో పొట్ట తెరిచి కడుపు కుహరంలో మందును ఉంచుతారు. అక్కడది విపరీతమైన వేడిపుట్టిస్తూ, క్యాన్సర్ కణాలను మాడ్చేస్తుంది. ఆరోగ్యకరమైన కొన్ని కణాలూ భస్మమైనప్పటికీ అవి మళ్లీ పుడతాయి. కానీ క్యాన్సర్ కణాలు పూర్తిగా మటుమాయమైపోతాయిగానీ మళ్లీ పుట్టవు. ఈ థెరపీని కొన్ని కడుపు క్యాన్సర్లలో వాడుతున్నారు.



రష్మిక సంచలనం

ముంబై ఓపెన్ డబ్ల్యూటీఏ-125 టెన్నిస్ టోర్నీలో హైదరాబాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక సంచలనం సృష్టించింది. ముంబైలో శనివారం జరిగిన మహిళల సింగిల్స్ క్వాలిఫయింగ్ తొలి రౌండ్‌లో ప్రపంచ 374వ ర్యాంకర్ రష్మిక 6-3, 6-2తో ప్రపంచ 117వ ర్యాంకర్ వాలెంటిని గ్రామటికోపులు (గ్రీస్)ను బోల్తా కొట్టించింది. మొర్యాయోవా (స్లొవేకియా)తో నేడు జరిగే క్వాలిఫయింగ్ రెండో మ్యాచ్‌లో రష్మిక గెలిస్తే మెయిన్ 'డ్రా'కు అర్హత సాధిస్తుంది.

సెమీస్‌లో ఓడిన అష్మిత

థాయ్‌లాండ్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ బరిలో మిగిలిన భారత క్రీడాకారిణి అష్మిత చాలిహ సెమీఫైనల్లో వెనుదిరిగింది. బ్యాంకాక్‌లో శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో ప్రపంచ 61వ ర్యాంకర్ అష్మిత 13-21, 12-21తో ప్రపంచ 17వ ర్యాంకర్ సుపనిద (థాయ్‌లాండ్) చేతిలో ఓడిపోయింది. అష్మితకు 3,045 డాలర్ల (రూ. 2 లక్షల 52 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 4,900 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.



బుమ్రా కూల్చేశాడు


బుమ్రా 6/45


బుమ్రా యార్కర్‌కు ఓలీ పోప్ క్లీన్‌బౌల్డ్

- ఇంగ్లండ్ 253 ఆలౌట్
- యశస్వి డబుల్ సెంచరీ
- రెండో టెస్టుపై పట్టుబిగించిన భారత్
- మొత్తం 171 పరుగుల ఆధిక్యం

విశాఖ స్పోర్ట్స్: హైదరాబాద్‌లో మన స్పిన్ కుదర్లేదు. మ్యాచ్ చేతికందలేదు. కానీ వైజాగ్‌లో మాత్రం ఆల్‌రౌండ్ ప్రదర్శన ఆతిథ్య జట్టుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని కట్టబెట్టింది. మ్యాచ్‌లో పట్టు సాధించేందుకు ఉపయోగపడుతోంది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (290 బంతుల్లో 209; 19 ఫోర్లు, 7 సిక్సర్లు) కెరీర్‌లో తొలి ద్విశతకం సాధించడంతో... ఓవర్‌నైట్ స్కోరు 336/6తో రెండో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ 112 ఓవర్లలో 396 పరుగుల వద్ద ఆలౌటైంది. అశ్విన్ (20; 4 ఫోర్లు) ఏడో వికెట్‌గా పెవిలియన్ చేరగా, డబుల్ సెంచరీ పూర్తయ్యాక జైస్వాల్ నిష్క్రమించాడు. కాసేపటికే బుమ్రా (6), ముకేశ్ (0)లు నిష్క్రమించడంతో భారత్ ఇన్నింగ్స్‌కు తెరపడింది. అనంతరం ఇంగ్లండ్‌ను బుమ్రా పేస్ (15.5-5-45-6) రెండు సెషన్లలో కూల్చేసింది. దీంతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 55.5 ఓవర్లలో 253 పరుగుల వద్ద ఆలౌటైంది. జాక్ క్రాలీ (76; 11 ఫోర్లు, 2 సిక్స్‌లు), కెప్టెన్ స్టోక్స్ (47; 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌కు 143 పరుగుల ఆధిక్యం లభించింది. ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేయడంతో టీమిండియా ఓవరాల్ ఆధిక్యం 171కి చేరింది.

బ్యాట్ వదిలేసి... చేతులెత్తేశాడు!

తొలి సెషన్‌లో ఇంగ్లండ్ కేవలం 6 ఓవర్లే ఆడింది. కానీ ఓపెనర్లు క్రాలీ, డకెట్ ఎదురుదాడికి దిగడంతో చకచకా 32/0 స్కోరు చేసింది. రెండో సెషన్ మొదలైన కాసేపటికి డకెట్ (21)ను కుల్దీప్ అవుట్ చేయడంతో 59 పరుగుల తొలివికెట్ భాగస్వామ్యం ముగిసింది. జట్టు స్కోరు వంద దాటేవరకు క్రాలీ, ఓలీ పోప్ (23; 2 ఫోర్లు) చక్కగా బ్యాటింగ్ చేశారు. బుమ్రా పేస్‌కు ఎదురునిలిచి వన్డేను తలపించే ఇన్నింగ్స్ ఆడిన క్రాలీని అక్షర్ బోల్తా కొట్టించాడు. అక్కడి నుంచి బుమ్రా పేస్ ఆటను మలుపు తిప్పింది. రివర్స్‌స్వింగ్‌తో రూట్ (5), బుల్లెట్‌లా దూసుకెళ్లిన యార్కర్‌తో ఓలీ పోప్‌లను బుమ్రా అవుట్ చేయడంతో ఒకదశలో 114/1తో పటిష్టంగా ఉన్న ఇంగ్లండ్ టీ బ్రేక్‌కు 155/4తో ఆత్మరక్షణలో పడింది. ఆఖరి సెషన్‌లో కుల్దీప్ స్పిన్ జత కలవడంతో ఇంగ్లండ్ కుదేలైంది. బుమ్రా ఇన్‌స్వింగర్‌కు బెయిర్‌స్టో (25; 4 ఫోర్లు) వికెట్ సమర్పించుకోగా... ఫోక్స్ (6), రేహన్ (6) కుల్దీప్ ఉచ్చులో పడ్డారు. చివరి సెషన్‌లో కెప్టెన్ స్టోక్స్ వికెట్ హైలైట్‌గా నిలిచింది. బుమ్రా ఆఫ్‌స్టంప్ దిశగా వేసిన కట్టర్‌ను స్టోక్స్ డిఫెన్స్ ఆడలేక క్లీన్‌బౌల్డయ్యాడు. ఆ క్షణంలో బ్యాట్ వదిలేసి చేతులెత్తేయడం చూస్తే ఆ బంతినెదుర్కోవడం స్టోక్స్ వల్ల కాలేదని స్పష్టమవుతుంది. ఈ వికెట్ల పరంపరలో బుమ్రా... హార్ట్లీ (21), అండర్సన్ (6)లను పడేశాడు.

యశస్వి గ్రే 'టెస్ట్' ఇన్నింగ్స్....

తొలిరోజు కెప్టెన్ రోహిత్‌తో భారత ఇన్నింగ్స్‌ను ఓపెన్ చేసిన 22 ఏళ్ల యశస్వి రెండో రోజు డబుల్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. భారత్ చేసిన స్కోరు 396 అయితే... అతనిదొక్కడిదే 209! అంటే సగానికిపైగా పరుగులు జైస్వాలే చేశాడు. ఇంకా చెప్పాలంటే మిగతా పది మందిలో ఏ ఒక్కరు కనీసం అర్ధసెంచరీ అయినా చేయలేదు. అయినాసరే తనతో జోడీకట్టిన బ్యాటర్‌తో తన డబుల్ సెంచరీని సాకారం చేసుకున్నాడు. టెస్టు క్రికెట్‌లోకి వచ్చిన ఏడు నెలల్లోనే ద్విశతకాన్ని ఓ పటిష్టమైన ప్రత్యర్థిపై సాధించడం విశేషం. వినోద్ కాంబ్లి (21 ఏళ్లు), సునీల్ గావస్కర్ (21 ఏళ్లు) తర్వాత పిన్న వయసులోనే ద్విశతకం చేసిన మూడో భారత బ్యాటర్ జైస్వాల్. తక్కువ ఇన్నింగ్స్ (10వ)ల్లో డబుల్ సెంచరీ బాదిన ఆరో భారత ఆటగాడిగా నిలిచాడు. ఈ జాబితాలో కరుణ్ నాయర్ (3), కాంబ్లి (4), మయాంక్ (8), పుజారా (9) ముందున్నారు.


యశస్వి డబుల్ సెంచరీ సంబరం

స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్: 396; **ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్:** జాక్ క్రాలీ (సి) అయ్యర్ (బి) అక్షర్ 76; డకెట్ (సి) రజత్ (బి) కుల్దీప్ 21; పోప్ (బి) బుమ్రా 23; రూట్ (సి) గిల్ (బి) బుమ్రా 5; బెయిర్‌స్టో (సి) గిల్ (బి) బుమ్రా 25; స్టోక్స్ (బి) బుమ్రా 47; ఫోక్స్ (బి) కుల్దీప్ 6; రేహన్ (సి) గిల్ (బి) కుల్దీప్ 6; హార్ట్లీ (సి) గిల్ (బి) బుమ్రా 21; అండర్సన్ (ఎల్బీడబ్ల్యూ) (బి) బుమ్రా 6; బషీర్ (నాటౌట్) 8; ఎక్స్‌ట్రాలు 9; మొత్తం (55.5 ఓవర్లలో ఆలౌట్) 253. వికెట్ల పతనం: 1-59, 2-114, 3-123, 4-136, 5-159, 6-172, 7-182, 8-229, 9-234, 10-253. **బౌలింగ్:** బుమ్రా 15.5-5-45-6, ముకేశ్ కుమార్ 7-1-44-0, కుల్దీప్ 17-1-71-3, అశ్విన్ 12-0-61-0, అక్షర్ పటేల్ 4-0-24-1. **భారత్ రెండో ఇన్నింగ్స్:** యశస్వి (బ్యాటింగ్) 15; రోహిత్ శర్మ (బ్యాటింగ్) 13; **మొత్తం (5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా) 28.** **బౌలింగ్:** అండర్సన్ 2-0-6-0, బషీర్ 2-0-17-0, రేహన్ 1-0-5-0.


రామ్‌కుమార్


శ్రీరామ్ బాలాజీ

భారత్ 2 పాక్ 0

సింగిల్స్‌లో రామ్‌కుమార్, శ్రీరామ్ బాలాజీ విజయం

ఇస్లామాబాద్: డేవిస్‌కప్ వరల్డ్ గ్రూప్-1 ప్లే ఆఫ్ పోటీలో భారత టెన్నిస్ జట్టు తమ ఆధిపత్యాన్ని చాటుకుంది. పాకిస్తాన్‌తో జరుగుతున్న ఈ పోటీలో తొలిరోజు శనివారం జరిగిన రెండు సింగిల్స్ మ్యాచ్‌ల్లోనూ భారత క్రీడాకారులు రామ్‌కుమార్ రామనాథన్, శ్రీరామ్ బాలాజీ విజయం సాధించారు. ఫలితంగా ఐదు మ్యాచ్‌ల ఈ పోటీలో ప్రస్తుతం భారత్ 2-0తో ఆధిక్యం సంపాదించింది. నేడు జరిగే మిగతా మూడు మ్యాచ్‌ల్లో (డబుల్స్, రెండు రివర్స్ సింగిల్స్) ఒకదాంట్లో గెలిచినా భారత జట్టు విజయం ఖరారవుతుంది. 1964 తర్వాత పాకిస్తాన్‌లో పర్యటిస్తున్న భారత జట్టుకు ఈసారీ ఎలాంటి పోటీ ఎదురుకాలేదు. తొలి సింగిల్స్‌లో ప్రపంచ 461వ ర్యాంకర్ రామ్‌కుమార్ 6-7 (3/7), 7-6 (7/4), 6-0తో సింగిల్స్‌లో ర్యాంక్‌లేని ఐజామ్ ఉల్ హఖ్ ఖురేషీని ఓడించాడు. 2 గంటలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రామ్‌కుమార్ 20 ఏస్‌లు సంధించాడు. తన సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి ఐజామ్ సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేశాడు. రెండో సింగిల్స్‌లో శ్రీరామ్ బాలాజీ 7-5, 6-3తో అకీల్ ఖాన్‌పై గెలిచాడు. ఏటీపీ సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో వీరిద్దరికీ ర్యాంక్ లేకపోవడం గమనార్హం. 75 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో శ్రీరామ్ బాలాజీ ఎనిమిది ఏస్‌లు సంధించడంతోపాటు అకీల్ ఖాన్ సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేశాడు. నేడు జరిగే డబుల్స్ మ్యాచ్‌లో బర్కతుల్లా-ముజమ్మిల్ ముర్తజాలతో సాకేత్ మైనేని-యూకీ బాంబ్రీ తలపడతారు.

రాహుల్, నితేశ్ సెంచరీలు

సాక్షి, హైదరాబాద్: రంజీ ట్రోఫీ ప్లేట్ డివిజన్‌లో భాగంగా మిజోరం జట్టుతో జరుగుతున్న మ్యాచ్‌లో హైదరాబాద్ క్రికెట్ జట్టు 259 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. ఓవర్‌నైట్ స్కోరు 120/1తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన హైదరాబాద్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 116 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 458 పరుగులు సాధించింది. కెప్టెన్ రాహుల్ సింగ్ (108; 14 ఫోర్లు, 2 సిక్స్‌లు), నితేశ్ రెడ్డి (115; 11 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీలు సాధించారు. ప్రజ్ఞయ్ రెడ్డి (91; 10 ఫోర్లు, 1 సిక్స్) శతకం చేజార్చుకోగా... రోహిత్ రాయుడు (60; 3 ఫోర్లు, 1 సిక్స్) కూడా రాణించాడు. మిజోరం తొలి ఇన్నింగ్స్‌లో 199 పరుగులకు ఆలౌటైంది.


రాహుల్


నితేశ్

చైనా చేతిలో భారత్ ఓటమి

భువనేశ్వర్: మహిళల ప్రొ లీగ్ హాకీ టోర్నీలో భాగంగా చైనా జట్టుతో శనివారం జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు 1-2 గోల్స్ తేడాతో ఓడింది. భారత్ తరఫున వందన (15వ ని.లో) ఏకైక గోల్ చేసింది. చైనా జట్టు తరఫున వెన్ డాన్ (40వ ని.లో), బింగ్ ఫెంగ్ గు (52వ ని.లో) ఒక్కో గోల్ సాధించారు. నేడు నెదర్లాండ్స్‌తో భారత్ ఆడుతుంది.

మళ్లీ ఓడిన తెలుగు టైటాన్స్

న్యూఢిల్లీ: ప్రొ కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్ జట్టు ఖాతాలో 16వ పరాజయం చేరింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 33-44తో దబంగ్ ఢిల్లీ చేతిలో ఓడిపోయింది. మరో మ్యాచ్‌లో యూపీ యోధాస్ 39-23తో యు ముంబాపై గెలిచింది. నేడు బెంగళూరు బుల్స్‌తో యు ముంబా; గుజరాత్ జెయింట్స్‌తో తమిళ్ తలైవాస్ తలపడతాయి.

ఆంధ్రకు ఆధిక్యం

పట్నా: బిహార్ జట్టుతో జరుగుతున్న రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్ 'బి' మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు 131 పరుగుల ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆంధ్ర తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు కోల్పోయి 313 పరుగులు చేసింది. రికీ భుయ్ (58; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), షేక్ రషీద్ (76 బ్యాటింగ్; 13 ఫోర్లు) అర్ధ సెంచరీలు చేశారు.

సినిమా

మరో నెలలో ఆపరేషన్


దేశంలోని వైమానిక దళ వీరుల అలుపెరుగని పోరాటం, దేశాన్ని రక్షించడంలో వారు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో రూపొందిన చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. ఎయిర్ ఫోర్స్ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో హీరో వరుణ్ తేజ్ ఇండియన్ ఎయిర్ పైలట్‌గా, హీరోయిన్ మానుషీ చిల్లర్ రాడార్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తారు. శక్తి ప్రతాప్ సింగ్ హడా దర్శకత్వంలో సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించిన ఈ తెలుగు-హిందీ ద్విభాషా చిత్రం ఈ నెలలోనే విడుదల కావాల్సింది. అయితే మార్చి 1న రిలీజ్ చేయనున్నట్లు శనివారం యూనిట్ ప్రకటించింది. "ఈ చిత్రం టీజర్, పోస్టర్లు, రిపబ్లిక్ డేకి ముందు విడుదల చేసిన దేశభక్తి జ్వాలని రగిలించిన ఫస్ట్ సింగిల్ 'వందేమాతరం...' వంటివి సినిమాపై అంచనాలు పెంచాయి. ఆ అంచనాలు చేరుకునేలా ఈ చిత్రం ఉంటుంది" అని యూనిట్ పేర్కొంది.


● వరుణ్ తేజ్

అసాధారణమైన ప్రయాణం

మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ కెరీర్ ఆరంభమై పుష్కర కాలం అయింది. ఇన్నేళ్లల్లో మలయాళంతో పాటు తెలుగు, తమిళ, హిందీ భాషల్లో వినూత్న చిత్రాలు, పాత్రలు చేస్తూ వస్తున్నారు దుల్కర్. ఇక పన్నెండేళ్లయిన సందర్భంగా దుల్కర్ హీరోగా రూపొందుతున్న తాజా చిత్రం 'లక్కీ భాస్కర్' ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు చిత్ర నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య. వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. మీనాక్షి చౌదరి కథానాయిక. "ఈ చిత్రంలో మగధ బ్యాంక్‌లో క్యాషియర్‌గా పని చేసే దుల్కర్ లుక్‌ని విడుదల చేశాం. 1980ల నాటి బొంబాయి నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది. ఒక సాధారణ మనిషి తాలూకు అసాధారణమైన ప్రయాణమే ఈ సినిమా. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది" అని యూనిట్ పేర్కొంది. తెలుగు, మలయాళ, తమిళ, హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది.


● దుల్కర్



● మమ్ముట్టి, జీవా

నేను విన్నాను...

"నా బిడ్డకు పుట్టుకతోనే చెవుడు ఉందన్నా.. చెవుడు వల్ల మాటలు కూడా రావు. ఏదో మిషన్ పెడితే వినపడి మాటలు వస్తాయని డాక్టర్లు చెప్పినారు.. అన్నా.. మాకంత స్తోమత లేదు (ఓ పాత్రధారి). మన రాష్ట్రానికి ఉన్న బడ్జెట్‌కి ఒక మనిషి మీద నాలుగు లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం.. ఐ డోంట్ థింక్.. ఇట్స్ రైట్ సార్ (మరో పాత్రధారి).... నువ్వు చెప్పింది కరెక్టే అయ్యా.. నాకు అర్థమైంది. కానీ మనం చేయలేమనే మాట ఈ పాపకు అర్థమయ్యేలా చెప్పు (మమ్ముట్టి) అనే సీన్‌తో మొదలైంది 'యాత్ర 2' సినిమా టీజర్. 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్‌లో చోటు చేసుకున్న రాజకీయ పరిస్థితులు, పేదల కోసం వైఎస్ జగన్ చేసిన పాదయాత్ర ఆధారంగా రూపొందిన సినిమా 'యాత్ర 2'. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి పాద యాత్ర ఆధారంగా రూపొందిన 'యాత్ర'కు సీక్వెల్‌గా 'యాత్ర 2' వస్తోంది. ఈ చిత్రంలో వైఎస్ రాజశేఖర రెడ్డి పాత్రలో మమ్ముట్టి, వైఎస్ జగన్ పాత్రలో జీవా నటించారు. మహి. వి. రాఘవ్ దర్శకత్వంలో త్రీ ఆటమ్ లీవ్స్, వీ సెల్యూలాయిడ్, శివ మేక నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 8న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. జగన్ రెడ్డి కడపోడు సార్.. శత్రువుపై ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాకా.. వాళ్లు నాశనమైపోతారు అని తెలిసినా.. శత్రువుకి తలవంచరు సార్ (శుభలేక సుధాకర్) ఎన్నికలైపోయాక జనాల్ని మోసం చేసి నా క్రెడిబిలిటీని పోగొట్టుకోలేనన్నా.. ఈ క్రెడిబిలిటీ లేని రోజు.. మా నాయనా లేడు.. నేనూ లేను, నేను విన్నాను... నేనున్నాను (జీవా) అనే డైలాగ్స్ ట్రైలర్‌లో ఉన్నాయి.

నాగమ్మ పోరాటం

మంచు లక్ష్మి లీడ్ రోల్‌లో నటించిన చిత్రం 'ఆదిపర్వం'. ఈ చిత్రానికి సంజీవ్ మేగోటి దర్శకుడు. రావుల వెంకటేశ్వర రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్, ఏ వన్ ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం 1974 నుంచి 1992 మధ్య జరిగే పీరియాడిక్ డ్రామాగా సాగుతుంది. ఈ చిత్రం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఘంటా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ- "దక్షిణ భారతదేశంలోని అన్ని భాషలతో పాటు హిందీలోనూ ఈ సినిమాను విడుదల చేస్తాం" అన్నారు. "నాగలాపురం నాగమ్మగా మంచు లక్ష్మి నట విశ్వరూపం చూపించే సినిమా ఇది. ఈ చిత్రంలో భారీ గ్రాఫిక్స్ ఉంటాయి" అన్నారు సంజీవ్ మేగోటి. 'గ్రాఫిక్స్, మంచు లక్ష్మి ఈ చిత్రానికి పెద్ద ఎస్సెట్' అన్నారు చిత్ర సమర్పకులు రావుల వేంకటేశ్వర రావు. "పోస్ట్ ప్రొడక్షన్ దశలోనే ఈ సినిమాని చూసి హ్యాపీ ఫీల్ అయ్యాం" అన్నారు సహనిర్మాతల్లో ఒకరైన గోరెంట శ్రావణి.


● మంచు లక్ష్మి

ఆ రెంటినీ నమ్ముకున్నవారు ఫెయిల్ కాలేదు

- నిర్మాత బన్నీ వాసు


● విరాన్, బన్నీ వాసు, లావణ్య

హీరో అల్లు అర్జున్ కజిన్ విరాన్ ముత్తంశెట్టి హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'ముఖ్య గమనిక'. ఇందులో లావణ్య హీరోయిన్. సినిమాటోగ్రాఫర్ వేణు మురళీధర్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తూ రాజశేఖర్, సాయికృష్ణ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 23న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ- "ఏ పరిశ్రమలోనైనా ఓర్పు, కష్టం.. ఈ రెండింటినీ నమ్ముకున్న వారు ఫెయిల్ కాలేదు. హీరో కావాలన్న విరాన్ కల ఈ సినిమాతో నిజం అవుతోంది. అల్లు అర్జున్‌గారితో పాటుగా కథలు వినేవాడు విరాన్. ఈ సినిమా పెద్ద సక్సెస్ అయ్యాక, సక్సెస్ మీట్‌కు తాను వస్తానన్నట్లుగా అల్లు అర్జున్ నాకు చెప్పారు. 'ముఖ్య గమనిక' సినిమా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను" అన్నారు. "ఓర్పుగా ఉంటే ఏదో రోజు సక్సెస్ అవుతాం అనడానికి బన్నీ వాసు అన్న ఓ ఉదాహరణ. హీరోగా నాకు చాన్స్ ఇచ్చిన దర్శక-నిర్మాతలకు థ్యాంక్స్" అన్నారు విరాన్. "ఈ కథ అనుకున్నప్పుడే హీరోగా విరాన్‌ను అనుకున్నాను" అన్నారు వేణు మురళీధర్. "మా సినిమాకు అందరూ సపోర్ట్ చేయాలి" అన్నారు రాజశేఖర్, సాయికృష్ణ.

నేను జీవించే ఉన్నాను!

- పూనమ్ పాండే



"సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్) కారణంగా నేను చనిపోలేదు... బతికే ఉన్నాను. దురదృష్టం ఏంటంటే.. అనేక మంది మహిళలకు ఈ వ్యాధిపై అవగాహన లేకపోవడం వల్ల వారు వారి జీవితాలను కోల్పోతున్నారు. సర్వైకల్ క్యాన్సర్ మిగతా క్యాన్సర్ల మాదిరి కాదు. ఇందుకు మెరుగైన చికిత్స ఉంది. హెచ్‌పీవీ వ్యాక్సిన్, వైద్య పరీక్షలతో వెంటనే ఈ క్యాన్సర్‌ను గుర్తించి, చికిత్స తీసుకోవడం వంటి చర్యలతో ఈ వ్యాధిని నివారించవచ్చు. ఈ వ్యాధితో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు మార్గాలు ఉన్నాయి. వాటిపై అవగాహన కల్పిద్దాం" అని పేర్కొన్నారు నటి, మోడల్ పూనమ్ పాండే. ఫిబ్రవరి 2న సర్వైకల్ క్యాన్సర్ కారణంగా ఆమె మరణించినట్లు ఆమె సోషల్ మీడియా అకౌంట్ నుంచి ఓ పోస్ట్ షేర్ అయింది. కానీ ఆమె కుటుంబ సభ్యులు మరణ విషయాన్ని ధృవీకరించలేదు. అలాగే కాన్పూర్ పోలీసులకు, అక్కడి మీడియాకు పూనమ్ పాండే మరణంపై సరైన స్పష్టత లేదు. దీంతో పూనమ్ జీవించే ఉన్నారని, పబ్లిసిటీ స్టంట్ కోసమే ఇలా తాను మృతి చెందినట్లు ఫేక్ చేశారనే వార్తలు కూడా వినిపించాయి. ఫైనల్‌గా ఇదే నిజమైంది. సర్వైకల్ క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించే ప్రక్రియలో భాగంగానే తన చావును ఫేక్ చేసినట్లుగా పూనమ్ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా వీడియోలు షేర్ చేశారు. నేడు (ఫిబ్రవరి 4) వరల్డ్ క్యాన్సర్ డే. ఈ సందర్భంగానే పూనమ్ ఇలా చేశారని తెలుస్తోంది. అయితే పూనమ్ ఈ విధంగా చేయడం వివాదాస్పదంగా మారడంతో మరికొన్ని వీడియోలను కూడా ఆమె షేర్ చేశారు. "అవును.. నా చావును ఫేక్ చేశాను. కానీ సడన్‌గా అందరూ సర్వైకల్ క్యాన్సర్ గురించి చర్చించుకోవడం మొదలుపెట్టారు. సైలెంట్‌గా జీవితాలను ముగించే వ్యాధి అది. ఈ వ్యాధి గురించి అవగాహన కల్పించాల్సి ఉంది. నా చావు వార్త సర్వైకల్ క్యాన్సర్ గురించిన చర్చను పైకి తెచ్చినందుకు గర్వంగా ఫీలవుతున్నాను. ఓ సెలబ్రిటీ సర్వైకల్ క్యాన్సర్ వల్ల చనిపోయిందన్న వార్త దేశవ్యాప్తంగా ఆ క్యాన్సర్ గురించి మాట్లాడుకునేలా చేసింది. నేను చేయాలనుకున్నది ఇదే. నేను ఎవర్నైనా బాధపెట్టి ఉంటే క్షమించండి" అంటూ వీడియోలు షేర్ చేశారు పూనమ్.

షరతులు వర్తిస్తాయి మంచి చిత్రంగా నిలవాలి

- నిర్మాత 'దిల్' రాజు

చైతన్యా రావు, భూమి శెట్టి జంటగా కుమారస్వామి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డా. కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించిన ఈ చిత్రం త్వరలోనే విడుదల కానుంది. ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు వేణు ఊడుగుల, మామిడి హరికృష్ణ అతిథులుగా పాల్గొన్నారు. ఈ వేదికపై ముఖ్య అతిథి 'దిల్' రాజు మాట్లాడుతూ- "'బలగం' కంటే ఎక్కువగా తెలంగాణ నేటివిటీ ఈ సినిమాలో ఉంది. సాంగ్, టీజర్ బాగున్నాయి. ఇదొక మంచి సినిమా కావాలని కోరుకుంటున్నాను" అన్నారు. "సహజమైన కథా కథనాలతో, కొంత సినిమాటిక్ లిబర్టీని తీసుకుని ప్రేక్షకులకు నచ్చే అంశాలతో ఈ సినిమాను తీశారు" అన్నారు హరికృష్ణ. "నేను కరీంనగర్ వాసిని. పరిశ్రమలో నటుడిగా ఎదిగి మళ్లీ కరీంనగర్ వెళ్లి సినిమా షూటింగ్ చేయడం ఒక అఛీవ్‌మెంట్‌లా ఫీలవుతున్నాను" అన్నారు చైతన్య. "సినిమాలో మంచి కంటెంట్ ఉంది" అన్నారు కుమారస్వామి. "సమాజంలోని ఓ సమస్య పరిష్కారానికి హీరో ఎలా ముందుకు వచ్చాడన్నదే ఈ చిత్రకథ" అన్నారు డా. కృష్ణకాంత్ చిత్తజల్లు.


● భూమి శెట్టి, చైతన్యా రావు, 'దిల్' రాజు

ఆ మైలురాయిని చేరుకుంటాం

- టీజీ విశ్వప్రసాద్



"మా బ్యానర్‌లో వంద సినిమాలను త్వరితగతిన పూర్తి చేయాలనే మా మిషన్ ఆన్‌లోనే ఉంది. మా నిర్మాణ సంస్థ నుంచి ఈ ఏడాది కనీసం 15 సినిమాలు విడుదల కావొచ్చు. రవితేజగారి 'మిస్టర్ బచ్చన్', శర్వానంద్, శ్రీ విష్ణు సినిమాలు ఈ ఏడాదే విడుదలవుతాయి. నాలుగు సినిమాలు అమెరికాలో చేస్తున్నాం. ప్రభాస్‌గారి 'రాజా సాబ్' సినిమా రిలీజ్ గురించి త్వరలోనే చెబుతాం. అలాగే ఈ ఏడాది మా సంస్థలో 50వ చిత్రం మైలురాయిని అందుకుంటామనే నమ్మకం ఉంది" అన్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. రవితేజ హీరోగా నటించిన యాక్షన్ చిత్రం 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 9న విడుదల కానుంది. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ - "'ఈగల్'ను 2023 డిసెంబరు చివరి వారంలో విడుదల చేద్దామనే ఆలోచన చేశాం. అయితే ఆ తర్వాత ప్రభాస్ 'సలార్: సీజ్‌ఫైర్' రిలీజ్ కన్ఫార్మ్ కావడంతో 'ఈగల్'ను సంక్రాంతి సందర్భంగా జనవరి 13న విడుదల చేయాలనుకున్నాం. కానీ తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ రిక్వెస్ట్, పరిశ్రమ మేలుని దృష్టిలో పెట్టుకొని ఫిబ్రవరి 9కి వాయిదా వేశాం. ఈ టైమ్‌కి 'యాత్ర 2' కూడా వస్తోంది. కానీ ఆ సినిమా డిఫరెంట్. ఏ సినిమా రీచ్ ఆ సినిమాకు ఉంటుంది. 'ఈగల్' క్లాసిక్ అండ్ స్టయిలిష్ మాస్ ఎంటర్‌టైనర్. రవితేజగారు కొత్తగా కనిపిస్తారు. కథ, మెసేజ్, యాక్షన్, సాంగ్స్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంటాయి" అన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



2nd మ్యారేజ్/ CNB / 43Y / 5'6"/ BA / Business / 5Cr Properties/ Hyd వరుడుకు అందమైన వధువు కావలెను. Ph: 9182594903 [H-601521]

గౌడ/కట్నం ప్రసక్తి లేదు / M.Tech / C. Govt. టెక్నికల్ Asst./ఇస్రో/60,000/-PM /6'ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-14972]

బెస్త, గంగపుత్ర/BE/Govt.ఇంజినీర్/ ఎలక్ట్రికల్ Dept/1.30Lakhs.PM/5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760601 [HA-14972]

వడ్డెర/M.Tech / C.Govt. రెవెన్యూ ఆఫీసర్ / కస్టమ్స్ Dept/75000/-PM/ 5'11"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-14972]

క్రిస్టియన్ మాల/కట్నం ప్రసక్తి లేదు/ B.Tech /Govt.ఇన్స్‌పెక్టర్/కస్టమ్స్ Dept/ 80,000/-PM/ 6'ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. Ph: 8297439565 [HA-14972]

రిటైర్డ్ Govt. ఇంజినీర్ – హైదరాబాద్‌కు ఏ బాదరాబందీలేని BC, OC వధువు కావలెను. డైరెక్ట్‌గా సంప్ర : 8179713792 [H-601520]

II Match కాపు CNB/45/5'9" సెంట్రల్ Govt. Job 18L P/A సొంత ఇల్లు, పొలము బాగా స్థిరపడిన వరుడికి తగిన వధువు కావలెను. No issues 6281925716 Whatsapp. [HA-13031]

SC మాల/30/5'9"/ B.Tech MBA Govt. Job (గ్రూప్ 1 AEE) (ట్రాన్స్‌కో) SC ఆస్తి 12L P/A వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన అమ్మాయి కావలెను. Ph: 7702195227 [HA-13031]

SC మాదిగ & క్రిస్టియన్/M.Tech(IT)/C. Govt.డిప్యూటీ మేనేజర్/SBI85000/-PM/ 5'9" ఎత్తు/28 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. Ph: 9676995093, 9703978131 [HA-14975]

యాదవ / కట్నప్రసక్తి లేదు / B.Tech (Civil) / Govt.A.E.E / ఇరిగేషన్ Dept/ 14 Lakhs PA/5'9" ఎత్తు/28సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-14975]

SC మాల & క్రిస్టియన్/ M.Tech IT/ Govt. A.E.E./ట్రాన్స్‌కో/18 Lakhs. PA / 5'8" ఎత్తు/28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. Ph: 9676995093 [HA-14975]

రజక/కట్నప్రసక్తి లేదు / B.Tech/C. Govt. మెకానికల్ ఇంజినీర్ / రైల్వే / 80,000/-PM/5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7075953400 [HA-14975]

క్రిస్టియన్ మాల/కట్నప్రసక్తి లేదు / 28/ 5'9"/B.Tech / Govt.A.E.E. / ఇరిగేషన్ Dept/90,000/-PM/అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-14975]

డివోర్స్/కుల పట్టింపు లేదు/45/5'6"/ డిగ్రీ/ MNCలో Job 80,000/-PM/Own Flat/Hyd/ Settled వరుడికి తగిన వధువు కావలెను- పిల్లలు (ఒకరు) ఉన్నా ఓకే. Ph: 9550650024 [HA-14976]

కుల పట్టింపు లేదు/49yr/2వ మ్యాచ్/ ప్రైవేట్ జాబ్/మంచి జీతం కలిగిన వరునికి 40 సం॥ పైబడిన విడో & డైవర్స్ గల వధువు కావలెను. (మధ్యతరగతి వారికి ప్రాధాన్యత) డైరెక్ట్ సంప్ర : 9492373784 [H-787979]

Govt. Emp/40yrs / రెండవ వివాహము/ 3,00,000 (PM)/Doctors, Any Profesion Rents 100,000/- బాగా స్థిరపడిన అబ్బాయికి వధువు కావలెను. పిల్లలు ఉన్నా పర్వాలేదు. సంప్ర : 9381696641 [H-787979]

Reddy/Groom/ 30/5'8" / B.Tech (Civil)/ 5Cr./ Govt. A.E. Seeks Bride B.Tech/ Any Degree. Contact: Prabhakar Reddy. 9391198332 [H-601663]

Reddy/Groom/ 35 / 5'9" / MCA-LLB Advocate/ 15 Crores Property/1.5 Lak P/M. Seeks Bride . Contact: Prabhakar Reddy. 9391198332 [H-601663]

Reddy/Groom/ 32/ 5'10" / MBA / 15Cr Builder. Seeks Bride Any Degree. Contact: Prabhakar Reddy. 9391198332 [H-601663]

Reddy/Groom/ 28 / 5'10"/ MD. (General)/ 25Cr/Handsome. Seeks Bride Doctor only. Contact: Prabhakar Reddy. 9391198332 [H-601663]

Reddy/Groom/ II Marriage-33/5'9"/ B.Tech/ IIIT/ C.Govt.Officer/15Lac P/A. Seeks Bride Any Degree. Contact: Prabhakar Reddy. 9391198332 [H-601663]

★★

ఆర్యవైశ్య, 53 yrs ఫెయిర్, 5'6", డైవర్సీ (ఒక పాప మ్యారేజ్డ్) బిజినెస్ వరునకు ఆర్యవైశ్య విడో/డైవర్సీ పిల్లలు లేని వధువు కావలెను. VJA. 92472 88381 [B-1239168]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Business, BE, MS (USA), 34, 5' 11", Hyd, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 30, 5' 8", Sr Analyst, 30 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, 29, 5' 8", SWE, 40 L P/A, 10 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 29, 5' 11", Data Engineer, 13 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి USA Citizen, BS, 23, 5' 5", SWE, 20 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK, BE, MBA, 25, 5'6", 5 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 25, 5' 5", 25 Crores, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 27, 5' 7", Sr Associate, 30 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 32, 5' 11", SWE, 350 K, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 29, 5' 11", 22 L P/A, 100 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BS (Australia), 33, 6', Manager, 5 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, M Tech, 33, 6', 16 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBA, 26, 5' 7", Deloitte, 10 L P/A, 5 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, 26, 5' 5", 40 Crores, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA (ISB), 27, 5' 4", 28 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 6", PG Doctor, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

మాల క్రిస్టియన్స్ వయస్సు 33 సం॥లు. 5'6H, B.Tech., Govt Job రైల్వే. వరుడికి వధువు Govt ఎంప్లాయి కావలెను. ✆ 96769 82230 [R-1171300]

పట్లేలు/25yrs/ 5'5" Ft/ P.G/ జీతం 20 వేలు / మధ్య తరగతి అబ్బాయికి, చదువుకున్న వధువు కావలెను. సొంత ఇల్లు, సొంత స్థలం/ నో బ్రోకర్స్ / డైరెక్ట్ Call లేదా Whatsapp 99858 82851/ 70758 46674 [R-1184282]

డైరెక్ట్ కమ్మ 38/5'9"/ M.C.A., 85PM, బిజినెస్ చేయు వరుడికి 1st, 2nd, విడో, డైవోర్స్ వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు. పిల్లలు ఉన్నా ok. ఫోన్ : 93920 51565 [V-786751]

వరుడు కావలెను



యాదవ/ఏకైక కుమార్తె/B.Tech/C. Govt. బ్యాంక్ P.O/ SBI బ్యాంక్ / 50,000/-PM /5'5"ఎత్తు/25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14972]

ముదిరాజ్/B.Tech/Govt.Asst.ఇంజినీర్/ R&B Dept/ 50,000/-PM / 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-14972]

వాల్మీకి బోయ/B.Tech/Govt.సబ్ ఇంజినీర్/ఎలక్ట్రికల్ Dept/70,000/-PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-14972]

SC మాదిగ హిందూ/B.Tech/ Govt. Asst.ఇంజినీర్ / జెన్‌కో /60,000/-PM/ 5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-14972]

రజక/B.Tech/Govt. గ్రూప్-II ఆఫీసర్ /ఎక్సైజ్ Dept / 50,000/-PM /5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6305007091 [HA-14972]

SC హిందూ మాల/ఏకైక కుమార్తె/ B.Tech / C.Govt. Jr. ఇంజినీర్ / రైల్వే / 8 Lakhs. P.A / 5'5"ఎత్తు /25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8297439565 [HA-14972]

FC/విడో/58y/5'4"Fair / ప్రభుత్వ పెన్షనర్/ సొంత ఇల్లు / 5 ఎకరాల పొలం సాంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 8125290259 [H-601520]

వైశ్య/విడో/60y/5'4"/ కిరాణం హోల్‌సేల్ షాప్/ 1L pm/ సొంత ఇల్లు/ ఫైనాన్స్ బిజినెస్/ ఆస్తి, కుల పట్టింపులేని వధువుకి వరుడు కావలెను. Ph: 9063539575 [H-601520]

బ్రాహ్మణ/33yrs/5'2"/ ఇంటర్/ 29yrs /5'4"/ డిగ్రీ/25yrs/5'2"/MBA వధువులకు వరులు కావలెను/ రిటైర్‌మెంట్/ Pvt, Govt. జాబ్ & పురోహితం అయినా Ok. Ph: 9959725419 [H-601520]

SC/మాల హిందూ/B.Tech/25y/5'4"/ సాఫ్ట్‌వేర్ కాగ్నిజెంట్ (Hyd) 60K per month/ చాలా అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9705960270 [H-601520]

రెడ్డి II Match CNB/43/5'3"/ MBA డైవర్సీ సొంత వ్యాపారము 30L P/A 10 Cr ఆస్తి అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9390933661 [A-13031]

MALA SC/25/5'3"/ M.Sc/ Finance Govt. Job Well Settled అమ్మాయికి తగిన వరుడు కావలెను. Ph : 9581616774 [A-13031]

యాదవ/ M.Tech / Govt.క్లర్క్ /SBI బ్యాంక్/ 40,000/-PM / 5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7075963400 [HA-14975]

క్రిస్టియన్ మాల / 25/5'4" / B.Tech/ Govt.A.E/ ఎలక్ట్రికల్ Dept / 40,000/-PM అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-14975]

బ్రాహ్మణ/25/5'3"/ ఇంటర్ * 29/5'4"/ B.Sc *33/5'3"/ఇంటర్ *35/5'3"/B.Sc వధువులకు వరులు కావలెను. పురోహితులు కూడా సంప్ర : Ph: 7842635086 [HA-14975]

కాపు/కుల పట్టింపు లేదు/2వ పెళ్లి/ 51Yrs / Govt. ఎంప్లాయి / 85000/-PM గల వధువుకు కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 7729090846 [HA-14975]

రెడ్డి/కుల పట్టింపు లేదు/30Y/5'3"/ ఎత్తు పెద్ద ప్రాపర్టీ కలిగి తండ్రి లేని వధువుకు 1వ లేదా 2వ వరుడు కావలెను. ఆస్తి పట్టింపు లేదు. Photos Whatsapp Send me. Ph: 9885492498 [HA-14975]

SC మాల/26years/5'4"/B.Tech/ Software Engineering, 50K PM, Well Settled Family కలిగిన వధువుకి వరుడు కావలెను (S/W/E Govt. Doctor's). Ph: 7416007604 (Whata App) [HA-14976]

రెడ్డి/విడో/కుల, ఆస్తి ప్రసక్తి లేదు/A:31, H:5'4"/అందమైన వధువుకి వరుడు కావలెను (అన్ని కులముల వారికి వివాహం కుదర్చబడును) Ph: 9849337176 [HA-14976]

రెండో పెళ్ళి/63y&61y&59y&57y & 55y & 53y& 52y& 50y&49y&47y&45y&44y&42y& 41y&39y& 38y&36y&35y&33y&31y& 30y&28y& 26y & 24y &/ "మా సేవ"(Since 1998): PH/WA: 9291503949 [HA-14976]

38yrs / డైవర్సీ/రెండవ పెళ్లి/Govt.ఎంప్లాయ్/ 2,75,000/- (PM)/ కుల ప్రసక్తి లేని బాగా స్థిరపడి అందమైన వధువుకి తగిన వరుడు కావలెను (పిల్లలు ఉన్నా) సంప్ర : 7386550413 [H-787979]

రెడ్డి/40yr/5'5"/కుల పట్టింపు లేదు / ఫెయిర్/ MA, B.Ed/Govt. ఎంప్లాయ్/80K (PM)/వెల్ సెటిల్ ఫ్యామిలీ & 2 సొంత ఇల్లులు & ప్లాట్స్ కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర : 8008474869 [H-787979]

కాపు/45yr/కుల పట్టింపు లేదు/2nd మ్యాచ్/ Govt. ఎంప్లాయ్/1.5 లక్షలు(PM)/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర : 9492081545 [H-787979]

రెడ్డి/విడో/55y / తక్కువ చదువు / ప్రైవేట్ జాబ్/2 ఇల్లు గల ఒంటరి వధువుకు స్నేహ స్వభావం గల వరుడు కావలెను. Ph: 9030993696 [H-601521]

కమ్మ/విడో/58y/5'5"/V.Fair/Govt (HM)/సొంత ఇల్లు & రెంట్స్/25 ఎకరాల పొలం/3L PM ఏ బాదరబందీలేని సాంప్రదాయక వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 7093717220 [H-601521]

రెడ్డి/2nd మ్యారేజ్ : కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/Age : 29, Qly: డిగ్రీ సొంత వ్యాపారం కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. 1st (or) 2nd (ఇల్లరికం OK) Ph: 9515673252 [H-601521]

★★

బ్రాహ్మణ మరియు రెడ్డి విడో/58Yrs/ సొంత ఇల్లు గల Govt. ఉద్యోగి పిల్లలు లేని వధువుకి వరుడు కావలెను. సంప్రదించండి సెల్: 79890 41603. [T-4891]

పద్మశాలి/41 Yrs/5.5Ft/M.Tech.CS/జీతం 1 Lakh/ బెంగళూరులో సొంత ఫ్లాట్/ పద్మశాలీ కాని సమాన కులస్థులు కాని వధువు కావలెను / ఇంటర్ / డిగ్రీ / వయస్సు 40-50/Height 5.5 to 6 Ft. బెంగళూరు వాస్తవ్యులకు ప్రాధాన్యత/నో బ్రోకర్స్ ✆: 99300 88821 [R-1184283]

వేదికలు



ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 7702955854 [H-793580]

శ్రీ రిజిస్ట్రేషన్. అన్ని కులముల వారికి Govt/సాఫ్ట్‌వేర్/ గెజిటెడ్/MBBS/PG/ NRI/PVT/బిజినెస్/1వ/2వ/లేట్/ AP/ TS 15 సం॥ Exp. Ph: 9989140444 [HA-31363]

కుల పట్టింపులేని అన్ని కులముల వారికి 1st, IInd సంబంధములు చూడబడును. 21 సం॥ నుండి 60 సం॥ వరకు సంబంధములు చూడబడును. Ph: 8897091964 [HA-13031]

రిష్తా పక్కా షాదీ కరో. ఇక్కడ అన్ని కులాల వారికి సంబంధాలు చూడబడును. ఒకవేళ మీకు ఏ సంబంధం నచ్చకపోతే 70% మనీ వాపస్ ఇవ్వబడును. సంప్ర : 6301956609 [HA-14976]

Padmashali-Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712544 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14976]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14976]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712544 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14976]

Madiga-Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14976]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712544 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14976]

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర : Ph: 8555980066 [H-601521]

పెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారా! వ్యక్తిగతంగా పెళ్లి సంబంధాలు చూదాలా!! సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్,VIP అన్ని కులాలకు Fast Settlement పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1995]

15లో॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriagelines.com ✆ 98490 58673, వాట్సప్: 94401 57931, 94407 85888 [B-613]

★★

Kalyani Matrimony గౌడ, కాపు మరియు అన్ని కులాలవారి ఉన్నతమైన సాంప్రదాయబద్ధమైన పెండ్లి సంబంధాల కొరకు వెంటనే సంప్ర: Ph: 8500747535, 9533133969 kalyanimatrimonyin [H-601522]

1వ, 2వ, తోడు, ఒంటరి, రిటైర్డ్ సంబంధాలు కలవు. అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్ సంప్ర : 83095 25477 [V-797168]

అన్ని కులముల, మతముల వారికి 1వ, 2వ పెళ్లి సంబంధములు చూడబడును. ఫోన్: 91105 40154, 96426 06190 [V-11630]



గుంటూరుకు చెందిన అన్నపూర్ణమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీరు ఫన్నా



నెల్లూరు మొగళ్లూరుకు చెందిన మాలకొండయ్యకు ఆస్పత్రిలో పింఛను ఇస్తున్న వలంటీర్ షేక్ షహీన



ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో సీతకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ గౌరి



విజయవాడకు చెందిన సూరిగుణమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ మన్యం కుమారి



కాకినాడ జిల్లా కత్తిపూడి రిఫరల్ ఆస్పత్రిలో సత్యనారాయణకు పింఛను ఇస్తున్న వలంటీర్ శివకుమార్



ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన సామ్రాజ్యంకు పింఛన్ నగదు అందజేస్తున్న వలంటీర్ ప్రగతి



శ్రీకాకుళం జిల్లా బొద్దపాడులో డయాలసిస్ పేషెంట్ దమయంతికి పింఛన్ ఇస్తున్న వలంటీర్ విజయ్, ప్రజాప్రతినిధులు



తిరుపతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రామచంద్రయ్యశెట్టికి పింఛను అందిస్తున్న వలంటీర్ గాయత్రి



కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన మైమున్నీసా బేగంకు పింఛను ఇస్తున్న వలంటీర్ పరశురాం

96.13 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా 96.13 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తయింది. వలంటీర్లు శనివారం కూడా రాష్ట్రమంతటా లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛను డబ్బులు పంపిణీ చేశారు. 66,15,482 మంది లబ్ధిదారులకు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి పింఛన్ల పంపిణీ నిమిత్తం ప్రభుత్వం రూ.1961.13 కోట్లు విడుదల చేసింది. శనివారం వరకు మొత్తం 63,59,727 మంది లబ్ధిదారులకు రూ.1,885 కోట్లు అందజేశారు. ఇందులో దాదాపు 54 లక్షల మంది లబ్ధిదారులకు 1వ తేదీనే పింఛను డబ్బులు పంపిణీ చేసిన విషయం తెలిసిందే.

ఏపీకి ప్రత్యేక హోదాపై అలుపెరగని పోరాటం

పీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు



సాక్షి, న్యూఢిల్లీ: ఏపీకి ప్రత్యేక హోదా వచ్చే వరకు తాము అలుపెరగని పోరాటం చేస్తామని పీసీసీ మాజీ అధ్యక్షుడు, సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు అన్నారు. శనివారం ఢిల్లీలోని ఆంధ్రభవన్‌లో ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీతో కలసి విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టింది చంద్రబాబేనన్నారు. గతంలో ధర్మ పోరాటం పేరుతో దీక్షలు చేశాడే తప్ప, హోదాను తీసుకురావడంలో విజయవంతం కాలేకపోయాడన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం బాబు బీజేపీ ముందు తలొగ్గడాన్ని విమర్శించారు. తిరుపతి వచ్చిన మోదీ ఏపీకి పాచిపోయిన లడ్డూలు ఇచ్చారని అప్పట్లో వ్యాఖ్యలు చేసిన పవన్‌కళ్యాణ్.. హోదా విషయంలో నోరు మెదపడం లేదన్నారు. వైఎస్సార్‌సీపీ నుంచి ఎక్కువ మంది ఎంపీలున్నప్పటికీ హోదా విషయంలో రాజ్యసభ, లోక్‌సభలో ఈ అంశం లేవనెత్తడం లేదని చెప్పారు. ఈనెల 5వ తేదీ నుంచి పీసీసీ అధ్యక్షురాలు షర్మిల 2వ విడత యాత్ర ఉంటుందన్నారు. యాత్రలో రచ్చబండ, రోడ్‌షో, సభలు ఉంటాయని గిడుగు రుద్రరాజు తెలిపారు.

ఫిర్యాదుదారే తప్పుడు సాక్ష్యం ఇస్తారా?

- తాను ఇచ్చింది తప్పుడు ఫిర్యాదంటూ ఏసీబీ కోర్టులో వ్యక్తి సాక్ష్యం
- తీవ్రంగా పరిగణించిన హైకోర్టు
- అతడిని ప్రాసిక్యూట్ చేయాలని ఏసీబీ ప్రత్యేక కోర్టుకు ఆదేశం

సాక్షి, అమరావతి: ఓ అధికారి తన నుంచి లంచం తీసుకున్నారంటూ ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తే, అందుకు విరుద్ధంగా సాక్ష్యం (హోస్టైల్) చెప్పడాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఆ వ్యక్తి తప్పుడు సాక్ష్యం చెప్పినందుకు ఐపీసీ సెక్షన్లు 191, 193 కింద ప్రాసిక్యూట్ చేయాలని విజయవాడ ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానాన్ని ఆదేశించింది. ఈ మేరకు అతడిపై విజయవాడ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌కు మూడు వారాల్లోగా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించింది. కాగా అవినీతి నిరోధక చట్టం (పీసీ యాక్ట్)లోని సెక్షన్ 7, సెక్షన్ 13(1)(డీ), 13(2) కింద అధికారికి ఏసీబీ కోర్టు విధించిన శిక్షను హైకోర్టు సవరించింది. సెక్షన్ 7 కింద లంచం తీసుకున్నట్లు నిరూపిస్తే సరిపోదని, అధికారిని పట్టుకున్న తేదీకి ముందు, లేదా ఆ పట్టుకున్న రోజుకు, ఫిర్యాదుదారుకు సంబంధించి అధికారికంగా మేలు (అఫీషియల్ ఫేవర్) అన్నది పెండింగ్‌లో ఉండాలంది. అయితే సదరు అధికారిని పట్టుకునే రోజుకు ఫిర్యాదుదారు విషయంలో అధికారిక మేలనేది పెండింగ్‌లో ఉన్నట్లు ఏసీబీ నిరూపించలేదని, అందువల్ల సెక్షన్ 7 వర్తించదని తేల్చిచెప్పింది. అందువల్ల సెక్షన్ 7 కింద అధికారికి ఏసీబీ ప్రత్యేక కోర్టు విధించిన శిక్షను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. అయితే నేరపూరిత దుష్ప్రవర్తనకు పాల్పడినందుకు ఏసీబీ ప్రత్యేక కోర్టు విధించిన శిక్షను ఖరారు చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ అడుసుమల్లి వెంకట రవీంద్రబాబు ఇటీవల తీర్పు వెలువరించారు.

ఇదీ నేపథ్యం...

ఎస్.చంద్రశేఖర్ 2003 వరకు మచిలీపట్నం పురపాలక కార్యాలయంలో శానిటరీ అండ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. ఈ క్రమంలో చంద్రశేఖర్ తనను రూ.5 వేలు లంచం అడిగారంటూ ఎం.మురళీధర్ అనే వ్యక్తి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇంటి వద్ద లంచం తీసుకుంటుండగా చంద్రశేఖర్‌ను ఏసీబీ పట్టుకుంది. ఆయనపై పీసీ యాక్ట్‌లోని సెక్షన్ 7, సెక్షన్ 13(1)(డీ), 13(2) కింద కేసు నమోదు చేశారు. ఈ కేసుపై ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఫిర్యాదుదారు అయిన మురళీధర్‌ను కూడా కోర్టు విచారించింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌పై తాను చేసిన ఆరోపణలన్నీ తప్పని మురళీధర్ సాక్ష్యం చెప్పారు. అందరినీ విచారించిన అనంతరం ఏసీబీ కోర్టు చంద్రశేఖర్‌కు సెక్షన్ 7 కింద ఏడాది సాధారణ జైలుశిక్ష, రూ.1,000 జరిమానా, సెక్షన్ 13 కింద ఏడాది జైలు, రూ.2 వేల జరిమానా విధిస్తూ 2007లో తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ చంద్రశేఖర్ అదే ఏడాది హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశారు. ఈ అప్పీల్ ఇటీవల న్యాయమూర్తి జస్టిస్ ఏవీ రవీంద్రబాబు ముందు తుది విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ఫిర్యాదుదారు తప్పుడు సాక్ష్యం చెప్పారని ఆయనకు తెలిసింది. ఇలా చేసినందుకు ఫిర్యాదుదారు అయిన మురళీధర్‌పై ఏసీబీ కోర్టు.. చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేసి ఉండాల్సిందని న్యాయమూర్తి తన తీర్పులో అభిప్రాయపడ్డారు. తప్పుడు సాక్ష్యం చెప్పినందుకు ఫిర్యాదుదారు ప్రాసిక్యూషన్ ఎదుర్కోవాల్సిందేనని తేల్చిచెప్పారు.



5న ఎంఎల్‌హెచ్‌పీ అభ్యర్థులకు కౌన్సెలింగ్

సాక్షి, అమరావతి: కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్–ఎంఎల్‌హెచ్‌పీ) ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మెరిట్ జాబితాను ఎంపిక చేసినట్టు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ గుంటూరు ప్రాంతీయ డైరెక్టర్ శోభారాణి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు 5వ తేదీ ఉదయం 10గంటలకు గుంటూరులోని మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ ప్రాంతీయ డైరెక్టర్ కార్యాలయంలో కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థుల ఫోన్లకు ఎస్‌ఎంఎస్‌లు పంపామని, వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు పేర్కొన్నారు. కౌన్సెలింగ్‌కు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

97 వేల టిడ్కో గృహాల అప్పగింత

విశాఖలో 4,080 ఇళ్లు ప్రారంభం



లబ్ధిదారులకు ఇంటి పట్టా, తాళం అందజేస్తున్న టిడ్కో చైర్మన్ జమ్మాన కుమార్, ఎంపీ సత్యనారాయణ, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఆనందపురం (భీమిలి): రాష్ట్రంలో ఇప్పటివరకు 97 వేల టిడ్కో ఇళ్ల తాళాలను లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ కొనియాడారు. విశాఖ జిల్లాలోని దబ్బందలో 1,920, బర్మా కాలనీలో 48, అప్పికొండలో 816, నడుపూరులో 960, ములగాడలో 336 చొప్పున నిర్మించిన మొత్తం 4,080 టిడ్కో ఇళ్లను శనివారం ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి దబ్బందలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇంటి కోసం చంద్రబాబు ప్రభుత్వం రూ.లక్ష కట్టమంటే సీఎం వైఎస్ జగన్ దాన్ని రూ.50 వేలకు తగ్గించారన్నారు. రూ.19.50 లక్షల విలువైన డబుల్ బెడ్ రూమ్ ఇంటిని కేవలం రూ.4 లక్షలకే అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనని చెప్పారు. టిడ్కో ఇళ్ల సముదాయాల వద్ద రూ.1.50 కోట్లతో జగనన్న మహిళా మార్టులను ఏర్పాటు చేసి.. బయట మార్కెట్ కంటే 25 శాతం తక్కువ ధరకే సరుకులను అందిస్తామని చెప్పారు. కాలనీ లబ్ధిదారుల సంక్షేమం కోసం రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు ఏర్పాటు చేస్తామని వివరించారు. వైఎస్ జగన్‌ను మరోసారి సీఎంను చేసుకుంటేనే ఇలాంటి పథకాలు కొనసాగుతాయన్నారు.

'ఐఎన్‌ఎస్ సంధాయక్' జాతికి అంకితం



ఐఎన్‌ఎస్ సంధాయక్‌ను జాతికి అంకితం చేస్తున్న రాజ్‌నాథ్, నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్.హరికుమార్, అధికారులు

- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- హిందూ మహాసముద్ర జలాల్లో శాంతిని కాపాడేందుకే 'సంధాయక్'
- దేశీయ యుద్ధ నౌకల తయారీలో ఇదొక చరిత్రాత్మక రోజు
- సముద్రపు దొంగల ఆటకట్టిస్తాం



ఐఎన్‌ఎస్ సంధాయక్

సాక్షి, విశాఖపట్నం: ఇండో–పసిఫిక్ ప్రాంతంలో సూపర్ పవర్‌గా భారత్ పాత్రను మరింత బలోపేతం చేయడంతో పాటు శాంతి భద్రతలను కాపాడుకోవడంలో భారత నౌకాదళానికి ఐఎన్‌ఎస్ సంధాయక్ సహాయపడుతుందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చెప్పారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'ఐఎన్‌ఎస్ సంధాయక్'ను శనివారం విశాఖపట్నంలోని నేవల్ డాక్‌యార్డులో భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ ఆర్.హరికుమార్‌తో కలిసి రాజ్‌నాథ్ జాతికి అంకితమిచ్చారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. 'దేశీయంగా తయారు చేస్తున్న నాలుగు భారీ సర్వే వెసల్స్‌లో సంధాయక్ మొదటిది. భారత నౌకాదళానికి ఇదొక చరిత్రాత్మక దినం. దేశీయంగా యుద్ధనౌకల తయారీలో చరిత్ర సృష్టించాం. హిందూ మహాసముద్ర జలాల్లో శాంతిని కాపాడేందుకు ఐఎన్‌ఎస్ సంధాయక్ ఉపయోగపడుతుంది. ఇటీవల రెండు విదేశీ నౌకలను సముద్రపు దొంగల బారి నుంచి కాపాడిన ఘనత భారత నౌకాదళం సొంతం. అంతర్జాతీయ జలాల్లో వాణిజ్య నౌకలు స్వేచ్ఛగా తిరిగేందుకు మన నౌకాదళం తన వంతు సహకారాన్ని అందిస్తోంది. ఒకప్పుడు మనల్ని మనం రక్షించుకునేందుకు ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి నుంచి.. నేడు ప్రపంచ దేశాలకు రక్షణ కల్పించేస్థాయికి భారత్ ఎదిగింది. స్నేహపూర్వక దేశాలను కూడా రక్షించుకునే సామర్థ్యం భారత్ సొంతం. హిందూ మహాసముద్రంలో పెద్ద మొత్తంలో అంతర్జాతీయ వాణిజ్యం జరుగుతున్న నేపథ్యంలో సముద్రపు దొంగల బెదిరింపులు, దాడులు జరుగుతున్నాయి. సముద్రపు దొంగలను ఎట్టి పరిస్థితిలోనూ సహించం. భారత సముద్ర జలాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు' అని హెచ్చరించారు. ఇటీవల పలువురు మత్స్యకారులు, మెరైన్‌లను రక్షించడంతో పాటు దాడులకు గురైన నౌకలకు సాయం అందించిన భారత నౌకాదళాన్ని రాజ్‌నాథ్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ రాజేశ్ పెందార్కర్, కలెక్టర్ డా.మల్లికార్జున, పోలీస్ కమిషనర్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సంధాయక్ షిప్ విశేషాలు

- నాలుగు భారీ సర్వే వెసల్స్ నిర్మాణంలో భాగంగా 2019లో కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్‌ఎస్‌ఈ)లో ఐఎన్‌ఎస్ సంధాయక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.
- 2021 నాటికి నౌక నిర్మాణం పూర్తయింది. 2023 డిసెంబర్ 4న భారత నౌకాదళానికి షిప్‌ని అప్పగించారు.
- దీని పొడవు 110 మీటర్లు. వెడల్పు 16 మీటర్లు. బరువు 4,130 టన్నులు. ప్రయాణ వేగం గంటకు 18 నాటికల్ మైళ్లు.
- 3.2 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యం కూడా ఉంది.
- 80 శాతానికి పైగా దేశీయ సాంకేతిక సామర్థ్యంతో రూపుదిద్దుకున్న యుద్ధనౌక ఇది.
- సముద్ర జలాలు, అంతర్జాతీయ ప్రాదేశిక సరిహద్దులు నిర్ణయించేందుకు ఈ నౌకను వినియోగించనున్నారు.
- ఇతర దేశాల నౌకల మ్యాపింగ్‌లో కీలకపాత్ర పోషించనుంది.
- అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్, సర్వే మోటర్ బోట్స్, డిజిటల్ సైడ్ స్కానర్ సోనార్, రిమోట్ ఆపరేటింగ్ వెహికల్స్ ఇందులో ఉంటాయి.
- సముద్రగర్భంలో వెయ్యి మీటర్ల లోతులో అతి సున్నితమైన, కీలకమైన సూక్ష్మ సమాచారాన్ని గ్రహించగల సామర్థ్యంగల పరికరాలు అమర్చారు.
- అండర్ వాటర్ వెహికల్స్, వెపన్స్ కూడా ఇందులో అందుబాటులో ఉంటాయి.
- సముద్రజలాల సర్వే మ్యాప్ కోసం అవసరమైన మల్టీ బీమ్ ఎకో సౌండర్ సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేశారు.
- అత్యవసర సమయాల్లో పరిమిత సౌకర్యాలతో హాస్పిటల్ షిప్‌గాను సేవలందించగలదు.
- పరిశోధన, రెస్క్యూ, డిజాస్టర్ రిలీఫ్ పాత్రల్ని కూడా సంధాయక్ సులువుగా నిర్వర్తించగలదు.
- సంధాయక్ నౌకకు మొదటి కమాండింగ్ అధికారి కెప్టెన్ ఆర్.ఎం.థామస్.

దేశీయంగానే సబ్‌మెరైన్ల తయారీ



అంతర్జాతీయ, దేశీయ జలాల మ్యాపింగ్‌లో సంధాయక్ కీలక పాత్ర పోషించనుంది. హైడ్రోగ్రాఫిక్ సహాయకారిగా అంతర్జాతీయ నౌకలకు కూడా ఇది ఉపయోగపడాలన్నది ప్రధాని మోదీ లక్ష్యం. హిందూ మహాసముద్రంలో శాంతి పరిరక్షణే మన ప్రధానమైన లక్ష్యం. 66 షిప్‌లు, సబ్‌మెరైన్లలో దేశీయంగానే 64 తయారు చేస్తున్నాం.

– అడ్మిరల్ ఆర్ హరికుమార్, ఇండియన్ నేవీ చీఫ్

ప్రభుత్వ సంస్కరణలతో ఉన్నత విద్యలో ఉత్తమ ఫలితాలు

ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి



ప్రసంగిస్తున్న ఆచార్య కె.హేమచంద్రారెడ్డి

ఏయూ క్యాంపస్: విద్యా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం ఫలితంగా ఉన్నత విద్యలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో జాతీయ రేషియోను మించిపోయిందని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ డెవలప్‌మెంట్ డైలాగ్ అంశంపై శనివారం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో విద్యార్థులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 12 లక్షల మందికి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేస్తున్నామన్నారు. గతంలో స్కాలర్‌షిప్‌గా రూ.7 వేల వరకు అందేదని, ప్రస్తుతం దీనిని రూ.20 వేలకు పెంచి జగనన్న వసతి దీవెనగా అందిస్తున్నట్టు తెలిపారు. ఇంజినీరింగ్ విద్యలో ప్రవేశించే వారి సంఖ్యను పరిశీలిస్తే 2018లో 85 వేల మంది ఉండగా 2023లో 1.25 లక్షల మంది ఉన్నట్టు తెలిపారు. నాలుగేళ్ల కాలంలో 40 వేల మంది వరకు విద్యార్థులు సాంకేతిక విద్యలో ప్రవేశం పొందినట్లు చెప్పారు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో 35 శాతం సీట్లు కల్పించడం, ప్రతిభ కలిగిన పేద విద్యార్థుల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.5 వేల కోట్లు వెచ్చిస్తోందన్నారు. దీనిని భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. ఇంటర్ నుంచి ఉన్నత విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరగడం.. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సంస్కరణల ఫలితమేనన్నారు. రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ సర్టిఫికేషన్‌ను 1.2 లక్షల మంది విద్యార్థులు ఉచితంగా పొందారన్నారు. ఫ్యూచర్ స్కిల్స్‌లో ఏపీ నంబర్ 1గా ఉందని, న్యూమరికల్ స్కిల్స్‌లో 2వ స్థానంలో, హయ్యర్ ఎంప్లాయిబిలిటీలో 3వ స్థానం, ఫిమేల్ వర్క్‌ఫోర్స్‌లో 2వ స్థానంలో నిలిచిందని వెల్లడించారు. ఏయూ ఆర్ట్స్, కామర్స్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీరామమూర్తి, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ప్రసంగించారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, డీన్‌లు ఆచార్య ఎస్.కిశోర్ బాబు, ఆచార్య సీఎస్‌వీ సత్యనారాయణ, ఏయూ అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ ముఠా ఆటకట్టు

- బిహార్‌కు చెందిన ఇద్దరు సైబర్ నేరగాళ్ల అరెస్టు
- వివరాలు వెల్లడించిన అనంతపురం ఎస్పీ అన్బురాజన్



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ అన్బురాజన్

అనంతపురం: నకిలీ వేలిముద్రల సాయంతో ప్రజల సొమ్ము కాజేస్తున్న బిహార్‌కు చెందిన సైబర్ నేరగాళ్లు నూర్ ఇస్లాం, మహమ్మద్ ఇస్రాఫిల్‌ను అనంతపురం జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శనివారం మీడియాకు వెల్లడించారు. బిహార్‌లోని పూర్ణియ జిల్లాకు చెందిన నూర్ ఇస్లాం, మహమ్మద్ ఇస్రాఫిల్, బబ్లుద్దీన్ ముఠాగా ఏర్పడి.. రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్ల నుంచి డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ చేసుకుని, వాటిలోని ఫింగర్ ప్రింట్స్, ఆధార్ వివరాలను సేకరించారు. విదేశీ రసాయనాలను వినియోగించి బాధితుల నకిలీ వేలిముద్రలను సృష్టించారు. వాటి సాయంతో బాధితుల బ్యాంకు ఖాతాల్లోని నగదు డ్రా చేసుకున్నారు. గడచిన మూడునెలల్లో సుమారు 300మంది ఖాతాల నుంచి రూ.39,48,304 కాజేశారు. ఈక్రమంలోనే గుత్తి పోలీసుస్టేషన్ పరిధిలో 50మందికి పైగా సైబర్ మోసానికి గురైనట్లు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ)లో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వీటిపై దృష్టి పెట్టిన పోలీసులు బిహార్‌కు చెందిన నూర్ ఇస్లాం, మహమ్మద్ ఇస్రాఫిల్‌ను అరెస్ట్ చేయగా, బబ్లుద్దీన్‌కోసం గాలిస్తున్నారు. గడచిన 13నెలల కాలంలో ఎన్‌సీఆర్‌పీ, 1930 నంబర్లకు జిల్లా నుంచి 1,484 ఫిర్యాదులు అందాయి. ప్రజల బ్యాంకు ఖాతాల నుంచి సైబర్ నేరగాళ్లు రూ.2,16,26,472 మాయం చేయగా, ఇప్పటి వరకు రూ.1,50,25,967 రికవరీ చేసినట్టు ఎస్పీ వివరించారు. తక్కిన డబ్బునూ రికవరీ చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.